# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 43 | గురువారం 13-02-2025 | పేజీలు : 12 | వెల-6


### ఏపీ మంత్రి నారా లోకేశ్ ను కలిసిన

## సిఫీ సీఎండీ రాజు వేగేశ్న

ఏపీలో పెట్టుబడులపై
ఇరువురి మధ్య చర్చ
ఏపీలో పెట్టుబడులకు ఉన్న
అనుకూలతలు వివరించిన లోకేశ్
సానుకూలంగా స్పందించిన
రాజు వేగేశ్న
విశాఖలో మెగా డేటా సెంటర్,
కేబుల్ ల్యాండింగ్ స్టేషన్
ఏర్పాటుకు ఆసక్తి

2లో




### అగస్త్య మహర్షి ఆలయాన్ని సందర్శించిన

## డిప్యూటీ సీఎం పవన్

ఈరోజు నుంచి దక్షిణాది రాష్ట్రాల పర్యటనకు
శ్రీకారం చుట్టిన జనసేనాని
మూడు రోజుల ఈ యాత్రలో కేరళ,
తమిళనాడులోని ఏడు క్షేత్రాలను
సందర్శించనున్న పవన్
కొచ్చి సమీపంలోని శ్రీ అగస్త్య మహర్షి ఆలయాన్ని
సందర్శించి ప్రత్యేక పూజల నిర్వహణ
పవన్ వెంట ఆయన కుమారుడు అకీరానందన్,
టీటీడీ బోర్డు సభ్యుడు ఆనంద్ సాయి

2లో




### ప్రధాని మోదీ విమానానికి ఉగ్ర బెదిరింపులు

సోమవారం నాడు నాలుగు రోజుల విదేశీ
పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ
ఈ పర్యటనలో భాగంగా ఫ్రాన్స్, అమెరికాలను
సందర్శించనున్న పీఎం
ప్రధాని ఫ్లైట్‌ను లక్ష్యంగా చేసుకుని ఉగ్రదాడి
జరగవచ్చని తమకు సమాచారం వచ్చిందన్న
ముంబయి పోలీసులు
ఈ మేరకు ఫిబ్రవరి 11న ముంబయి పోలీస్
కంట్రోల్ రూమ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చినట్లు వెల్లడి

2లో






## ఏపీలో త్వరలో హ్యాపీ సండే : చంద్రబాబు

ఈ నెలాఖరు నాటికి ఎవరి దగ్గరా పెండింగ్ ఫైళ్లు ఉండకూడదని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారు. ఫైళ్లు ఆన్‌లైన్ విధానంలోకి వచ్చిన తర్వాత క్లియరెన్స్‌కు ఎక్కువ సమయం పట్టకూడదన్నారు. మంత్రులు, కార్యదర్శులతో నిర్వహించిన వర్క్‌షాప్‌లో చంద్రబాబు ముగింపు ప్రసంగం ఇస్తూ ఈ ఆదేశాలు జారీ చేశారు. ఆర్థికేతర ఫైళ్లను వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. జీఎస్డీపీలో 15 శాతం వ ృద్ధి రేటు సాధించగలిగితేనే అనుకున్న లక్ష్యాలు సాధించగలమని, ఆ దిశగా ప్రతి ఒక్కరు పని చేయాలని సూచించారు.

-మిగతా2లో

మంత్రులు,
కార్యదర్శులతో
చంద్రబాబు వర్క్‌షాప్
ఈ నెలాఖరు నాటికి
ఎవరి వద్దా పెండింగ్
ఫైళ్లు ఉండకూడదని
ఆదేశాలు
గ్రీవెన్స్ ఎక్కువగా ఏ
శాఖలో వస్తే ఆ విభాగం
సరిగా పనిచేయనట్టే
నన్న సీఎం
ఉగాది రోజున 'పీ4'
కార్యక్రమాన్ని
ప్రారంభిస్తామన్న
చంద్రబాబు

### పలు జిల్లాల్లో బర్డ్ ఫ్లూ ప్రమాద ఘంటికలు... సీఎం చంద్రబాబు సమీక్ష

ఏపీలోని పలు జిల్లాల్లో మృత్యువాత పడుతున్న కోళ్లు
బర్డ్ ఫ్లూపై ఆందోళన చెందాల్సిన
అవసరంలేదన్న చంద్రబాబు
ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై
అధికారులకు దిశానిర్దేశం

2లో

### ఏపీలో విస్తరిస్తున్న బర్డ్‌ఫ్లూ



నంద్యాల రూరల్, ఫిబ్రవరి 12 (నంది పత్రిక):

ఇప్పటికే ఉభయ గోదావరి
జిల్లాలో బర్డ్‌ఫ్లూ టెర్రర్..
కృష్ణా జిల్లాకు పాకిన వైరస్..
గంపలగూడెం మండలానికి
విస్తరించిన బర్డ్‌ఫ్లూ..
రెండు రోజుల్లో పదివేలకు పైగా
కోళ్లు మృతి..
కోళ్లు, కోడిగుడ్లను తినొద్దంటూ
హెచ్చరికలు..
వైరస్ ప్రభావిత ప్రాంతాల్లో చికెన్
షాపులను మూయించేసిన
అధికారులు..

### ప్రజల కోసం బటన్లు నొక్కిన మనకే ఈ పరిస్థితి వస్తే...!: జగన్

చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా వైసీపీ
పాలన సాగిందన్న జగన్
జగన్ 2.0లో ప్రతి కార్యకర్తకు అండగా
ఉంటానని హామీ
ప్రజలను మోసం చేసిన చంద్రబాబు
చీటర్ కాదా? అని ప్రశ్న

2లో






# జూన్‌లో స్థానికం!

బీసీ కోటా పెంపు యత్నాలతో జాప్యం.. ఏప్రిల్ 4 దాకా టెన్త్ పరీక్షలు

### మే నెలలో తీవ్రం కానున్న ఎండలు.. ఆ తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు!

-మిగతా2లో

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరిగేలా లేవు. బీసీ కులగణన సర్వే ప్రక్రియ ఈ నెల 28 వరకు కొనసాగించాలని, స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును రూపొందించి అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో ఆమోదించాలని ప్రభుత్వం నిర?యించిన నేపథ్యంలో స్థానిక ఎన్నికలు జూన్, జూలై నెలల్లోనే జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మార్చి మొదటి వారంలో ప్రత్యేక అసెంబ్లీ మార్చి, ఏప్రిల్ నెలల్లో టెన్త్, ఇంటర్ పరీక్షలు, మేలో ఎండలు మండనున్న నేపథ్యంలో జూన్ వరకూ ఎన్నికలు జరిగే అవకాశం లేదని ప్రభుత్వ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కులగణనలో పాల్గొనని బీసీ కుటుంబాల సర్వే పూర్తయిన తర్వాత.. తాజా గణాంకాల ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపైన డెడికేటెడ్ కమిషన్.. ప్రభుత్వానికి మళ్లీ నివేదిక ఇవ్వనుంది. ప్రభుత్వం వీటన్నింటిని పరిగణనలోకి తీసుకుని స్థానిక సంస్థల్లో బీసీలకు 42్న రిజర్వేషన్‌ను కల్పిస్తూ బిల్లుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేయనుంది. మార్చి మొదటి వారంలో ప్రత్యేకంగా అసెంబ్లీ నిర్వహించి ఈ బిల్లును ఆమోదించనుంది. అలాగే తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42్న రిజర్వేషన్ అమలు చేసేందుకు వీలుగా పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లోనే సవరణలు తీసుకువచ్చి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానాన్నీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఆమోదించనుంది.

### తెలంగాణలో మరోసారి కులగణన

రాష్ట్రంలో ఫిబ్రవరి 16
నుంచి 28 వరకు రీసర్వే
నిర్వహించనున్నట్లు
వెల్లడి
సర్వేలో పాల్గొనని వారి
కోసం ఈ నిర?యం
తీసుకున్నామన్న
ఉపముఖ్యమంత్రి
రాష్ట్రంలో 3.1 శాతం
జనాభా సర్వేలో
పాల్గొనలేదని వెల్లడి


2లో




తెలంగాణ రాష్ట్రంలో మరోసారి కులగణన చేపడుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో ఫిబ్రవరి 16 నుంచి 28వ తేదీ వరకు సర్వే నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

### రాజ్యసభకు నటుడు కమల్ హాసన్?

కమల్ హాసన్‌ను రాజ్యసభకు
నామినేట్ చేయనున్నట్లు
స్థానిక మీడియాలో కథనాలు
నటుడిని డీఎంకే రాజ్యసభకు
పంపించనుందని
సమాచారం
2024 లోక్ సభ ఎన్నికలకు
ముందు ఒప్పందం
కుదిరినట్లుగా వార్తలు



# జూన్‌లో స్థానికం!

అనంతరం బిల్లును, అసెంబ్లీ తీర్మానాన్ని ప్రభుత్వం.. కేంద్రానికి పంపనుంది. అంతే కాకుండా అఖిలపక్ష పార్టీలు, సంఘాలను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి తెచ్చే కార్యక్రమాలనూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ 4 వరకూ జరగనున్నాయి. అప్పటి దాకా కేంద్రంపై వివిధ రూపాల్లో ఒత్తిడి కార్యక్రమాలు చేపట్టనుంది. కేంద్రం నుంచి స్పందన రాని పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ పరంగా 42్ల రిజర్వేషన్‌ను అమలు చేస్తామని ప్రకటించి.. పాత రిజర్వేషన్ ప్రకారమే స్థానిక ఎన్నికలకు వెళ్లనున్నట్లు చెబుతున్నారు.

**జూన్‌లో స్థానికం!** అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్రానికి పంపి.. బడ్జెట్ సమావేశాలకు ముందే స్థానిక ఎన్నికలు నిర్వహించాలనుకున్నా ప్రభుత్వానికి కుదరని పరిస్థితి ప్రస్తుతం నెలకొని ఉంది. మార్చి 5 నుంచి 25 వరకు ఇంటర్, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ప్రభుత్వ ఉపాధ్యాయులు మొత్తం ఈ పరీక్షల నిర్వహణ, ఆ తర్వాత పేపర్ మూల్యాంకనం ప్రక్రియలోనే ఉంటారు. ఈ నేపథ్యంలో మార్చి, ఏప్రిల్ నెలల్లో స్థానిక ఎన్నికల నిర్వహణ సా?ధ్యం కాదంటున్నారు. నడి వేసవి కాలం కావడంతో ఏప్రిల్, మే నెలల్లో స్థానిక ఎన్నికలు నిర్వహించకపోవచ్చునని చెబుతున్నారు. మొత్తంగా చూస్తే జూన్, జూలై నెలల వరకూ స్థానిక ఎన్నికలు వాయిదా పడేందుకు ఆస్కారం ఉందంటున్నారు. ఈ లోపున స్థానికంగా ఎంతో కొంత ఉన్న వ్యతిరేకతనూ సర్దుబాటు చేసుకునేందుకు అధికార పార్టీకి అవకాశం చిక్కుతుందనీ రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# ప్రజల కోసం బటన్లు నొక్కిన మనకే ఈ పరిస్థితి వస్తే...!: జగన్

వైసీపీ అధినేత జగన్ వివిధ జిల్లాల నేతలతో సమావేశమవుతున్న సంగతి తెలిసిందే. ఈరోజు ఉమ్మడి గుంటూరు జిల్లా నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2019-24 మధ్య జగన్ 1.0 ప్రభుత్వం నడిచిందని... చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా వైసీపీ పాలన సాగిందని... లంచాలకు తావు లేకుండా రూ. 2.71 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల అకౌంట్లలోకి వేశామని తెలిపారు. జగన్ 2.0లో ప్రతి కార్యకర్తకు తోడుగా ఉంటామని... ప్రతి కార్యకర్త ఇంటికి పెద్దన్నగా అండగా ఉంటానని జగన్ చెప్పారు. మరో 25 నుంచి 30 ఏళ్లు తాను రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. వైసీపీ పాలనలో రెండేళ్లు కోవిడ్ ఉందని... అందుకే కార్యకర్తలకు చేయాల్సింది చేయలేకపోయామని చెప్పారు. టీడీపీ నేతలు గ్రామాల్లోకి, ఇంటింటికి వెళ్లే పరిస్థితి లేదని జగన్ అన్నారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ అని చెప్పుకున్నారని... ఇప్పుడు అది బాబు షూరిటీ-మోసం గ్యారంటీ అయిందని చెప్పారు. రాష్ట్రంలో స్కామ్ లు తప్ప మరేమీ జరగడం లేదని అన్నారు. దోచుకోవడం, పంచుకోవడం, దాచుకోవడం తప్ప మరేమీ లేదని విమర్శించారు. యథేచ్ఛగా పేకాట క్లబ్ లు నడుస్తున్నాయని, ఇసుక, లిక్కర్ స్కాంలు చేస్తున్నారని మండిపడ్డారు. చట్టవిరుద్ధంగా వ్యవహరించేవారిని, అన్యాయాలు చేసేవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని వార్నింగ్ ఇచ్చారు. తప్పు చేసిన వారిని చట్టం ముందు నిలబెడతామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో మరిన్ని దొంగ కేసులు పెడతారని, అరెస్ట్ లు చేస్తారని అన్నారు. రాబోయే మన ప్రభుత్వంలో అందరికీ దగ్గరుండి మేలు చేస్తానని జగన్ చెప్పారు. మొన్నటి స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ రెండే మున్సిపాలిటీలు గెలిచిందని... మనం గట్టిగా తుమ్మి ఉంటే ఆ రెండు కూడా పోయేవని చెప్పారు. ఇప్పుడు టీడీపీ తప్పుడు సంప్రదాయాలకు పాల్పడుతోందని అన్నారు. ప్రజలను మోసం చేసిన చంద్రబాబు చీటర్ కాదా? ఆయనపై 420 కేసు పెట్టకూడదా? అని ప్రశ్నించారు. మొన్నటి ఎన్నికల్లో వైసీపీకి 40 శాతం ఓట్లు వచ్చాయని... 10 శాతం ఓట్లు తగ్గడానికి కారణం తాను వాళ్ల మాదిరి అబద్ధాలు చెప్పకపోవడమేనని అన్నారు. ప్రజల కోసం బటన్లు నొక్కిన మనకే ఈ పరిస్థితి వస్తే... ప్రజలను మోసం చేసి, ఇచ్చిన మాటను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వంలోని వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. మళ్లీ రాబోయేది మన ప్రభుత్వమేనని, అందరూ ధైర్యంగా ఉండాలని చెప్పారు.

## మంత్రి నిమ్మల రామానాయుడు ని కలిసిన తెలుగు గంగ ప్రాజెక్ట్ చైర్మన్ చెన్నారెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి



**శిరివెళ్ల :** ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడుని తెలుగుగంగ ప్రాజెక్టు చైర్మన్ చెన్నా రెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి గారు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతిలో జరిగిన జలవనరుల శాఖ సమావేశానికి తెలుగుగంగ ప్రాజెక్టు చైర్మన్ సంజీవ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమరావతిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సంజీవ కుమార్ రెడ్డి కలిసి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారిని పట్టు శాలువ కప్పి పూల బొకే అందించి సన్మానం చేశారు. అనంతరం తెలుగుగంగ ప్రాజెక్టు రిజర్వాయర్ ఉపకాలువలు బ్లాకుల వద్ద గల లాకులు ఆయకట్టు తదితర అంశాలు మరియు అభివృద్ధిపై జలవనరుల శాఖ మంత్రి గారితో తెలుగు గంగ ప్రాజెక్టు చైర్మన్ చెన్నారెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి చర్చించారు.రాబోయే రోజుల్లో తెలుగు గంగ ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టు భూములకు మహర్దశ పట్టబోతున్నట్లు మంత్రి సూచించారు.


## ప్రయాగరాజ్ త్రివేణి సంగమంలో పుణ్య, స్నానమాచంరించి ప్రత్యేక పూజలు...



**మల్కాజ్గిరి పల్లె వెలుగు ఫిబ్రవరి 12 :** ప్రయాగరాజ్ త్రివేణి సంగమంలో పుణ్య స్నానమాచంరించిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్. గంగా పూజ నిర్వహించి గంగ, యమున, సరస్వతి నదుల త్రివేణి సంగమలో బీజేపీ నేతలతో కలిసి మూడు మునకలు వేశారు. అయితే వారణాసి నుండి బయలుదేరిన ఈటల రాజేందర్, కుటుంబ సభ్యులు, బీజేపీ నేతలు ట్రాఫిక్ జామ్ వల్ల.. 10 కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి స్నానం చేసి మళ్లీ పది కిలోమీటర్లు నడుచుకుంటూ రావాల్సివచ్చింది. మాజీ ఎంపీ బీబీ పాటిల్, బీజేపీ నేతలు వేణుగోపాల్ రెడ్డి, మురళి యాదవ్, గిరివర్ధన్ రెడ్డి,పెరిక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## "మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును మర్యాదపూర్వకంగా కలిసిన మందకృష్ణ మాదిగ"

**మల్కాజ్గిరి పల్లె వెలుగు ఫిబ్రవరి 12:** మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ని వారి నివాసంలో మందక ృష? మాదిగ, మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు వారిని సన్మానించడం జరిగింది.



## ఘనంగా ప్రారంభమైన మేడారం చిన్న జాతర.. పోటెత్తిన భక్తులు







**ములుగు జిల్లా బ్యూరో : ఫిబ్రవరి 12 (పల్లె వెలుగు )** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలోని వనదేవతలు సమ్మక్క సారలమ్మ మినీ జాతర బుధవారం ఘనంగా ప్రారంభమైంది. మేడారం వనదేవతల జాతర ఆదివాసి ఆచారాల సాంప్రదాయాల ప్రకారం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. రెండేళ్లకోసారి జరిగే మాహా జాతర తర్వాత సంవత్సరం జరిగే చిన్న జాతర. మినీ జాతరకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా, వివిధ ప్రాంతాల నుండి రాష్ట్రాల నుండి సందర్శకులు భారీగా తరలివచ్చారు. జంపన్న వాగులో పుణ్య స్థానాలు ఆచరించి వనదేవతలను దర్శించుకుంటున్నారు. సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు- గోవిందరాజు వనదేవతలకు బంగారాన్ని (బెల్లం) సమర్పించి ముక్కులు చెల్లించుకుంటున్నారు. నేటి నుండి ప్రారంభమైన మినీ జాతర ఈ నెల 15 వరకు కొనసాగనుంది. అధికారులు మంత్రి సీతక్క ఆదేశాల మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జాతర పరిసరాలను వివిధ శాఖ అధికారులతో సందర్శించి పరిశీలించారు. నిరంతరం మినీ జాతర కార్యక్రమాల్లో నిరంతరం సందర్శించి పరిశీలించారు. జాతర అభివృద్ధి పనులు భక్తులకు సౌకర్యం ఉండే విధంగా అన్ని సౌకర్యాలు చేపట్టారు.

**మేడారంలో పోలీసుల భారీ బందోబస్తు** మినీ మేడారం జాతర బుధవారం ఘనంగా ప్రారంభం కాగా భక్తులు లక్షలాదిగా తరలివచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు వస్తారని ముందుగానే ప్రణాళిక ప్రకారం ములుగు జిల్లా ఎస్పీ శబరిస్ ముందస్తు చర్యలు చేపట్టారు. మేడారంలో అసాంఘిక కార్యక్రమాలు, క్రైమ్ లు, దొంగతనాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 1000 మంది పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా మినీ మేడారం జాతరలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలీసులు ఎప్పటికప్పుడు ద్విచక్ర వాహనాల ద్వారా, కంట్రోల్ రూమ్ లో నిరంతరం పరిశీలిస్తూ సందర్శకులు సురక్షితంగా వనదేవతలను దర్శించుకుని వెళ్లే విధంగా అన్ని చర్యలు చేపట్టారు.

**నిరంతర విద్యుత్ వెలుగులు** మినీ మేడారం జాతరలో సిఎండి వరుణ్ రెడ్డి మినీ జాతరను ముందస్తుగానే సందర్శించి విద్యుత్ శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అప్పటినుండి భూపాలపల్లి ములుగు జిల్లాల ఎస్సీ మల్సూర్ నాయక్, ములుగు జిల్లా ఎన్పీడీసీఎల్ డిఇ పులుసం నాగేశ్వరరావు లు నిరంతరం జాతరలో ఉంటూ విద్యుత్ నిరంతరం ఉండేలా చర్యలు చేపట్టారు. మేడారంలో నిరంతర విద్యుత్ వెలుగులు విరిజంబుతున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

**సురక్షితమైన ఆర్టీసీ బస్సు సౌకర్యం** మేడారం మినీ జాతరకు గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేకమైన ఆర్టీసీ బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. 200 బస్సులు 400 సర్వీసులతో ఆర్టీసీ బస్సు సురక్షితంగా ప్రయాణిస్తుంది. భక్తులు ఆర్టీసీ బస్సు ద్వారా గద్దెల ప్రాంగణంలో దిగి వనదేవతలను దర్శించుకుని మళ్ళీ ఆర్టీసీ బస్సుల ద్వారా సురక్షితంగా ఇండ్లలకు వెళ్లే విధంగా అన్ని చర్యలు తీసుకున్నారు.

**నిరంతర వైద్య సేవలు** మేడారం మినీ జాతరలో భక్తులకు అనారోగ్య సంబంధించిన ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నారు. మినీ జాతరకు వారం రోజుల ముందు నుండే వైద్య సేవలు అందిస్తున్నారు. ఏదైనా ఎమర్జెన్సీ ఆరోగ్య సమస్యలు వస్తే 108 వాహనాలను కూడా అందుబాటులో ఉంచారు. మేడారానికి వచ్చే భక్తులకు ఆరోగ్య వైద్య పరంగా సేవలందిస్తున్నారు.

**ఎండోమెంట్ అధికారులు, పూజారులు భక్తులకు మెరుగైన సౌకర్యాలు** ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, పూజల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, అధ్యక్షులు సిద్దబోయిన భోజారావు, ప్రధాన పూజరి రానా రమేష్ లు దగ్గర ఉండి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా, తొక్కిసలాటలు జరగకుండా పోలీసుల సహకారంతో ఎలాంటి దొంగతనాలు జరగకుండా భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందిస్తూ, వనదేవతల దర్శనాలను సులువుగా జరిగే విధంగా గద్దెల ప్రాంగణంలో ఉండి దర్శనాలు చేస్తున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లో ఉన్నవారికి మంచినీటి సౌకర్యం కూడా కల్పించారు.

**తప్పిపోయిన వారి సేవ కేంద్రాలు** తప్పిపోయిన భక్తులకు కేంద్రాలను ఏర్పాటు చేసి భక్తులకు మైకుల ద్వారా అనౌన్స్ చేసి తప్పిపోయిన వారిని వారి కుటుంబ సభ్యులకు అందజేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఎక్కడ తప్పిపోయిన వారిని సురక్షితంగా కుటుంబ సభ్యులకు అందజేస్తున్నారు.

## ఏపీ మంత్రి నారా లోకేశ్ ను కలిసిన సిఫీ సీఎండీ రాజు వేగేశ్న

సిఫీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజు వేగేశ్న నేడు ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ను కలిశారు. రాష్ట్రంలో పెట్టుబడులపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. విశాఖపట్నంలో మెగా డేటా సెంటర్, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటు గురించి చర్చించారు.ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా రాజు వేగేశ్న ను మంత్రి నారా లోకేశ్ కోరారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, అవకాశాలను ఆయనకు వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఇతర ఐటీ విధానాల గురించి రాజు వేగేశ్నకుతెలిపారు. నారా లోకేశ్ తో భేటీ సందర్భంగా రాజు వేగేశ్న ఏపీలో పెట్టుబడులకు సుముఖత వ్యక్తం చేశారు. సిఫీ సంస్థ ఫార్చ్యూన్-500 కంపెనీల్లో ఒకటిగా గుర్తింపు పొందింది.

## అగస్త్య మహర్షి ఆలయాన్ని సందర్శించిన డిప్యూటీ సీఎం పవన్

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఈరోజు నుంచి దక్షిణాది రాష్ట్రాల పర్యటనకు శ్రీకారం చుట్టారు. ఈ ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా ఆయన కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని పలు పుణ్య క్షేత్రాలు దర్శించుకోనున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఆయన కొచ్చి సమీపంలోని శ్రీ అగస్త్య మహర్షి ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జనసేనాని వెంట ఆయన కుమారుడు అకీరానందన్, టీటీడీ బోర్డు సభ్యుడు ఆనంద్ సాయి ఉన్నారు. ఈరోజు సాయంత్రం తిరువనంతపురంలోని పరశురామస్వామి ఆలయాన్ని పవన్ సందర్శించనున్నారు. కాగా, మూడు రోజుల ఈ యాత్రలో కేరళ, తమిళనాడులోని ఏడు క్షేత్రాలను ఆయన సందర్శించనున్నారు. వాటిలో అనంతపద్మనాభ స్వామి, మధుర మీనాక్షి, శ్రీ పరుసరామస్వామి, అగస్థ్య జీవసమాధి, కుంభేశ్వర దేవాలయం, స్వామిమలై, తిరుత్తై సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయాలు ఉన్నాయి.


## ప్రధాని మోదీ విమానానికి ఉగ్ర బెదిరింపులు

ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. సోమవారం నాడు నాలుగు రోజుల విదేశీ పర్యటనకు ఆయన బయలుదేరి వెళ్లారు. ఈ నేపథ్యంలో ప్రధాని ప్రయాణిస్తున్న విమానానికి ఉగ్ర బెదిరింపులు రావడం కలకలం స ృష్టించింది. మోదీ ఫ్లైట్‌ను లక్ష్యంగా చేసుకుని ఉగ్రదాడి జరగవచ్చని తమకు సమాచారం వచ్చినట్లు ముంబయి పోలీసులు తెలిపారు. "ఫిబ్రవరి 11న ముంబయి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. విదేశీ పర్యటనలో ఉన్న మోదీ విమానంపై ఉగ్రదాడి జరగొచ్చని ఫోన్ చేసిన వ్యక్తి బెదిరించాడు. సమాచారంలో ఉన్న తీవ్రత ద ృష్ట్యా మేం వెంటనే ఇతర దర్యాప్తు సంస్థలను అప్రమత్తం చేశాం. ఆ ఫోన్ కాల్ చేసిన వ్యక్తి ఎవరనే విషయమై దర్యాప్తు చేస్తున్నాం" అని ముంబయి పోలీసులు చెప్పారు. ఇక పోలీసులు తమ దర్యాప్తు తర్వాత ఫోన్ చేసిన వ్యక్తిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అయితే, అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని, దీనిపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. కాగా, మోదీ ప్రస్తుతం ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. ఈరోజు క ృత్రిమ మేధ కార్యాచరణ సదస్సులో ఆయన పాల్గొననున్నారు. ఈ సదస్సు ముగిసిన అనంతరం ప్రధాని అమెరికా వెళతారు. రెండు రోజుల యూఎస్ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ట్రంప్ ను ప్రధాని కలవనున్నారు.

## ఏపీలో త్వరలో హ్యాపీ సండే: చంద్రబాబు

గ్రీవెన్స్ ఏ శాఖలో, ఏ విభాగంలో ఎక్కువ వస్తే ఆ విభాగం సరిగా పని చేయనట్టే అర్థమని చంద్రబాబు పేర్కొన్నారు. రెవెన్యూ విభాగంలో అర్జీలు ఎక్కువ వస్తున్నాయని, దీనికి గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలే కారణమని విమర్శించారు. ప్రజల సంత ృప్తి స్థాయిని అన్ని అవకాశాల ద్వారా పెంచాలని సూచించారు. వారికి ఆమోదయోగ్యంగా ఉండేలా మనం పాలన సాగించాలని అన్నారు. 'మిషన్ కర్మయోగి' ద్వారా శిక్షణ ఇవ్వడం వల్ల పనితీరు మరింత పెరుగుతుందని, వాట్సాప్ గవర్నెన్స్‌లోనూ అందరూ ప్రాసెస్ రీ ఇంజనీరింగ్ చేసి అన్ని సర్వీసులు అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. స్వరా?ంధ్ర విజన్ ప్రకారం ప్రతి శాఖ నిర్దిష్ట లక్ష్యంతో ముందుకెళ్లాలని చంద్రబాబు కోరారు. ప్రతి ఐఏఎస్ అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా త్వరలో విడుదల చేస్తామని సూచించారు. అధికారులందరూ గ్రామస్థాయికి వెళ్లి పర్యటించాలన్నారు. మార్చి లోపు కేంద్రం నుంచి ఎన్ని నిధులు రాబట్టుకోవచ్చో అన్నీ రాబట్టుకోవాలని, ఉగాది రోజున 'పీ4' కార్యక్రమం ప్రారంభిస్తామని తెలిపారు. 'హ్యాపీ సండే' కూడా ప్రారంభిస్తామని, మనుషుల మధ్య సంబంధాలను మెరుగుపరిచేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని, ఇందుకోసం గైడ్‌లైన్స్ రూపొందించాలని ఆదేశించారు. మనం చేసే మంచి పనులతోనే సంతోషం కలుగుతుందని, కష్టపడి పని చేసినందువల్ల చాలా విభాగాల్లో ఫలితాలు కనబడుతున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు.

## పలు జిల్లాల్లో బర్డ్ ఫ్లూ ప్రమాద ఘంటికలు... సీఎం చంద్రబాబు సమీక్ష




పలు జిల్లాల్లో బర్డ్ ఫ్లూ కారణంగా వేలాది కోళ్లు మ ృత్యువాత పడుతుండడం, జనాలు చికెన్ తినాలంటేనే హడలిపోయే పరిస్థితులు ఏర్పడడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. బర్డ్ ఫ్లూపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. బర్డ్ ఫ్లూపై తప్పుడు ప్రచారం చేయొద్దని హెచ్చరించారు. 40 లక్షలకు పైగా కోళ్లు చనిపోయినట్టు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని అన్నారు. రాష్ట్రంలో 10 కోట్లకు పైగా కోళు ఉంటే... 5.42 లక్షల కోళ్లు చనిపోయాయని అధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు. భోపాల్ ల్యాబ్ నుంచి నివేదిక వచ్చాక పటిష్ట చర్యలు చేపట్టామని వారు వివరించారు. తక్కువ ఉష్ో?గ్రతల వల్ల బర్డ్ ఫ్లూ త్వరగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని... ఎండలు పెరిగే కొద్దీ వ్యాధి వ్యాపించడం తగ్గుతుందని తెలిపారు. పౌల్ట్రీల్లో సరైన పారిశుద్ధ్యం లేకపోవడం వల్ల వ్యాధి వచ్చిందని నిర్ధారించారు. అందుకు సీఎం చంద్రబాబు స్పందిస్తూ, ప్రభుత్వ పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## తెలంగాణలో మరోసారి కులగణన

ఇదివరకు చేసిన సర్వేలో పాల్గొనని వారి కోసం మరోసారి కులగణన చేపట్టాలని ప్రభుత్వం నిర?యించినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 3.1 శాతం మంది ఇదివరకు జరిపిన సర్వేలో పాల్గొనలేదని, ఈ నేపథ్యంలో వారిని రాష్ట్ర జనాభా లెక్కల్లోకి తీసుకురావడం కోసం మరోసారి సర్వే చేయాలని నిర?యించుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 25 రోజుల పాటు సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించారు. ఈ సర్వేతో పాటు కులగణన కూడా చేపట్టి ఇందుకు సంబంధించిన నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.

# రామకృష్ణపరమహంస స్వామి వివేకానందునికి చెప్పిన కథ.

మంత్రాలయం ఫిబ్రవరి12 మంత్రాలయం పల్లె వెలుగు పూర్వం ఒక గురువుగారు అడవిలో ఆశ్రమాన్ని నిర్మించుకొని తపస్సు చేసుకునేవాడు. కొన్నాళ్లకు ఆయన దగ్గర కొందరు శిష్యులు చేరారు. గురువుగారు రోజూ కాసేపు శిష్య లకు బోధ చేసేవారు. ఒకనాడు ఆయన భగవంతుని గురించి శిష్యులకు బోధిస్తూ ' భగవంతుడు సర్వాంతర్యామి. కనుక మనమంతా ప్రతి ప్రాణిలోనూ ఆయన ఉనికిని గుర్తించి గౌర వించాలని చెప్పాడు.కొన్నిరోజుల తర్వాత వంటచెరుకు సేక ించే నిమిత్తం శిష్యులంతా అడవికి వెళ్ళారు. ఎండిన కట్టెలు సేకరిస్తుండగా దూరం నుంచి మదపుటేనుగు వస్తోంది. దూరంగా పారిపోండి' అనే కేకలు వినిపించాయి. దీంతో ఆ చుట్టు పక్కల ఉన్నశిష్యులంతా ప్రాణభయంతో తలోదిక్కూ పారి పోయారు. అయితే వారిలో ఒక శిష్యుడు మాత్రం 'ఏనుగులో ఉన్నదీ దేవుడే అయినప్పుడు పారిపోవటం దేనికని భావించి ఏనుగుకు నమస్కరిస్తూ అక్కడే నిలబడి పోయాడు. విపరీతమైన కోపంతో అరుస్తూ వస్తున్న ఆ ఏను గును అదుపు చేసేందుకు నానా తిప్పలు పడుతున్నదాని మీది మావటి దారికి అడ్డంగా నిలబడ్డ శిష్యుడిని దూరం నుంచే పారి పొమ్మని బిగ్గరగా హెచ్చరించినా గురువు మాటను పట్టుకొన్న శిష్యుడు మాత్రం అలాగే నిలబడ్డాడు. ఇంతలో ఏనుగు రావటం, ఆ శిష్యుడిని దూరంగా ముళ్ల పొదల్లో తోసి పారే యటం క్షణకాలంలో జరిగిపోయాయి. గాయాలపాలై స ృహ కోల్పోయిన శిష్యుడిని తోటి శిష్యులు ఆశ్రమానికి మోసు కుపోయి సపర్యలు చేయగా అతడు స ృహలోకి వచ్చాడు. కోరి కోరి ఎందుకీ దుస్థితి తెచ్చుకున్నావంటూ అక్కడికొచ్చిన గురువు విసుక్కోగా దానికి శిష్యుడు గురువు గతంలో చెప్పిన మాట గుర్తు చేశాడు. అప్పుడు గురువు గారు 'నిజమే నాయనా, ఏనుగు రూపంలోని వచ్చిన దేవుడి గురించే ఆలోచించిన నువ్వు దాని మీద మావటి రూపంలో కూర్చున్న దేవుడి సంగతి ఎలా మరిచిపోయావ' ని ప్రశ్నించగా తన అజ్ఞానానికి సిగ్గుపడిన శిష్యుడు తలదించుకొన్నాడు. విచక్షణ గురించి యువకుడైన వివేకానందునికి రామకృష? పరమహంస చెప్పి న చిన్న కథ ఇది. ప్రాపంచిక జీవితంలో ఎదురయ్యే పలు సవాళ్ళను యువత తమ వివేచనతో అధిగమించాలనేది ఈ కథ సారాంశం.



# దొర్నిపాడు ఎస్సైగా హనుమంత్ రెడ్డిబాధ్యతలు



దొర్నిపాడు ఫిబ్రవరి 12 పల్లె వెలుగు మండల కేంద్రమైనదొర్నిపాడు పోలీస్ స్టేషన్ నందుఎస్ఐగా హనుమంత్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లో ఎస్సైగా బాధ్యతలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు అందులో భాగంగానే నంద్యాల జిల్లాపోలీస్ హెడ్ క్వార్టర్ నుండి బదిలీ పై గురువారం దొర్నిపాడు ఎస్సైగా బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు శాంతి భద్రతలకు భంగం కలిగించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు మట్కా, పేకాట బెల్టు షాపులు వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారు ఎంతటి వారైనా కఠినమైన చర్యలతో పాటు కేసు నమోదు చేస్తామని ఆయన అన్నారు ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు బహిరంగ ప్రదేశాల్లో మద్యపానము ధూమపానము చేసేవారు ఎంతటి వారైనా చర్యలు తప్పమన్నారు కార్యక్రమంలో ఏ,ఎస్,ఐ రంగయ్య హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ సిబ్బంది అమీర్, వలి పాల్గొన్నారు

# ఎన్టీఆర్ వైద్య సేవ ఫీల్డ్ సిబ్బంది యొక్క సమస్యపరిష్కరించండి






## రాష్ట్ర ఏపీ వైద్య సేవ ఎంప్లాయిస్ జేఏసీ

కర్నూలు పల్లె వెలుగు ... రాష్ట్ర ఏపీ వైద్య సేవ ఎంప్లాయిస్ జేఏసీ పిలుపుమేరకు ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్నటువంటి అన్ని జిల్లాల డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయకర్తలకు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ రాష్ట్ర ఫీల్డ్ సిబ్బందికి ఉన్నటువంటి ఆ పరిష్కృతమైన ప్రధాన సమస్యల పరిష్కార పోరాటంలో భాగంగా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా నాయకులు ప్రధాన డిమాండ్లతో కూడిన రిప్రజెంటేషన్ అందించడం జరిగింది.

**రాష్ట్ర ఫీల్డ్ ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు :** 1. ఏపీ డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్యసేవ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ సిబ్బంది అందరిని ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి ,క్యాడర్ కల్పించి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని మరణించిన కుటుంబాలకి 15 లక్షలు ఉద్యోగి రిటైర్ బెనిఫిట్ పది లక్షలు అందించాలని ప్రభుత్వ ఉద్యోగాలలో వెయిటేజ్ అందించాలని వీటి సాధనకై గౌరవనీయులు డిస్టిక్ కోఆర్డినేటర్ ద్వారా ఎన్టీఆర్ వైద్య సేవ ఫీల్డ్ సిబ్బంది యొక్క సమస్య గురించి పై అధికారులకు మరియు ప్రభుత్వానికి పంపించవలసినదిగా రిక్వెస్ట్ చేయడం జరిగినది.

# ఎంసీపీఐ(యు) డివిజన్ ఆవిరావే మహాసభను జయప్రదం చేయాలని జీపు జాత బృందం ప్రచారం




పాములపాడు ఫిబ్రవరి 12 పల్లె వెలుగు –నంద్యాల జిల్లా, నందికొట్కూరు డివిజన్ ఆవిరావే మహాసభ జయప్రదం చేయాలని జిప్ జాతర నందికొట్కూరు నుండి జూపాడుబంగ్లా, పాములపాడు, కొత్తపల్లె మండలలో, పట్టణంలో హాజీ నగర్, బిఆర్ఆర్ నగర్, జూపాడు బంగ్లా మండలంలోనీ, జూపాడుబంగ్లా, బన్నూరు పాములపాడు మండల కేంద్రంలో, మరియు కొత్తపల్లి మండలంలోని, లింగాపురం, శివపురం, ఎర్రమఠం, సంగమేశ్వరం మీదుగా గిరిజనులు ఉన్న బలపాల తిప్ప, జనాల గూడెంలను ఎం సిపిఐ యు పార్టీ జిల్లా కన్వీనర్ పి.లాజరస్, బృందం సందర్శించడం జరిగిందన్నారు. ఈ సందరరేగా ఏం సిపిఐయు జిల్లా కన్వీనర్ పి.లాజరస్ మాట్లాడుతూ కొత్తపల్లి మండలంలోని, శివపురంలో ఎస్సీ కాలనీలో నీట సమస్య తీవ్రంగా ఉన్నదనీ, ఆ గ్రామ సాగు భూములకు ఎత్తిపోతల పథకం ద్వారా నీరు అందుతలేదనీ, జానాల గూడెంలో భూమి సమస్య తీవ్రంగా ఉన్నది ఆధార్ కార్డు కూడా లేని వాళ్ళు విద్యుత్ కనెక్షన్ లేని గూడెం గిరిజనులు ఉన్నారన్నారు. కొత్తపల్లి మండలంలోని, గ్రామాల్లో నేటికీ కూలీలు 60% గ్రామాల్లో, గిరిజన గూడల్లో 90 శాతం వలసలు వెళ్లారన్నారు. గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కనుమరుగైందని పైఅధికారుల స్పందించి గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించి, ఉపాధి హామీ పథకం అమలు చేయాలని ఆయన అన్నారు. సంగమేశ్వరం నుండి జానాల గిరిజన గూడెం వరకు నాణ్యమైన రోడ్డు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కన్వీనర్ లింగాల.శ్రీనివాసులు, పి.మద్రి స్వామి, ఏఐఎస్డిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దక్క.చిన్న కుమార్, వినయ్, తదితరులు పాల్గొన్నారు. ఈ జీపు జాతకు మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న సంఘీభావం తెలిపారు.


# వృద్ధతల్లిదండ్రుల పోషణ.?

మంత్రాలయం పిబ్రవరి12 పల్లె వెలుగు వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల పోషణ భారం కుమారులదే ఆముసలి తండ్రి, కోర్టులో నా కొడుకు స్థితిని బట్టి నెలవారీ ఖర్చులు అడగాలని అనుకుంటున్నాను అన్నాడు. న్యాయమూర్తి, అది మీ హక్కు, దీనిపై విచారణ అవసరం ఏమిటి అని అన్నారు. మీ కొడుకు ప్రతి నెలా మీకు డబ్బు ఇవ్వాలి. నా దగ్గర డబ్బు కొరత లేదని, కానీ ప్రతి నెలా నా కొడుకు దగ్గర డబ్బు తీసుకోవాలని కోరుకుంటున్నానని తండ్రి చెప్పాడు, తక్కువైనా సరే. న్యాయమూర్తి ఆశ్చర్యపోయి తండ్రితో, "నువ్వు చాలా ధనవంతుడివి, మరి నీ కొడుకు నుండి నీకు డబ్బు ఎందుకు అవసరం?" అని అడిగాడు. తండ్రి తన కొడుకు పేరు, చిరునామాను న్యాయమూర్తికి ఇచ్చి, నా కొడుకును కోర్టుకు పిలిస్తే నీకు చాలా విషయాలు తెలుస్తాయని అన్నాడు. కొడుకు కోర్టుకు వచ్చినప్పుడు, న్యాయమూర్తి అతనితో, మీ నాన్న నెలవారీ ఖర్చులు తక్కువైనా మీ నుండి డబ్బులు తీసుకోవాలని కోరుకుంటున్నారని చెప్పాడు. న్యాయమూర్తి మాటలు విని కొడుకు కూడా ఆశ్చర్య పోయాడు. మానాన్న చాలా ధనవంతుడు, ఆయనకు డబ్బు ఎందుకు అవసరం అని అతను అన్నాడు. న్యాయమూర్తి, ఇది మీ తండ్రి డిమాండ్ అని అన్నారు. తండ్రి, "జడ్జి సార్, నా కొడుకు ప్రతి నెలా నాకు 100 రూపాయలు ఇస్తానని, అది కూడా తన చేతులతోనే ఇస్తానని, డబ్బు చెల్లించడంలో ఆలస్యం ఉండకూడదని చెప్పండి అన్నాడు. న్యాయమూర్తి ఆవృద్ధుడి కొడుకుతో, నువ్వు రూ. ఆలస్యం చేయకుండా ప్రతి నెలా మీ నాన్నగారికి 100 రూపాయలు ఇవ్వాలి, ఇది మీకు కోర్టు ఆదేశం. విచారణ ముగిసిన తర్వాత, న్యాయమూర్తి ఆ వృద్ధుడిని పిలిచి, "మీకు అభ్యంతరం లేకపోతే, నేను మిమ్మల్ని ఒక విషయం అడగవచ్చా, మీరు మీ కొడుకుపై ఈ కేసు ఎందుకు వేశారు, మీరు చాలా ధనవంతులు మరియు ఇది చాలా తక్కువ డబ్బు" అని అడిగాడు. ఆవృద్ధుడు ఏడుస్తూ, న్యాయమూర్తి సార్, నా కొడుకు ముఖం చూడాలని నేను ఎంతో ఆశగా ఉన్నాను. కానీ నా కొడుకు తన పనిలో చాలా బిజీగా ఉన్నాడు, చాలా కాలం గడిచిపోయింది, నేను వాణి? కలవలేదు, వాడితో ముఖాముఖిగా మాట్లాడలేదు, ఫోన్‌లో కూడా మాట్లాడలేదు. నాకు నా కొడుకు అంటే చాలా ఇష్టం. అందుకే ప్రతి నెలా నేను అతన్ని కలవాలని, చూడాలని అతనిపై ఈ కేసు పెట్టాను." అన్నాడు.

ఇది విన్న న్యాయమూర్తి కళ్ళలో కూడా నీళ్లు తిరిగాయి. జడ్జి ఆ వృద్ధుడితో, "మీరు నాకు ముందే చెప్పి ఉంటే తల్లి తండ్రులను చూసుకోక పోవటం గురించి మీకొడుకును శిక్షించేవాడిని" అని అన్నాడు. ముసలి తండ్రి న్యాయమూర్తి వైపు చిరునవ్వుతో చూస్తూ, "మీరు అతన్ని శిక్షించి ఉంటే, అది నాకు బాధ కలిగించే విషయం, ఎందుకంటే నేను అతన్ని నిజంగా చాలా ప్రేమిస్తున్నాను మరియు నా కొడుకు శిక్షించబడాలని లేదా నా కారణంగా బాధపడాలని నేను ఎప్పటికీ కోరుకోను" అని అన్నాడు.



# ఈ సంఘటన గురించి చాలా మంది భారతీయులు విని కూడా ఉండరు.



మంత్రాలయం ఫిబ్రవరి12 పల్లె వెలుగు ప్రతినిధి)ఇది 1999లో అప్పటి భారత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి భారతదేశం మరియు పాకిస్తాన్ మధ్య బస్సు సర్వీసును ప్రారంభించిన అప్పుడు జరిగింది.అమృత్‌సర్–లాహౌర్ బస్సు సర్వీసు ప్రారంభోత్సవం సందరరేగా, ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి స్వయంగా బస్సు ఎక్కి లాహోర్‌కు ప్రయాణించారు. ఆయనకు పాకిస్తాన్‌లో ఘన స్వాగతం లభించింది. ఈసమయంలో, ఆయన గవర్నర్ సభలో కూడా ఒక అదుతేమైన ప్రసంగం చేసి, పాకిస్తాన్‌ను మందలించారు, మీరు పొరుగువారిని కాదు, స్నేహితులను మార్చచ్చు ప్రసంగం తర్వాత, ఒక పాకిస్తాన్ జర్నలిస్ట్ (మహిళ) ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయిని ప్రశ్నలు అడగడం ద్వారా కాశ్మీర్ సమస్యను తెలివిగా లేవనెత్తారు. ఆజర్నలిస్ట్ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయిని మీరు ఇంతవరకు ఎందుకు వివాహం చేసుకోలేదు?' అని అడిగారు, ఆమె ఇంకా ఇలా చెప్పింది– 'నేను మిమ్మల్ని వివాహం చేసుకోవాలని అనుకుంటున్నాను, కానీ నా ముహ్ దిఖాయిలో (కన్యా శుల్కం)గా నాకు కాశ్మీర్ ఇవ్వాలనే షరతు .జర్నలిస్ట్ మాట విన్న తర్వాత అటల్ జీ నవ్వి, "నేను సిద్ధంగాఉన్నాను, కానీ నాకు మొత్తం పాకిస్తాన్ కట్నం కావాలి" అని జవాబు ఇచ్చారు. ముహ్ దిఖాయి వేడుక ప్రాథమికంగా నూతన వధువును కుటుంబ సభ్యులు, బంధువులు మరియు సన్నిహిత స్నేహితులకు పరిచయం చేసే ఒక ఆచారం. ఈ వేడుకలో, ప్రతి సభ్యుడు నూతన వధువుకు బహుమతులు మరియు ఆశీర్వాదాలను అందిస్తారు. )

# వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం.





## రోడ్డుభద్రతా నియమాలు ప్రతిఒక్కరు పాటించాలి : ఆర్టీవో ఎం.రాములు.
## ప్రమాదం జరగకముందే జాగ్రత్త వహించాలి : ఎస్.ఐ కాసుల శ్రీనివాసరావు

మద్రిపాడు ఫిబ్రవరి 12 పల్లె వెలుగు : మద్రిపాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం రాములు,స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కాసుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా ఇటీవల కొద్దిరోజుల క్రితం విద్యార్థుల కు వ్యాసరచన పోటీలు నిర్వహించి ఆ వ్యాసరచన పోటీలలో గెలుపొందిన ప్రధమ ద్వితీయ తృతీయ విద్యార్థినీ విద్యార్థులకు ఇరువురి అధికారుల చేతుల మీదుగా మెమెంటోళ్లను అందించడం జరిగింది. ఈ సందరరేగా ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం రాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని.. అత్యధిక వేగాన్ని నియంత్రించి నెమ్మదిగా వెళ్లాలని.. 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరికి తమ వద్ద డ్రైవింగ్ లైసెన్స్ ను అప్లై చేసుకునేందుకు అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందరరేగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాసుల శ్రీనివాసరావు మాట్లాడుతూ మిమ్మల్ని నమ్ముకొని మీ ఇళ్లల్లో తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో పిల్లల యొక్క ఉన్నతమైన భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తూ ఉంటారని వారి యొక్క శ్రమను వృధా కాకుండా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ క్షేమంగా ప్రయాణం కొనసాగించేందుకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని "ప్రమాదం జరగకముందే తగు భద్రత జాగ్రత్తలను పాటించి" క్షేమంగా గమ్యస్థానానికి చేరే విధంగా ఉండాలని..ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో పిల్లలు బయటికి వెళ్లినవారు తిరిగి క్షేమంగా వారి ఇళ్లకు చేరేందుకు రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరు పాటిస్తూ క్షేమంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

# అవశేషాలేని పంటకు స్కోప్ సర్టిఫికెట్... మినుములో పొలంబడి.. ఏడి.ఏఓ..




వెలుగోడు ఫిబ్రవరి 12 పల్లె వెలుగు వెలుగోడు గ్రామం నందు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండ్ గ్యాప్ పొలంబడి కార్యక్రమం ఆత్మకూరు ఏడి ఆంజనేయ పరిశీలించారు. వారు మాట్లాడుతూ.. రైతులు మేలైన యాజమాన్య పద్ధతుల ద్వారా నాణ్యమైన పంటలు పండించి పురుగుమందు అవశేషాలు లేని పంటలకు ప్రభుత్వం నుంచి స్కోప్ సర్టిఫికేట్ పొందగలరని తెలిపారు. అలాగే మాధవరం గ్రామంలో సాగుచేసిన టీబీజీ–141 టీబీజీ–104 విబిఎన్ 8 మినుము మినీ కిట్లు పైరును వారు పరిశీలించారు. బోయ రేవుల గ్రామం నందు నిర్వహించిన పోలం పిలుస్తుంది కార్యక్రమానికి విచ్చేసి రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులను కోరారు. పొలంబడి మరియు ఫార్మర్ రిజిస్ట్రేషన్ యొక్క ఉపయోగాలను రైతులకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం అందించు పథకాలు సబ్సిడీలు వర్తింప చేయడానికి కచ్చితంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని కావున రైతులందరూ సంబంధిత రైతు సేవ కేంద్రం వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది సుధారాణి రామకృష? నాగలింగం నాగమణి పాల్గొన్నారు.

# గ్రామాలకు ప్రగతి కళ!.





## కర్నూలు జిల్లాలో రూ.131.28 కోట్లతో గోకులాలు, ఫారం పాండ్లు, ఉద్యాన తోటల పెంపకం, సిసి రోడ్ల నిర్మాణం రైతుల జీవన ప్రమాణాలు మరియు నికర ఆదాయ మార్గాల పెంపుదల కార్యక్రమాల అమలు

**కర్నూలు, పల్లె వెలుగు**....పల్లె సీమల సమగ్రాభివ ృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు ముందుకు వేస్తోంది. పల్లెలకు పూర్వ వైభవం తీసుకురావాలనే ఆలోచనతో కూటమి సర్కార్... 'పల్లె పండుగ' పేరుతో రాష్ట్రంలో నూతన కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాల అభివ ృద్ధికి ఒక కీలక ముందడుగు వేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు 2024 ఆగస్టు 23 న కర్నూలు జిల్లాలోని 484 పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించి పల్లె సీమలలో గోకులాలు, ఉద్యాన పండ్ల తోటల పెంపకం, ఫారం పాండ్లు, సిసి రోడ్ల నిర్మాణాల పనులు చేపట్టాలని నిర?యించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఉపాధి హామీ పథకం ద్వారా కర్నూలు జిల్లాలో రూ.131.28 కోట్లతో గోకులాలు, ఫారం పాండ్లు, ఉద్యాన పండ్ల తోటల పెంపకం, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడానికి జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా శరవేగంగా పరిపాలనపరమైన అనుమతులు మంజూరు చేశారు. ఈ మేరకు గ్రామాలలో సుస్థిర ఆస్తుల కల్పన నిమిత్తం విస్త ృతంగా పనుల అమలుకు జిల్లా యంత్రాంగాన్ని వేగవంతం చేశారు. డ్వామా మరియు పంచాయతీరాజ్ శాఖలను సమన్వయపరిచి గ్రామీణ ప్రాంతంలో రైతుల జీవన ప్రమాణాలు మరియు నికర ఆదాయ మార్గాల పెంపుదల కార్యక్రమాల అమలును ముమ్మరం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో గోకులాలు, ఫారం పాండ్లు, పండ్ల తోటల పెంపకం, సీసీ రోడ్ల నిర్మాణం పనులను ప్రభుత్వం చేపట్టడంతో రైతులు, ప్రజల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

**పాడి రైతుల కోసం గోకులాలు** రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల ప్రయోజనార్థం గోకులం నిర్మాణాలను చేపట్టింది.. జిల్లాలో సన్న, చిన్నకారు రైతులు తమ స్థలం అనుకూలతను బట్టి గోకులం నిర్మాణానికి రెండు పశువులు ఉన్నవారికి యూనిట్ ధర రూ.1.15 లక్షలు, నాలుగు పశువులు కలిగిన వారికి రూ.1.85 లక్షలు, ఆరు పశువులు కలిగిన వారికి రూ.2.30 లక్షలు ఉపాధి మెటీరియల్ నిధులు మంజూరు చేశారు. ఇందులో కేవలం రైతులు 10 శాతం భరించగా, మిగిలిన 90 శాతం ఉపాధి నిధుల నుంచి మంజూరు చేశారు. అదేవిధంగా 20 గొర్రెలు/మేకలకు షెడ్లు వేసుకునే వారికి యూనిట్ ధర రూ.1.30 లక్షలు, 50 గొర్రెలు/మేకలు కలిగిన వారికి రూ.2.30లక్షలు, అలాగే కోళ్ల ఫారాలకు 100 కోళ్లు పెట్టుకున్న వారికి షెడ్డు నిర్మాణానికి ఒక యూనిట్ కు రూ.87 వేలు, 200 కోళ్లు ఉన్నవారికి రూ.1.32 లక్షలు మంజూరు చేశారు. మేకలు, గొర్రెలు, కోళ్ల పెంపకం దారులకు 70 శాతం రాయితీతో ఉపాధి నిధులను మంజూరు చేశారు. జిల్లాలో మొత్తంగా 1020 షెడ్ల నిర్మాణానికి రూ.21.92 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి.. ఇప్పటికే 605 షెడ్లు నిర్మాణం పూర్తికాగా... మిగిలినవి తుది దశలో ఉన్నవి.

**ఫారం పాండ్లు, ఉద్యాన తోటల పెంపక** అలాగే జిల్లాలో రూ.4.5 కోట్ల అంచనాతో 1252 ఫారం పాండ్లు మంజూరు కాగా... 274 పనులు చేపట్టి ఇప్పటికే 53 పనులను పూర్తి చేశారు. మిగిలినవి పురోగతిలో ఉన్నాయి. సన్న చిన్న కారు రైతుల సుస్థిర అభివ ృద్ధి కోసం రూ.37.36 కోట్ల అంచనాతో 4152 ఎకరాలలో 100 శాతం రాయితీతో మామిడి, సపోటా, చీని, నిమ్మ తదితర పండ్ల తోటల పెంపకం పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగింది. పల్లె పండుగ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఉపాధి హామీ నిధులతో రూ.67.58 కోట్లతో గ్రామాలలో సిమెంట్ రహదారులు, బీటి రహదారులు, డబ్ల్యూబిఎం రహదారులు, ప్రహరీ గోడల నిర్మాణం తదితర పనులకు సంబంధించి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 830 పనులలో... 790 పనులు పూర్తి చేయడం జరిగింది. మిగిలిన పనులు త్వరలో పూర్తి కానున్నాయి.

**ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాభివ ృద్ధి** జిల్లాలో గ్రామాభివ ృద్ధికి తోడ్పడే పనులను ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేయడం జరుగుతోంది..గోకులం నిర్మాణాలు, ఫారం పాండ్స్, ఉద్యాన తోటల పెంపకం,సీసీ రోడ్లు తదితర పనులను చేపట్టడం జరుగుతోంది..ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో పనుల కల్పన ద్వారా ఇప్పటి వరకు వేతనాల రూపంలో రూ.211 కోట్లు, మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.73 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో రోడ్ల నిర్మాణంతో పాటు రైతుల నికర ఆదాయ మార్గాల పెంపుదల దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

**మినీ గోకులం పాడి రైతులకు వరం** మహబూబ్ బాషా, తడకనపల్లి గ్రామం, కల్లూరు మండలం, కర్నూలు మా సొంత స్థలంలో 6 పశువులకు మినీ గోకులం నిర్మించు కున్నా..యూనిట్ విలువ 2,30,000 కాగా, ఉపాధి హామీ పథకం కింద 90% సబ్సిడీతో 2,07,000 రూపాయలు మంజూరు చేశారు..23,000 రూపాయలు రైతు వాటా కింద జమచేసి మినీ గోకులం నిర్మాణం పూర్తి చేశాను.. ఇంతకుముందు నా వద్ద ఉన్న గేదెలు మరియు ఆవులన్నీ కూడా చెట్టు కింద ఖాళీ స్థలంలో కట్టివేసేవాడిని అవి ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఇబ్బంది పడుతూ ఉండేవి..వాటి ఆరోగ్యం పాడైపోతూ ఉండేది. అంతేకాకుండా పాల దిగుబడి కూడా తక్కువగా ఉండేది. ఇప్పుడు మినీ గోకులం నిర్మాణం పూర్తయిన తర్వాత పశువులు పరిశుభ్రమైన మరియు ప్రశాంతమైన వాతావరణంలో ఉండడం వల్ల ఆరోగ్యంగా ఉండడమే కాకుండా పాల దిగుబడి కూడా సుమారుగా ఒక్కొక్క పశువు కి రెండు లీటర్ల చొప్పున పెరిగినాయి, అలాగే పశు వులు పాము కాటుకి గురికాకుండా మరియు క్రిమి కీటకాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉన్నాయి. మినీ గోకులంలో నీటి తొట్లు ఏర్పాటు చేసినందువల్ల అవి పుష్కలంగా నీరు తాగుతూ ఆహారం బాగా తీసుకుంటూ ఆరోగ్యంగా ఉన్నాయి. అలాగే మినీ గోకులంలో ఫ్యాన్లు ఏర్పాటు చేయడం వల్ల దోమలు మరియు ఈగల బెడద తప్పి పశువుల ఆరోగ్యంగా ఉన్నాయి. అలాగే పశువులు పోసిన మూత్రము, పశువులను కడిగిన నీరు అంతా కూడా గోకులం షెడ్ లోని కాలువల ద్వారా వెంటనే బయటికి పోవడం వల్ల షెడ్ లో తేమ లేకుండా పొడిగా ఉండి శుభ్రంగా ఉంటున్నాయి దాని వలన పొదుగు వాపు వ్యాధి రావడం కూడా తగ్గింది.నా పశువులకు ఇంత మేలు చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ మరియు ఉపాధి హామీ పథకం వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**చాకలి సుంకన్న, రైతు, పొట్లపాడు గ్రామం, దేవనకొండ మండలం, కర్నూలు జిల్లా.** మాకు ఉన్న మూడు ఎకరాలలో ఉపాధి హామీ పథకం ద్వారా మామిడి పండ్ల మొక్కలు నాటడానికి గుంతలు తీయించారు, అనంతరం ప్రభుత్వం వారే మొక్కలను, మొక్కలకు అవసరమైన ఎరువులను, సరఫరా చేశారు, మా పొలమును దున్నుకోవటానికి ఎకరా కు 1000 రూపాయల చొప్పున నగదును కూడా ఇచ్చారు.. చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వానికి క ృతజ్ఞతలు తెలియజేస్తున్నారు చాకలి సుంకన్న.

**కూటమి ప్రభుత్వంలో గ్రామాలలో సిసి రోడ్లు** గ్రామాలలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలోని రహదారులను నిర్మించి గ్రామాలను అందంగా తీర్చిదిద్దుతున్నారు..మా గ్రామంలో బోయ మద్దిలేటి ఇంటి నుండి మసీదు వరకు సిసి రోడ్ ను నిర్మించారు..రోడ్ వేయడం వలన చాలా సౌకర్యంగా ఉందని ఓర్వకల్లు మండల కేంద్రానికి చెందిన రఘురాముడు, సుబ్బరాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు..



## జిల్లా స్థాయి రీఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం



### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి డాక్టర్ పి.శాంతి కళ

**కర్నూలు పల్లె వెలుగు** .. కర్నూలు వైద్య కళాశాల మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి డాక్టర్ పి.శాంతి కళ ఆద్వర్యం లో కర్నూలు డివిజన్ ప్రాథమిక / పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాదికారులకు ఎన్సీడీ 3.0 స్క్రీనింగ్ పై జిల్లా స్థాయి రీఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేయడమైనది. ఈ సందరరేగా %చీజణ% జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ శైలేష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్సీడీ 3.0 స్క్రీనింగ్ ను 14 -11-2024 తేదీన ప్రారంబించినదని , ఈ స్క్రీనింగ్‌లో 18 ఏళ్ల పైబడిన వయస్సు కలిగిన వారందరికీ గ్రామీణ ప్రాంతంలో ఒక %మీాన్రూ%/సిహెచ్ఓ, ఏఎన్ఎం, ఆశా మరియు పట్టణ ప్రాంతంలో స్టాఫ్ నర్సు, ఏఎన్ఎం, ఆశాలు కలిపిన బ ృందం గ ృహ సర్వే నిర్వహిస్తుంది. ఈ స్క్రీనింగ్ ప్రతి వారము 5 రోజులు (సోమవారం నుండి శుక్రవారం) జరుగుతుంది. ముఖ్యంగా మౌఖిక, రొమ్ము మరియు సర్వికల్ క్యాన్సర్లతో పాటు హైపర్‌టెన్షన్ ( బి.పి) మరియు డయాబెటిస్ ( షుగర్ ) స్క్రీనింగ్ చేస్తారు.ఈ సర్వే ద్వారా ఆరోగ్య విద్య మరియు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను ఆరోగ్య బ ృందం ఇంటి వద్దనే అందిస్తుంది. అనుమానిత కేసులను ప్రాథమిక / పట్టణ ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్‌కు పంపిస్తారు. వారు తదుపరి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కర్నూలు నందలి స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రికి రెఫెర్ వారం లో రెండు రోజులు (మంగళవారం మరియు గురువారం) రెఫెర్ చేయడము జరుగుతుందని తెలిపారు. తదుపరి వారు మాట్లాడుతూ ఈ సర్వేని త్వరిత గతిన పూర్తి చేయాలని ప్రాథమిక / పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాదికారులకు సూచించారు. ఈ కార్యక్రమములో డెమో శ్రీనివాసులు , డిప్యూటీ డెమో చంద్రసేకర్ రెడ్డి , ఆరోగ్య విద్య భోదకురాలు పద్మావతి , ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ సుధాకర్ , టొబాకో ప్రోగ్రాం కన్సల్టెంట్ వీరన్న, ప్రోజేక్షనిస్ట్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



## గుమ్మకొండ గ్రామం లో సూర్య ప్రకాష్ రెడ్డి రైతులతో ముఖాముఖీ



**పల్లె వెలుగు ఫిబ్రవరి 12** డోన్ మండలంలోనిగుమ్మకొండగ్రామములోమంగళవారం డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడి రైతులకు1500 ఎకరంలకు సాగునీరుపై వెంటనే స్పందించారు. గ్రామంలో డ్రైనేజీ కాలువ 40 లక్షల రూపాయలు ఎనిమిదో తరగతి నుంచి పదో తరగతి అప్ గ్రేడ్ చేయాలని ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు స్కూల్ టీచర్లు విద్యా కమిటీ చైర్మన్ కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు అంగన్వాడి బిల్డింగులు కావాలని అంగన్వాడీ టీచర్లు అడగడంతో స్థల సేకరణ చేస్తే వెంటనే సాంక్షన్ చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామంలో తాగునీటి సమస్య ఏమైనా ఉంటే అది నా ద ృష్టికి తీసుకురావాలని గ్రామ ప్రజలకు తెలిపారు. ఇవే కాక ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే నా ద ృష్టికి తీసుకుని రావాలని గ్రామ ప్రజలకు తెలిపారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాల్ లో సైరిక్స్ హెల్త్ కేర్ బయో మెడికల్ వైద్య పరికరాలపై అవేర్నెస్

### ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు



**కర్నూలు పల్లె వెలుగు** .... కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాల్ లో సైరిక్స్ హెల్త్ కేర్ బయో మెడికల్ వైద్య పరికరాలపై క్రిటికల్ కేర్ ఎక్విప్‌మెంట్స్ పై యూజర్ ట్రైనింగ్ సేక్షన్ లో భాగంగా డీపీబ్లెటర్ మరియు బిపి, ఇసిజి, మానిటర్స్ లకు ఆసుపత్రిలో ఉండే నర్సింగ్ సిబ్బందికి బయో మెడికల్ ఎక్విప్మెంట్ పై పేషంట్స్ కు ఏ విధంగా కనెక్ట్ చేయాలి వారికి అవగాహన ఉండేందుకు సైరిక్స్ సిబ్బందితో అవేర్నెస్ ప్రోగ్రాం చేయడం జరిగిందని అన్నారు.ఆసుపత్రిలోనీ పలు ఎమర్జెన్సీ విభాగాలలో ఉండే బయోమెడికల్ ఎక్విప్మెంట్ ప్రతిరోజు శుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని నర్సింగ్ సిబ్బందికి ఆదేశించారు. ఆసుపత్రిలో ఉండే బయో మెడికల్ పరికరాల యొక్క రికార్డ్స్ ను ప్రాపర్గా మైంటైన్ చేయాలని నర్సింగ్ సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమానికి సిఎస్ఆర్ఎంఓ, డా.వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రమణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నగాంజన్, నర్సింగ్ సూపరింటెండెంట్, సావిత్రి బాయి, బయో మెడికల్ ఇంజనీర్, ఉమేష్, సైరిక్స్ హెల్త్ కేర్ సిబ్బంది విజయ్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బండలాగుడు పోటీలను ప్రారంభించిన : కోట్ల సుజాతమ్మ

**పల్లె వెలుగు ఫిబ్రవరి 12** మండలం ఉంగరాని గుండ్ల గ్రామంలో శ్రీ రంగనాథ స్వామి తిరుణాల సందరరేగా మండలాగుడు పోటీలను గ్రామస్తులు బుధవారం నిర్వహించారు. స్థానికుల ఆహ్వాన మేరకు డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ రంగనాథ స్వామి తిరుణాల కు హాజరై స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఎడ్ల యజమానులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాంతమ్మ, చిన్నమద్ది, సువర?, ఓబులేసు, అభినయ, పెద్ద నరసింహుడు, పెద్ద మద్దయ్య, హరి, రామిరెడ్డి, సీఎం క్లాస్టోర్ శ్రీనివాసులు, చాటకొండ శ్రీనివాసులు కర్నూల్, గ్రామస్తులు ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.



# 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, ఆర్టీసీ కళాశాలలో డ్రైవర్లకు అవగాహన సదస్సు






**కర్నూలు పల్లె వెలుగు** కర్నూల్ నగరంలోని ఏపీఎస్ఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాలలో 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 27వ రోజు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమం డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంత కుమారి ఆదేశాల మేరకు ఆర్టీవో ఎల్ భరత్ చావన్ పర్యవేక్షణలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ కె రవీంద్ర కుమార్, ఎన్ నాగరాజా నాయక్, ఎంవి సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బాబు కిషోర్ ఆధ్వర్యంలో ఈ సదస్సు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ఆర్టిసి కడప జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రశేఖర్, ఏపీఎస్ఆర్టీసీ కర్నూల్ డిపిటిఓ శ్రీనివాసులు, ఆర్టీసీ డిపో 1 మేనేజర్ సుధామణి, ఏపీఎస్ఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపల్ నజీర్ అహ్మద్, ట్రాఫిక్ సిఐ ఎస్ మన్సూరుద్దీన్, లు హాజరయ్యారు. ఆర్టీవో ఎల్ భరత్ చావన్ మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జరగబోయే రోడ్డు భద్రత మాసోత్సవాలో భాగంగా రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవర్లకు సూచనలు తెలియజేశారు. ఆర్టీసీ డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి వాహనాలను నడిపి గమ్యం చేరాలని ఆయన డ్రైవర్లను కోరారు. కర్నూల్ ట్రాఫిక్ సిఐ మనసురుద్దీన్ మాట్లాడుతూ, డ్రైవర్లు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించి వాహనాలను నడపాలన్నారు, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం రాష్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని ఆయన తెలిపారు ముఖ్యంగా డ్రైవర్లు సెలోఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం ఎంతో ప్రమాదకరమనీ అన్నారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు సంఘటన స్థలంలో ఉన్న ఎవరైనా సరే సహాయకుడు బాధ్యతగా అంబులెన్స్ పిలిపించి హాస్పిటల్కు తరలించాలన్నారు. రహదారి పైన ప్రమాదం జరిగినప్పుడు ప్రమాద బాధితులను రక్షించడంలో మొదటి 60 నిమిషాలు ప్రమాద తీవ్రతను తగ్గించడానికి మరియు మరణాలు తగ్గించడానికి చాలా కీలకమైనవి ప్రాణాంతక రహదారి ప్రమాదాలలో క్షతగాత్రులను గోల్డెన్ అవర్ సమయంలో ఆస్పత్రి లేదా ట్రామా కేర్ సెంటర్ లకు తరలించి తగిన చికిత్సను అందించలనారు, ఈ సందరరేగా కడప జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత మాసోత్సవాల సందరరేగా ఈరోజు కర్నూలు జిల్లాలో ఉన్న ఆర్టీసీ జోనల్ ట్రైనింగ్ కళాశాల లో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది, కర్నూల్ ఆర్టీవో, ట్రాఫిక్ సిఐ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, అధికారులు అందరూ పాల్గొని ఆర్టీసీ డ్రైవర్లకు రోడ్డు భద్రత మీద ఉత్తేజం కలిగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు వాడకం దారులందరూ ఎలాంటి చర్యలు తీసుకోవాలి దేనికి నియంత్రణ యంత్రాంగం ఎలాంటి కార్యక్రమాలు చేపడుతుందో ఇవన్నీ కూడా ఆర్టీవో వివరించడం జరిగింది, ట్రాఫిక్ సిఐ ప్రమాదాలు జరిగినప్పుడు ఏ రకమైన చర్యలు తీసుకోవడం ద్వారా గాయపడిన ప్రాణాలు ఎలా నిలుపుకోవాలని దానిపైన చాలా వివర్నాత్మక సందేశం ఇచ్చారు. ఆర్టీసీ పరంగా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నాము అవన్నీ కూడా మేము ఆర్టీసీ అధికారులము వివరించడం జరిగింది, గతంలో మేం కూడా రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించే వాళ్ళం పక్షోత్సవాలు నిర్వహించే వాళ్ళం ఇప్పుడు ఒక నెలపాటు మాసోత్సవాలు నిర్వహించుకుంటున్నాం ఈ రోడ్డు భద్రత మాసోత్సవాల సందరరేగా మా డ్రైవర్ల అందరికి కూడా ఈ రోడ్డు సేఫ్టీ డ్రైవింగ్ అలవెన్స్ అనేది ఇవ్వడం జరుగుతుంది, ఒక సంవత్సరం పాటు ఎలాంటి ప్రమాదం చేయకుండా విధి నిర్వహణ లో రెండు, సంవత్సరం మూడో సంవత్సరం ప్రమాదరహిత రికార్డు నిర్వహిస్తే ఆ విధంగా వారికి అలవెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆరోగ్య పరీక్షలు అన్ని నిర్వహిస్తున్నాం 45 సంవత్సరాల లోపు ఉన్న డ్రైవర్లకు మూడు సంవత్సరాలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు 45 సంవత్సరాలు దాటిన వారికి ప్రతి సంవత్సరం ఒకసారి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నాం. ఇలాంటి పెండెన్సీ లేకుండా ఈ మాసోత్సవాల సందరరేగా చూసుకుంటామని అన్నారు. ఈరోజు ఆర్టీసీ బస్సు స్టీరింగ్ పట్టుకున్న ప్రతి వ్యక్తి ఆరోగ్య భద్రత పరీక్షలు చేయబడి ఆరోగ్యవంతుడే ఉన్న డ్రైవరే ఆర్టీసీ స్టీరింగ్ మీద ఉన్నాడని ఆయన తెలిపారు. కాబట్టి ప్రజలందరూ కూడా ఆర్టీసీ డ్రైవర్ల చేతిలో సురక్షితమైన ప్రయాణం చేసుకోవచ్చని అన్నారు. మా వంతు కర్తవ్యం మా సిబ్బందిలో ఆరోగ్యకరమైన వాళ్లు రక్త దాన శిబిరాలు నిర్వహించి రక్తదానం చేస్తున్నారు. ఆ విధంగా ఇప్పటికే రెండు రోజులుగా రక్తదాన శిబిరాల్లో కార్పొరేషన్ పరంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మూడు వేల యూనిట్లకు పైగా రక్తదానం చేశారు. ఈరోజు రేపు కూడా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నాము, దాదాపుగా మేము 48 వేల సిబ్బంది ఉంటే కనీసం 5,000 యూనిట్లకు పైగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆ



విధంగా 5000 మంది ప్రాణాలను కాపాడిన వాళ్ళమవుతామన్నారు. బస్సులకు సంబంధించి ప్రమాదానికి కారణమయ్యే అంశాలకు ప్రత్యేకంగా శ్రద్ధ వహించి, నిర్వహణ చేస్తున్నాము. ఈ మాసోత్సవాల సందరరేగా ఆ కార్యక్రమాలన్నింటినీ నిర్వహించబోతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ డిపో 2 మేనేజర్ సర్దార్ హుస్సేన్, ఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపల్ నజీర్ అహ్మద్, ఏపీఎస్ఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుళ్లు విజయ భాస్కర్, చలపతి, హెూంగార్డులు, ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్లు, ఆర్టీసీ కళాశాల సిబ్బంది, పాల్గొన్నారు.

# జమ్ములమ్మ దేవాలయంలో అమ్మవారికి ఒడి బియ్యం







**నందికొట్కూర్ ప్రతినిధి. ఫిబ్రవరి 12. పల్లె వెలుగు :** భారతాలు పున్నమి సందరరేగా నంద్యాల జిల్లా నందికొట్కూర్ నియోజవర్గం కొత్తపల్లె మండలం కొత్తపల్లె గ్రామంలో జమ్ము లమ్మ దేవాలయంలో భారతాలు పున్నమి సందరరేగా కొత్తపల్లె గ్రామ ప్రజలు, వీరాపురం గ్రామ ప్రజలు, బావాపురం గ్రామ ప్రజలు, కురుకుంద గ్రామ ప్రజలు, వడ్ల రామాపురం గ్రామం ప్రజలు, ఈ ఐదు గ్రామాల ప్రజలు అందరూ కలిసి అందరికీ కొత్తపల్లె గ్రామ నివాసి అయిన కీర్తిశేషులు శ్రీ పల్లా నాగరాజు అయ్య కుటుంబ వారసులు గత కాలం నుంచి శ్రీ జమ్ములమ్మ దేవాలయములు అమ్మవారికి ఒడి బియ్యం కార్యక్రమము కుంకుమార్చన పూల అలంకరణ ఈ కార్యక్ర మంలో ఈ 5 గ్రామాల ప్రజలు అందరికీ కొలిచిన వారికి కొంగు బంగారంగా అమ్మవారికి కాయ కర్పూరం నైవేద్యం సమర్పించి తమ మొక్కులు తీర్చుకుంటారు. అనంత౼రం కీర్తిశేషులు శ్రీ పల్లా. పడగల అయ్యగారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున 5 గ్రామాల ప్రజలు హాజరు అయ్యి కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు యూత్ సభ్యులు అందరూ కలిసి జయప్రదం చేయాలని కోరుకుంటున్నారు.

## మల్కాజ్గిరిలో దారుణం వైద్యం కోసం వెలితే..బంగారు గొలుసు మాయం..

**మల్కాజ్గిరి పల్లె వెలుగు ఫిబ్రవరి 12:** మల్కాజ్గిరి జిల్లా ఆస్పతిలో లక్ష రూపాయలు విలువచేసే తులం బంగారం దొంగిలించిన జీయంఆర్ కాంట్రాక్టర్ ఉద్యోగి,సుద్దాల ఉష మల్కాజ్గిరి వాణి నగర్లో నివాసం ఉంటుంది.గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధపడుతుంది.అయితే స్థానిక గోవర్నమెంట్ హాస్పిటల్లో చికిత్స నిమిత్తం ఆదివారం ఉదయం హాస్పిటల్లో అడ్మిట్ అయింది,నిన్న రాత్రి అంటే ఒంటిగంట సమయంలో నిద్రించిన ఉష బుధవారం ఉదయం ఆరుగంటలకు లేచి చూసే సరికి కనిపించని బంగారు గొలుసు,మధ్య రాత్రి జీయంఆర్ శానిటేషన్ డిపార్ట్మెంట్ ఉద్యోగి దాదాపు రెండుగంలా సమయంలో వచ్చి బంగారు గొలుసు అపహరించారు,ఆ యొక్క మహిళా ఉదయం లేచేసరికి గొలుసు కనిపించక పోయేసరికి హాస్పిటల్ జీయంఆర్ కాంట్రాక్టర్ రవితేజ మరియు హాస్పిటల్ సుపరిడెంట్ సునీత దురుసుగా ప్రవర్తించి ఎవరికి చేపిన మమల్ని ఏంచేయలేరు అని దురాషేలాడారు,బాధిత కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ మల్కాజ్గిరి స్టేషన్లో డి ఐ శ్రీశైలం స్టేషన్ ఆఫీసర్ సత్యనారాయణ సానుకూలంగా స్పందించి బాధిత కుటుంబనికి న్యాయం జరిగేలా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## న్యూక్లియస్ అకాడమీ జేఈఈ ఫలితాలలో విజయభేరీ

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 12. పల్లె వెలుగు:** జేఈఈ ఫలితాల సందరరేగా ఉత్తమ జేఈఈ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఎస్ మురళీధర్ రెడ్డి అభినందించారు. వారు మాట్లాడుతూ..

ఉత్తమ విద్య కోసం ఇక నుండి విద్యార్థుల తల్లిదండ్రులు వ్యయప్రయాసల కోర్చి దూర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం లేదని నంద్యాల న్యూక్లియస్ అకాడమీ ద్వారా సీనియర్ నీట్ / జేఈఈ ఫ్యాకల్టీ ని ఏర్పాటు చేసి ఉత్తమ శిక్షణను అందజేస్తున్నారు కనుక విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కళాశాల డైరెక్టర్ ఎన్ వి వాసుదేవ రెడ్డి మాట్లాడతూ ప్రతి సంవత్సరం అత్యుత్తమ జాతీయ స్థాయి ర్యాంకులను సాధించడం న్యూక్లియస్ కు సంప్రదాయం గా మారిందని, భవిష్యత్తు లో న్యూక్లియస్ మరింత ఎక్కువ మంది ఐఐటియన్లను నంద్యాల నుండి తయారు చేస్తుందని తెలిపారు. కళాశాల సలహాదారులు ఎమ్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులు దూరప్రాంతాలలో ఉన్న విద్యాసంస్థలలో అధిక ఫీజులు చెల్లించి చేరుతున్నారని, మన ప్రాంతంలో మిగిలిన కొద్దిమంది విద్యార్థులతోనే ఆశ్చర్య పోయే అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నామని , తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఈఈ అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ జంబులా పరమేశ్వరి దేవి దేవస్థానం లో జరిగిన బోనాల పండుగ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 12. పల్లె వెలుగు :** నంద్యాల స్థానిక బైటిపేట శ్రీ జంబులా పరమేశ్వరి దేవి దేవస్థానం (జంబులమ్మ) నందు జరిగిన బోనాల పండుగ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు . ఈ సందరరేగా ఎన్ఎండి ఫయాజ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ బోనాలు పండుగ జరగడం చాలా సంతోషంగా ఉందని నంద్యాల నలుమూలల నుంచి ప్రజల భక్తిశ్రద్ధలతో బోనాలు తీసుకొని వచ్చి అమ్మవారికి సమర్పించారని తెలిపారు . ఇంత ఆహ్లాదకరంగా బోనాల పండుగ జరగడం చాలా సంతోషంగా ఉందని నంద్యాల ప్రజలను అమ్మవారు ఆశీర్వదించాలని ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు , అశోక్ , కాంట్రాక్టర్ రవి , కామిని మల్లికార్జున , కొమ్ము హరి , కిరణ్ , కాజా తదితరులు పాల్గొన్నారు.



## ఎన్డీఏ కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి ఆలపాటి రాజా అఖండ విజయానికి అందరూ సమన్వయంతో పని చేయాలి.

**- ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**



**విజయవాడ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి, 12.పల్లె వెలుగు** ఉమ్మడి క ృషా?-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకొని, అందరు సమన్వయంతో పనిచేసి ఎన్డీఏ కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ రాజా అఖండ విజయం చేకూర్చాలని ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. విజయవాడలో సుజన వెన్యూ కన్వెన్షన్ హాల్లో బుధవారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల గురించి ఉమ్మడి క ృషా?జిల్లా ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులుకేశినేని శివనాథ్ చిన్ని శాసనమండలి సభ్యులు పరుచూరి అశోక్ బాబు ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురాం ఎన్నికల పరిశీలకురాలు, ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవి ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులుసామినేని ఉదయభాను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా ఉమ్మడి క ృషా?జిల్లా సహచర ఎమ్మెల్యేలతో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట క ృష?ప్రసాద్ కూడా పాల్గొన్నారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే వసంత క ృష?ప్రసాద్ మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో 13,510 పట్టభద్రులు ఓటు నమోదు చేసుకున్నారని వెల్లడించారు. ఇప్పటికే మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా సమావేశాలు నిర్వహించామని పేర్కొన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కుటుంబ సభ్యులు డోర్ టు డోర్ తిరుగుతూ పట్టభద్రులను నేరుగా కలుస్తూ ఆలపాటి రాజాకి తొలి ప్రాధాన్యత ఓటును 1 అంకెపై వేసి గెలిపించాలని కోరుతూ విస్త ృతంగా ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల పరిశీలకురాలు, ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవి కూడా ఇప్పటికైనా నియోజకవర్గంలో విస్త ృతంగా పర్యటించారని వెల్లడించారు. సోషల్ మీడియాతో పాటు, అన్ని విధాలుగా ప్రచారాన్ని ముమ్మరం చేశామన్నారు. తను కూడా ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి పట్టభద్రులతో నేరుగా మాట్లాడి ఆలపాటి రాజా విజయానికి క ృషి చేస్తున్నానన్నారు. ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగా ప్రతి 30 మంది పట్టభద్రులకు ఒక పరిశీలకుడిని నియమించామన్నారు. ఓటు నమోదు చేయించటం ఎంత ముఖ్యమో, ఆ ఓటర్ పోలింగ్ బూత్ కి వెళ్లి ఓటు వేసే విధంగా కూడా చూడటం కూడా అంతకంటే ముఖ్యమన్నారు. సార్వత్రిక ఎన్నికలకు, ఎమ్మెల్సీ ఎన్నికలకు వ్యత్యాసం వుంటుందన్నారు. ఓటర్లకు తొలి ప్రాధాన్యత ఓటు వేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద ఎత్తున అసంఘటిత రంగ కార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్ నందు నమోదు చేయాలి

**కార్మిక బోర్డు సభ్యత్వంను వేగవంతం చేయాలి...**

**పట్టణ, గ్రామ ప్రాంతాలలో నిర్మాణాలకు వసూలు చేసిన ఒక శాతం వసూలు వివరాలను తెలియజేయాలి...**

**జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనను అత్యంత పకడ్బందీగా అమలు చేయాలి...**

**బాల కార్మికులను గుర్తిస్తే సంబంధిత యాజమాన్యంపై తీవ్ర చర్యలు ఉంటా ఉంటాయని హెచ్చరిక...**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**



భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 12 పల్లె వెలుగు జిల్లాలోని అసంఘటిత రంగ కార్మికుల ప్రయోజనాలు కాపాడేందుకు పెద్ద ఎత్తున ఈ-శ్రమ్ పోర్టల్ నందు కార్మికులను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఈ-శ్రమ్ పోర్టల్ లో కార్మికుల నమోదు, కార్మిక బోర్డు సభ్యత్వం నమోదు, భవన నిర్మాణాలపై ఒక శాతం సెస్ వివరాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అంశాలపై గూగుల్ మీట్ ద్వారా కార్మిక శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీడీవోలతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్ నందు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. పథకం ముఖ్య ఉద్దేశ్యము, ప్రయోజనాలను ప్రతి కార్మికుడికి వివరించాలని సూచించారు. అపత్కాల సమయంలో వలస కార్మికులు మరియు అసంఘటిత రంగ కార్మికుల ఇబ్బందులు, కష్టాలను పరిగణలోకి అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించే ఉద్దేశ్యంతో ఈ-శ్రమ్ పోర్టల్ ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 4.5 లక్షల మంది కార్మికులు నమోదు చేసుకున్నారని, మార్చి 31 నాటికి మరో ఐదు లక్షల కార్మికుల నమోదుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. 16–59 సంవత్సరముల మధ్య వయస్సున్నవారు ఈ పథకములో నమోదుకు అర్హులన్నారు. అసంఘటిత రంగ కార్మికులు, ఈఎస్ఐ %% ఈపీఎఫ్ సభ్యత్వం లేనివారు, ఆదాయపు పన్ను పరిధిలోనికి రానివారు అర్హులని తెలిపారు. ఈ%--%శ్రమ్ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ కొరకు ఎటువంటి రుసుము చెల్లించక్కర్లేదని, ఉచితంగా పేర్లు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. సమీప కామన్ సర్వీస్ సెంటర్లు, పోస్ట్ ఆఫీసులు, గ్రామ వార్డు సచివాలయములలో నమోదు చేసుకోవచ్చునన్నారు. వెబ్ సైట్ నందు సొంతంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అన్నారు. ఈ పథకంలో నమోదుకు ఆధార్ కార్డు నకలు, బ్యాంకు ఎకౌంట్ నెంబరు, ఆధార్ కార్డ్ కు లింక్ అయిన సెల్ ఫోన్ నెంబరు అందచేయాల్సి వుండన్నారు. ఈ-శ్రమ్ నందు నమోదు కాబడిన అసంఘటిత రంగ కార్మికులకు ప్రమాదవశాత్తు మరణం లేదా ప్రమాదవశాత్తు అంగవైకల్యం సంభవించినచో ప్రభుత్వం వారిచే పరిహారం అందజేయ బడుతుందన్నారు. నమోదు అయిన కార్మికులకు ఉచిత 12 అంకెలు గల యూఏఎన్ గుర్తింపు కార్డు జారీచేయడం జరుగుతుందన్నారు. వృత్తి నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశములు పొందవచ్చునన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల పనివారు, చిన్న సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, ఉద్యానవనాల పనివారు, నర్సరీలు, పాడి పరిశ్రమ, ఉమ్మడి వ్యవసాయదారులు, మత్స్యకారులు, భవన మరియు దాని అనుబంధ రంగాలలో పనిచేసేవారు, తాపీ, తవ్వకం, రాళ్ళు కొట్టేవని, సెంట్రింగ్, రాడ్ బెండింగ్, ప్లంబింగ్, శానిటరీ, పెయింటర్, టైల్స్, ఎలక్ట్రిషియన్, వెల్డింగ్, ఇటుక సున్నం, బట్టీలు, రిగ్గర్లు, కాంక్రీట్ మిక్సర్, బావులు తవ్వడం/పూడిక తదితరులు, అస్సాంబ్లీ–టైలరింగ్, ఎంబ్రాయిడరీ, డ్రెస్ మేకర్స్, ఆటో మొబైల్ %% రవాణా రంగం– డ్రైవర్లు, హెల్పర్లు, చేతి వృత్తుల పరివారం, చేనేత, కమ్మరి, స్వర్ణకారులు, కుమ్మరి, క్షవర వృత్తి, బ్యూటీ పార్లర్ లో పనిచేసేవారు, చర్మకారులు, రజకులు, స్వయం ఉపాధి– వీధి వ్యాపారులు, తోపుడు బండి వ్యాపారస్తులు, ఇంటి వద్దనే వస్తువుల తయారీ, చిరువ్యాపారులు, కల్లుగీత, కళాకారులు, రిక్షా కార్మికులు, బీడీ కార్మికులు, చెత్త ఏరేవారు, సేవా రంగం పనివారు – ఇళ్ళల్లో పనిచేసే పాచి పనివారు, కొరియర్ బాయ్స్, ఇంటి వద్ద రోగులకు సేవలు అందించేవారు, కమీషన్ మీద వస్తువులు సరఫరా చేసేవారు నమోదుకు అర్హులు అన్నారు. అలాగే ఎన్ఆర్ఈజీఎస్ వర్కర్లు, ఆసొంతంగాశావర్కర్లు, ఎస్ హెచ్ జి స్వయం సహాయ సంఘాలు, అంగన్వాడీలు, మిడ్ డే మీల్ వర్కర్లు, విద్యా వాలంటీర్లు, గ్రామ/వార్డు వాలంటీర్లు, హమాలీలు–లోడింగ్, అన్లోడింగ్, దుకాణాలు, సంస్థలలో పనిచేసేవారు, ఆహార పరిశ్రమ–బేకరి పాలు ఉత్పత్తులు, ఫాస్ట్ ఫుడ్ తయారీదారులు, వలసన కార్మికులు కూడా నమోదుకు అర్హులేనన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2 లక్షలు, పూర్తిగా రెండు కళ్ళు చూపు కోల్పోయిన లేదా పూర్తిగా రెండు కాళ్ళు కాని రెండు చేతులు కాని కోల్పోయిన లేదా ఒక చెయ్యి, ఒక కాలు పూర్తిగా కోల్పోయిన లేదా ఒక కంటి చూపుతో పాటు, ఒక కాలు గాని, ఒక చెయ్యి గాని కోల్పోయినట్లయితే రూ.2 లక్షలు, ఒక కంటి చూపు పూర్తిగా కోల్పోయిన లేదా ఏదో ఒక చెయ్యి గాని, కాలు గాని పూర్తిగా కోల్పోయినట్లయితే రూ. ఒక లక్ష పరిహారంను ఈ-శ్రమ్ పోర్టల్ నందు నమోదు చేసుకున్న కార్మికులకు మాత్రమే అందజేయడం జరుగుతుంది అన్నారు. ఈ అవకాశాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకొని వారి కుటుంబాలకు ఆసరాగా నిలవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్మికుల సంక్షేమం కొరకులి వినియోగించేందుకు భవన నిర్మాణదారుల నుండి వసూలు చేసిన ఒక శాతం సెస్ వివరాలను అందజేయాలని సంబంధిత మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో నందు అర్హులైన ప్రతి ఒక్క కార్మికుడు తప్పక నమోదు చేసుకోవాలన్నారు. దీనికి ఐదు సంవత్సరాల కాలంకు రూ.110/– లు రిజిస్ట్రేషన్ ఫీజును చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఐదు సంవత్సరాల అనంతరం రెన్యువల్ కు రూ.60/– లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. చంద్రన్న బీమా పథకం కింద ప్రమాదవశాత్తు మరణానికి రూ.5 లక్షలు, సాధారణ మరణానికి రూ.60 వేలు, మట్టి ఖర్చులకు రూ.20 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్రసూతి సహాయం, హాస్పిటల్ సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పకడ్బందీగా కృషి చేయాలి. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. జనవరి 10 నుండి మార్చి 31 వరకు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పాన్ ఇండియా క్యాంపెయిన్ 2.0 నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. 12 శాఖల ఆధ్వర్యంలో కమిటీని నియమించడం జరిగిందని, ప్రణాళికాబద్ధంగా అన్ని ప్రదేశాల్లో దాడులను ముమ్మరం చేసి, పట్టుబడితే నిబంధనల మేరకు ఫైన్, శిక్షలను తప్పక అమలు చేయాలన్నారు. మండలాల్లో బాల కార్మికులు పట్టుబడితే సంబంధిత మండల అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మికశాఖ అధికారి డా.ఆకన లక్ష్మి, డీఆర్డిఏ పీడి యం.యస్. యస్.వేణుగోపాల్, డియల్డిఓ వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డా.కె.సి.హెచ్ అప్పారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి బి.అరుణశ్రీ, గృహ నిర్మాణ శాఖ పిడి వై.హరి హరినాథ్, ఐసిడియస్ అధికారి బి.సుజాత రాణి, జిల్లా ఇన్చార్జి వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బి.భానునాయక్, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి బి.రాజు, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్.రాజేష్, సియస్ సి జిల్లా కో–ఆర్డినేటరు ఇ.హేమశేఖర్, ఏపిడి టి.మురళీకృష్ణ, నీటిపారుదల శాఖ డిఇ సి.హెచ్. సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.






# రైతు విశిష్ట సంఖ్య నమోదు

**-సొంత భూమి కలిగిన ప్రతి రైతుకు తప్పనిసరి**

**-మినుము లో వచ్చే తెగులు నివారణ**

**-మండల వ్యవసాయ అధికారి కె.మహేష్**

కొత్తపల్లి : పల్లె వెలుగు మండలంలోని నందికుంట గ్రామం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమన్ని మండల వ్యవసాయ అధికారి కె .మహేష్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు

**ఈ సందర్భంగా మాట్లాడుతూ**

**రైతు విశిష్ట సంఖ్య నమోదు** సొంత భూమి కలిగిన ప్రతి ఒక్క రైతు ఆ గ్రామ పరిధిలో గల రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేయించుకోవాలని, లేనిచో ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలు, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ,మరియు పంట నష్టపరిహారాన్ని పొందలేరు.ఈ ఫార్మర్ రిజిస్ట్రీ కొరకు రైతులు

1. ఆధార్ కార్డు
2. పొలం పాసు పుస్తకం
3. ఆధార్కు లింకు చేయబడినటువంటి ఫోను

వీటిని తీసుకొని రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించవలెను. మినుములో పల్లాకు తెగులు యాజమాన్య పద్ధతులు గురించితెలియజేశారు. అలాగే మినుములో వచ్చే తెగులు గురించి వాటి యొక్క యాజమాన్య పద్ధతులను వివరించడం జరిగింది. తొలిదశలో ఈ వైరస్ తెగులు ఆశించినట్లయితే పైరు గిడసబారిపోయి, పూత పూయక, ఎండిపోతుంది. పైరులో 40–45 రోజుల తరువాత ఆశించినట్లయితే కాయలు పసుపుబారి వంకరలు తిరిగిపోతాయి. ఈ వైరస్ తెల్లదోమ ద్వారా మాత్రమే వ్యాప్తి చెందుతుందని, పొలంలో తెగులు సోకిన మొక్కలను గమనించిన వెంటనే పీకి నాశనం చేయాలి. పొలంలో అక్కడక్కడా జిగురు పూసిన పసుపు రంగు రేకులు / అట్టలు పట్టలను తెల్లదోమ / ఉంచినట్లయితే ఉనికిని మరియు ఉద్ధృతిని అంచనా వేసుకోవచ్చు. కాని పల్లాకు తెగులు వ్యాప్తికి ఒకటి లేక రెండు తెల్లదోమలు ఉన్నా సరిపోతుంది. తెల్లదోమ కనిపించిన వెంటనే పురుగు మందులు పిచికారీ చేసినట్లయితే పల్లాకు తెగులు బారి నుండి పంటను రక్షించుకొనవచ్చు. విత్తిన 15 లేక 20 రోజులకు ఒకసారి వేపనూనె 5 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి లేక 5 శాతం వేప గింజల కషాయం కలిపి పిచికారీ చేసినట్లయితే పంటను తెల్లదోమ ఆశించకుండా కాపాడుకోవచ్చు. అంతేకాక అప్పటికే పంటలో ఉన్న తెల్లదోమ గుడ్లను మరియు పిల్ల పురుగులను కూడా నాశనం చేసినట్లు అవుతుంది.అంతరవాహిక తెల్లదోమ నివారణకు కీటకనాశినులైన ఎసిఫేట్ 1.0 గ్రా. లేక ప్రొఫెనోఫాస్ 1.5 మి.లీ లేక ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. లేక థయోమిథాక్సామ్ 0.2 గ్రా. ఏదేని ఒకదానికి ఒక లీటరు నీటికి కలిపి తెల్లదోమ ఉధృతిని బట్టి మందును మార్చి మార్చి 10–15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలని సమావేశంలో సూచించడం జరిగింది. భూసార పరీక్షలు వేసవికాలం సమీపిస్తున్నందున పొలాలలో పంట పూర్తి చేసుకున్న రైతులు లోతు దుక్కులు చేసుకొని భూసార పరీక్షలు చేయించుకోవలెను. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వి. శివకృష్ణ నాయక్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

# ఫార్మర్ రిజిస్టర్ ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

వీరవాసరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి12పల్లె వెలుగు రైతుల సంక్షేమానికి ప్రవేశపెట్టిన "రైతు రిజిస్ట్రీ" ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు బుధవారం వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామంలో రైతు సేవ కేంద్రంను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను పరిశీలించారు. జవ్వాది విష్ణుమూర్తి, జవ్వాది నాగవేణి, అను ఇద్దరు రైతులకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి చేతులమీదుగా స్వయంగా రిజిస్ట్రేషన్ చేసి గుర్తింపు నెంబరును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సంక్షేమ పథకాలు వర్తింప చేసేందుకు ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రతి ఒక్క రైతు సద్వినియోగం







చేసుకోవాలన్నారు. భూమి కలిగిన రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసి ప్రతి రైతుకు 11 అంకెలతో కూడిన విశిష్ట సంఖ్యను మంజూరు చేయటం జరుగుతుందన్నారు. ఆధార్ నెంబర్ లింక్ అయిన మొబైల్ నెంబరు, పట్టాదారు పాసుపుస్తకం తీసుకొని దగ్గరలోని రైతు సేవా కేంద్రానికి వెళ్లే అన్లైన్లో వివరాలను నమోదు చేసి ఆధార్ కార్డు తరహాలో 11 అంకెల విశిష్ట సంఖ్యను కేటాయించడం జరుగుతుందన్నారు. దీని ఆధారంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అమలు చేసే పంటల భీమా, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ పరికరాలపై రాయితీ, పంట నష్టపరిహారం, తదితర పథకాలను రైతులు సులువుగా పొందవచ్చు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ప్రయోజనాలు కొరకు ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ విధానమును రైతులు సద్వినియోగ చేసుకొని లబ్ది పొందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. అనంతరం ఈ–పంట నమోదు చేసిన వాటిలో కొన్ని సర్వే నెంబర్లను క్షేత్రస్థాయిలో జిల్లా జాయింట్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. గ్రామంలో త్వరితగతిన రీ సర్వే పూర్తి చేయండి అధికారులను ఆదేశించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మత్స్య పూరి గ్రామంలో రీ సర్వే సమస్యలు ఎక్కువగా ఉండటం గుర్తించడం జరిగిందన్నారు. త్వరితగతిన రీసర్వే పూర్తి చేయాలని అన్నారు, రీ సర్వేలో విధి విధానాలను, సూచనలు, సలహాలను సూచించారు. ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి రెండు వారాలలో గ్రామంలో రీ సర్వే సమస్యలను పరిష్కారం చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు సిహెచ్ శ్రీనివాస్, తాహసిల్దార్ రామాంజనేయులు, మండల వ్యవసాయ అధికారి బిన్నీ బాబు, గ్రామ సర్పంచ్ కె .శాంతి ప్రియ, రెవిన్యూ వ్యవసాయ శాఖ, రైతు సేవా కేంద్రం సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పది ఉన్నత విద్యకు తొలిమెట్టు..

**పకడబందిగా పరీక్షల ప్రణాళిక**

**ఎం ఈ ఓ-1 చిన్న మద్దిలేటి**



జూపాడుబంగ్లా ఫిబ్రవరి 12 పల్లె వెలుగు విద్యార్థి దశలో పదవ తరగతి ఉన్నత విద్యకు తొలిమెట్టుగా ఉందని జూపాడుబంగ్లా ఎంఈఓ 1 చిన్న మదిలేటి తెలిపారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యత ప్రమాణాల బోధన సాగుతుందన్నారు. పదవ తరగతి విద్యార్థులు ఏడు పేపర్ల పరీక్షలు రాయనున్నారు. మార్చి 17 నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయన్నారు. ఇప్పటి నుంచే పాఠశాలలో సమయపాలనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పదవ తరగతి విద్యార్థులకు ప్రణాళికతో విద్యార్థుల ప్రతిభను మెరుగుపరిచి మంచి మార్కులతో ఉత్తీర్ణులను చేయొచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రణాళిక అమలు తదితర విషయాలను ఎంఈఓ నంది పత్రికతో ముచ్చటించారు.

**ప్రశ్న:** మండలంలో ఎన్ని పాఠశాలల నుంచి ఎంతమంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు?

**జవాబు:** మండలంలో 8 ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుంచి మొత్తం446 మంది పదవ తరగతి విద్యార్థులు ఏడాది పరీక్షలు రాయనున్నారు.

**ప్రశ్న:** ఉత్తమ ఫలితాల సాధనకు మీరు తీసుకున్న చర్యలు?

జవాబు: ప్రతి పాఠశాలలో ఉదయం ,సాయంత్రం సమయాల్లో అదనంగా గంట చొప్పున నిపుణులైన ఉపాధ్యాయులతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాము.

**ప్రశ్న:** పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను ఏ విధంగా సన్నద్ధం చేస్తున్నారు?

జవాబు: ప్రతి విద్యార్థిని విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులను నియమించి ప్రత్యేక రివిజన్ క్లాసులో నిర్వహిస్తున్నాము.

**ప్రశ్న:** పదో తరగతి పరీక్ష ఫలితాల్లో గత ఏడాది ఎంత శాతం ఉత్తీర్ణత సాధించారు?

జవాబు: గత సంవత్సరం 86 మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి చేస్తున్నాము.

ప్రశ్న: పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా?

**జవాబు:** ఉదయం సాయంత్రం రివిజన్ చేయడం, వెనకబడిన పిల్లలకు ప్రత్యేక మెటీరియల్తో తర్ఫీదు ఇస్తున్నాం.

**ప్రశ్న:** ఉచిత స్టడీ మెటీరియల్, మోడల్ టెస్ట్ పేపర్స్ విద్యార్థులకు అందించారా?

**జవాబు:** ప్రతి విద్యార్థికి అందించడ మైనది.

**ప్రశ్న:** విద్యలో వెనుకబడిన విద్యార్థులపై తీసుకుంటున్న చర్యలు?

**జవాబు:** వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. ప్రత్యేకంగా మెటీరియల్ తయారుచేసి ఇవ్వడం జరిగింది. వారికి అవగాహన కల్పించాము . వెనుకబడిన విద్యార్థులను పదేపదే చదివించడం, పదోవ తరగతి విద్యార్థులకు పేరెంట్స్ మీటింగ్ కూడా ఏర్పాటు చేశాము. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు ఫోన్ చేసి పిల్లలు చదువుతున్నారా. లేదా ఎలా చదువుతున్నారు . ఆయా పాఠశాల ఉపాధ్యాయులు తెలుసుకుంటున్నారు . ఏమైనా సందేహాలు ఉంటే ఫోన్ సందేహాలు నివృత్తి చేయడం జరుగుతుంది.

**ప్రశ్న:** పరీక్షల షెడ్యూల్ ఎలా రూపొందించారు?

**జవాబు:** విద్యార్థులను నిర్దేశించిన కాలమాన ప్రకారం కంటే ముందే పిలిపించుకొని చదివించి ఆ తర్వాత టైం ప్రకారం పక డ్బందీగా పరీక్షలు నిర్వహిస్తాము. సంవత్సరంముంతా కష్టపడిన శ్రమ వృధా కాకుండా ఉండాలంటే రెండు నెలల కాలాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఒత్తిడి భయం దరి చేరనియకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకెళితే మంచి మార్కులు సాధించవచ్చు.

**ప్రశ్న:** సెలవుల్లో మధ్యాహ్న భోజనం ఎంతమంది విద్యార్థులకు ఉపయుక్తం?

**జవాబు:** సెలవు దినాల్లో ప్రత్యేక తరగతులకు ఫిబ్రవరి 2 నుంచి మార్చి 17వ పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యే వరకు మొత్తం 11 సెలవు దినాలో వచ్చాయి . అవి కాకుండా రెండో శనివారాలు మూడు ఫిబ్రవరి 26 మహాశివరాత్రి మార్చి 14వ తేదీన హోలీ పర్వదినాలు వచ్చాయి. ఈ రోజుల్లోనూ విద్యార్థులకు ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అందిస్తుంది.పది ఉన్నత విద్యకు తొలిమెట్టు.

# మీ ప్రథమ ప్రాధాన్యత ఓటును విద్యావేత్త, అనుభవజ్ఞులైన రాజేంద్రప్రసాద్ కి వేసి, రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేయండి.అబ్బర్వర్ ఎమ్, రాజశేఖర్..

**మేధావులను చట్ట సభల్లో కి పంపడం ద్వారా రాష్ట్రాభివృద్ధి.**



నూజివీడు: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 12 పల్లె వెలుగు రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి ఆదేశాలతో నూజివీడు నియోజకవర్గ అబ్జర్వర్ మల్లెల రాజశేఖర్ బుధవారం పలు ప్రవేట్ విద్యా సంస్థలు పర్యటించారు ఈ నెల 27 వ తేదీన జరిగే గ్రాడ్యుట్ ఎన్నికల ప్రక్రియ పై అవగాహన మరియు ఓటు హక్కు వినియోగం పై జనసేన, తెలుగుదేశం,బి, జె, పి. కూటమి నాయకులు మరియు నూజివీడు మున్సిపల్ కౌన్సిలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం నూజివీడు పట్టణంలో గల సాయిప్రతీక, నారాయణ, గౌతమి, పాఠశాల లో ఉద్యోగులుతో సమీక్షా సమావేశం నిర్వహించిన మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా?, గుంటూరు జిల్లాల గ్రాడ్యుట్ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బి.జె. పి, కూటమి బలపర్చిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మీ ప్రథమ ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ వంటి మేధావులను చట్ట సభల్లోకి పంపడం ద్వారా రాష్ట్రం అభివృద్ధి బాటలో కొత్త పుంతలు తొక్కుతుందన్నారు, రాజేంద్రప్రసాద్ కు రాజకీయ అనుభవం, మరియు విద్యావేత్త, విద్యా ప్రధాత చట్ట సభల్లో అనుభవం కలిగిన అభ్యర్థిని ఎన్నుకోవడం ద్వారా రాష్ట్రం , జిల్లా,మరియు నూజివీడు నియోజకవర్గం అభివృద్ధి బాటలో ప్రయనిస్తుందన్నారు,కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో ప్రముఖ బహుళ జాతి సంస్థలు లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టారని తద్వారా లక్షల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పడ్డాయన్నారు, రాష్ట్రంలో బహుళ జాతి సంస్థల రాకతో రాష్ట్రం ఆర్థికాభివృద్ధి చెందిందన్నారు, రాష్ట్రంలో అనుభవజ్ఞులు ,నిరంతర శ్రామికులైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వం లో ప్రపంచ దిగ్గజ సంస్థలు, గూగుల్, రిలియన్స్ ,మిట్టల్, వంటి సంస్థలు రాష్ట్రంలో రూ,5 లక్షల కోట్లు పెట్టు బడి పెట్టాయని తద్వారా రాష్ట్రం ఆర్థికాభివృద్ధి చెందిందన్నారు, రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, యువత ఉద్యోగ అవకాశాలు పొందాలంటే రాజేంద్రప్రసాద్ వంటి మేధావులను చట్ట సభలకు పంపాలన్నారు,అలాంటి మేధావులకు మీ యొక్క ప్రథమ ప్రాధాన్యత ఓటుని ఆలపాటి రాజేంద్రప్రసాద్కి ప్రాధాన్యత 1 వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి రాష్ట్ర అభివృద్ధి సంక్షేమానికి బాటలు వేయాలని అన్నారు,రాష్ట్రం ఎంతో అభివృద్ధి ప్రగతి బాటలో ప్రయాణిస్తున్న తరుణంలో చట్ట సభల్లోకి మేధావులను పంపాలని, అలాంటి భాధ్యత మనందరి పై ఉందన్నారు, కళాశాల ఉపాధ్యాయులు, కూటమి నాయకులందరూ కలిసి కూటమి ఉమ్మడి అభ్యర్థి అయిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు తమ ఓటును రాజేంద్రప్రసాద్ గారికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు 1 పై వేయడమే కాక అనేక మంది గ్రాడ్యుట్స్ తో ఓట్లు వేయించి రాజేంద్రప్రసాద్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ గెంజపల్లి రమేష్, అబ్జర్వర్ మల్లెల రాజశేఖర్, జనసేన, నాయకులు, తెలుగుదేశం నాయకులు పి, సాంబశివరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ పి,సత్యనారాయణ, ఫ్లోర్ లీడర్,దుర్గాప్రసాద్,పి, సాంబశివరావు, జి, రమేష్,మున్సి, కౌన్సిలర్లు,కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేద్దాం

## పిలుపు ఇచ్చిన ఎమ్మెల్యే సత్యానందరావు

**కొత్తపేట చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 12 పల్లె వెలుగు** ఎన్డీయే కూటమి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఎన్డీయే కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పట్టభద్రులను కోరారు.కొత్తపేట గ్రామంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందరర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ పేరాబత్తుల రాజశేఖర్ కు అవకాశం ఇవ్వడం ద్వారా పట్టభద్రుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని తెలిపారు.నిరుద్యోగుల కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు.పట్టభద్రుల తరుపున శాసన మండలిలో తన గళం వినిపించే పేరాబత్తుల రాజశేఖర్ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రుల ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు.కొత్తపేట నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన విధంగానే ఎమ్మెల్సీ ఫలితాలలో అత్యధిక మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.కొత్తపేట నియోజకవర్గంలో భారీ మెజారిటీని అందించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు బహుమతిగా ఇవ్వాలని ఎమ్మెల్యే సత్యానందరావు కూటమి శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్,బూసి భాస్కరరావు,బీర ఇస్సాక్,వాసంశెట్టి



సత్యనారాయణ,ముద్రగడ ఫణి,కూడుపూడి శ్రీను,అనాలా మనోజ్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రంగ రంగ వైభవంగా సాగిన శ్రీ శ్రీ శ్రీ దుగ్గిరాల బాలరావమ్మ తిరునాళ్ళు







**ఆగిరిపల్లి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 12 పల్లె వెలుగు** ఆగిరపల్లి మండలం తోటపల్లి గ్రామంలో వెంచివున్న దుగ్గిరాల బాలరావమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు, సమర్పించిన మంత్రి కొలుసు పార్థసారధి అమ్మవారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి పార్ధసారధి తెలిపారు ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో వేంచి ఉన్న దుగ్గిరాల బాల రావమ్మ తల్లి తిరునాళ్ళు సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మొదటిగా తోటపల్లి గ్రామ పెద్దలు భక్తులు చిన్నారులు భాజా భజంత్రీలు, మేల,తాలాలతో మంత్రిఘన స్వాగతం పలికారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు,భక్తులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ అమ్మవారి దయతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి, పాడి పంటలతో ప్రజలంతా సంతోషంగా జీవించాలని మంత్రి పేర్కొన్నారు.అమ్మ వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు

అమ్మ వారి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా అష్టైస్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మ వారిని ప్రార్ధించానన్నారు....వచ్చే ఏడాది అమ్మవారి సన్నిధి మరింత అభివృద్ధి చేస్తామన్నారు...త్వరలో రూ,2 కోట్ల తో శోభనాచల దేవాలయానికి నిర్మించే ఘాట్ రోడ్డు ప్రారంభిస్తామన్నారు... అమ్మ వారి సన్నిధిని సకల సదుపాయాలు, సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామన్నారులి ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..





# బాల్యవివాహా లు చట్టరీత్యా నేరం-ఎస్సై







**పాములపాడు ఫిబ్రవరి 12 పల్లె వెలుగు** :-పాములపాడు మండలంలోని, పాములపాడు లోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో, జూటూరు ఎంపీపీ పాఠశాలలో జిల్లా ఎస్పీ- అధిరాజ్ సింగ్ రాణా, ఆత్మకూరు డి.ఎస్.పి- ఆర్.రామంజి నాయక్ ల ఆదేశాల మేరకు ఎస్సై- కే.సురేష్ బాబు ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిరోధక చట్టం, బాలికలకు, మహిళలకు ప్రమాదంలో ఉన్నప్పుడు పోలీసుల రక్షణ కల్పించే పి ఓ సిఎస్ఓ యాక్ట్, మహిళల రక్షణ-డయల్ యువర్ 100,112,1098,1930 ల గురించి బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది. సందరర్భంగా ఎస్సై- కె.సురేష్ బాబు మాట్లాడుతూ ఎవరైనా బలవంతంగా బాల్యవివాహాలు చేస్తే, ఇది చట్టరిత్యా నేరమని, ఇందులో ఎవరెవరికి ప్రమేయం ఉంటే వారందరూ కూడా శిక్ష అనుభవించక తప్పదని అన్నారు. మీకు మీ తల్లిదండ్రులు గాని, ఇతరులు గాని బలవంతంగా బాల్యవిహాలు చేస్తే మాకు గాని, షీ టీం సభ్యులకు గానీ, ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ కు గానీ తెలియజేయాలని, లేదా మేము ఇచ్చిన పోలీస్ కాల్ సెంటర్ కు కూడా ఫోన్ చేసి తెలియజేయవచ్చు అన్నారు. బాలికలకు పెళ్లి వయసు 18 సంవత్సరాల అని, అబ్బాయిలకు 21 సంవత్సరాలు పూర్తి అయితేనే పెళ్లికి అర్హులవుతారు అన్నారు. ఏదేని సమస్య ఉన్న సంబంధిత అధికారులకు సమస్యను తెలియజేసి పరిష్కరించుకోవాలని అన్నారు. అంతేకాకుండా మత్తుపదార్థాలు, గంజాయి వాడకం వల్ల అవగాహన లోపం, స్వల్పకాలిక జ్ఞాపకశక్తి తగ్గడం, ఏకాగ్రత మరియు సమన్వయం కోల్పోవడం, విచక్షణ కోల్పోవడం, ప్రేరణ కోల్పోవడం, ఆందోళన, భయాందోళనలు, మరియు మతిస్థిమితం, భ్రాంతులు వంటివి కలుగుతాయన్నారు. ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పిల్లలు సెల్ ఫోన్ వాడకం ఎక్కువైందని, తల్లిదండ్రులు కనిపెట్టుకోవాలని, ఏదైనా ఆన్లైన్ క్లాస్ ఇతర అవసరతలు, ఎవరితోనైనా మాట్లాడలన్న మీ సమక్షంలోనే పిల్లలు సెల్ ఫోన్ వాడాలని, ప్రత్యేకంగా రూంలో సెల్ ఫోన్, ఎట్టి పరిస్థితుల్లో వాడరాదని, పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలని, మంచి పద్ధతులు పిల్లలకు నేర్పించాలని అన్నారు. ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ లోన్ ల వలన నష్టపోతున్నారని, వీటి జోలికి ఎవరు వెళ్ళవద్దన్నారు. బాల్య వివాహాల చేయడం వలన పిల్లల బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు. ఇటీవల కాలంలో కూలీలు ప్రయాణించే ఆటోల ఆక్సిడెంట్స్ జరిగి, కొన్ని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. కావున అధిక సంఖ్యలో కూలీలు ప్రయాణించరాదని, హెచ్చరించారు. రోడ్డు భద్రతకు సంబంధించి పంచసూత్రాలు ఈ విధంగా ఉన్నాయి. హెల్మెట్ ధరించాలనీ, సీట్ బెల్ట్ ధరించాలనీ, ఓవర్ లోడ్ ఆటోల్లో ప్రయాణించకూడదన్నారు. డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్ పిల్లలకు ఎట్టి పరిస్థితులలో మోటార్ సైకిల్ ఇవ్వరాదని, ఇచ్చిన యెడల పెద్దలపై కేసులు నమోదు చేస్తామని, ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. ఆత్మహత్యలు చేసుకోని అటువైపు, ఇటువైపు కుటుంబాలకు తీరని లోటు కలిగించరాదని, బ్రతికి సాధించాలని అన్నారు. మాకు గాని, లేదా డయల్ పోలీస్ రక్షణ కాల్ సెంటర్ 100, 112,1098 1930 నెంబర్లకు ఫోన్ చేసి నిరభయంగా విషయం చెప్పవచ్చునని, ఈ నెంబర్ల యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగిందన్నారు. పాఠశాలలకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ రాజ్యలక్ష్మి, పోలీస్ కానిస్టేబుల్ లు రసూల్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన ఎంపిడిఓ

**శిరివెళ్ల** : మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీలో పలు అంగన్వాడి కేంద్రాలను సర్పంచ్ సుభాను వలి మరియు ఈవో ఆధ్వర్యంలో ఎంపీడీఓ సి శివ మల్లేశ్వరప్ప బుధవారం తనిఖీ చేశారు. 1,2 అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసి కేంద్రాలను ఉదయం 9 గంటలకల్లా తెరావాలని గర్భిణీలు, బాలింతలకు, పిల్లలకు సేవలు అందించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రానికి సప్లై చేసిన ఆహార పదార్థాలు పాలు, గ్రుడ్లు, పప్పు, బాలమృతం మొదలైనవి నాణ్యమైనవా కావా అని పరిశీలించిన తర్వాతనే బయోమెట్రిక్ వేసి సప్లయర్ నుండి తీసుకోవాలని సూచించారు.

పోషకాహార నిల్వలను భద్రపరచుకోవాలని, ప్రతిరోజు ఆరోగ్యలక్ష్మి పథకంలో భాగంగా గర్భిణీలు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు వండిన పోషకాహారం కేంద్రంలోనే అందించాలని, గర్భిణీ, బాలింతలు, పిల్లల నమోదు ప్రకారం హాజరు ఉండాలని తెలియజేశారు.

అంగన్వాడి టీచర్లు, ఆయాలు తమ విధులలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా తగిన జాగ్రత్త వహించాలని ఎంపిడిఓ పేర్కొన్నారు.



# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దాం... బీసీ రాజారెడ్డి

## బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన బిసి రాజారెడ్డి



**బనగానపల్లె ఫిబ్రవరి 12 పల్లె వెలుగు** జిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి లో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దామని బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పిలుపునిచ్చారు. యాగంటి ఆలయ ఈవో చంద్రుడు,అర్చకులు, మీరాపురం ఉపసర్పంచి చంద్రమౌళీశ్వర రెడ్డి బుధవారం యాగంటి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు బిసి రాజారెడ్డిని ఆహ్వానించారు . ఈ సందరర్భంగా బిసి రాజారెడ్డి చేతుల మీదుగా శ్రీ ఉమామహేశ్వర స్వామివార్ల కళ్యాణ, రథ , వసంతోత్సవ, తెప్పోత్సవముల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని యాగంటి ఉమామహేశ్వర స్వామివార్లను దర్శించుకునేందుకు వేలాదిమంది భక్తులు తరలి వస్తారని వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. స్వామివార్ల దర్శన కోసం వచ్చే భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసి త్వరితగతిన దర్శనం పూర్తి అయ్యేలా చూడాలన్నారు. వేసవికాలం దృష్ట్యా ఆలయ పరిసర ప్రాంతాల్లో చలువ పందులు ఏర్పాటు చేయాలని, తాగునీటి వసతి కల్పించాలని సూచించారు. ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గత నవంబర్ నెలలో జరిగిన కార్తీక మాసం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారని వారిని అభినందించారు. అంతే ధీటుగా శివరాత్రి బ్రహ్మోత్సవాలను కూడా విజయవంతం చేయాలని సూచించారు.

# రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం ప్రారంభం-వ్యవసాయ శాఖ అధికారి-:



**పాములపాడు ఫిబ్రవరి 12 పల్లె వెలుగు** రైతు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమము స్థానిక రైతు భరోసా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి పనిశ్వర్ రెడ్డి తెలిపారు బుధవారం ఆయన మాట్లాడుతూ భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం.

**రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలో ముఖ్యాంశాలు:** రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది. భూ ఆధారిత పథకాలైన

1.పీఎం కిసాన్ చెల్లింపులు 2.అన్నదాత సుఖీభవ 3.పంటల భీమా 4.పంట రుణాలపై వడ్డీ రాయితీ 5.రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, 6.రాయితీ పై సూక్ష్మ పోషకాలు, 7.సూక్ష్మసేద్యం పై రాయితీ, 8.పంట రుణాలు 9.పెట్టుబడి సాయం...... తదితర పథకాలు నేరుగా పొందే వీరు కలుగుతుంది. సత్వర పరిహారం అందుటకు ఉపయోగపడుతుంది. నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుంది గ్రామంలో గల రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి, రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చు ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు, మున్ముందు కౌలు రైతులకు, భూములేని వ్యవసాయ కూలీలు, ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలో ఉన్న వారికి ఇది వర్తిస్తుంది.

**నమోదు విధానం** రైతులు వారి 1.ఆధార్ నెంబర్ 2.ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్ 3.భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్) తీసుకొని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది.

# వెట్టి చాకిరిని నిర్మూలించడం మన ధ్యేయం :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 12, పల్లె వెలుగు** జిల్లాలో వెట్టి చాకిరిని నిర్మూలించడం ద్వారా, ప్రతి ఒక్కరికి స్వేఛగా జీవించే హక్కును కల్పించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి పిలుపు నిచ్చారు బుధవారం జిల్లా కలెక్టరేటు వీడియో కానారేన్స్ హాల్లో వెట్టిచాకిరి నిర్మూలనపై గోడపత్రికను జిల్లా కలెక్టరు విడుదల చేశారు. ఈ సందరర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వెట్టి చాకిరి నిర్మూలన చట్టం గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా జిల్లాలో వెట్టిచాకిరి కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఇష్టమైన చోటుకి వెళ్ళే హక్కుని హరించడం, ఇష్టమైన పని చేసే స్వేఛనే హరించడం, తదితర పనులు చట్టం పరిధిలోకి వస్తాయన్నారు. అనేక సందరాల్లో వెట్టిచాకిరి కార్మికులను అదుపులో ఉంచే క్రమంలో ఆ కార్మికులను భయపెట్టడానికి, బలవంతంగా పనిచేయించడం కోసం భావోద్వేగ మరియు శారీరక హింసను యజమానులు ప్రయోగిస్తుంటారని అటువంటి వారిపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించాలన్నారు. నిర్బంధ పని ఎవరన్నా చేయిస్తూ ఉంటే చర్యలు తప్పవని గట్టిగా హెచ్చరించారు. సమాజంలో వెట్టిచాకిరిని నిర్మూలించడం ద్వారా ప్రతి ఒక్కరు స్వేఛగా జీవించేందుకు అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధికారి డా.ఆకన లక్ష్మి, డిఆర్డిఏ పిడి యం.యస్.యస్.వేణుగోపాల్, డియల్డివో వై.దోసిరెడ్డి,డ్వామా పిడి డా. కె.సి.హెచ్.అప్పారావు,జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి బి.అరుణశ్రీ,గృహా నిర్మాణ శాఖ పిడి వై.హరి హరినాథ్, ఐసిడియస్ అధికారి బి.సుజాత రాణి, ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బి.భానూనాయక్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి.రాజు, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్.రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి ఉత్సవాలను... విజయవంతం చేయండి





## అధికారులకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు

## అధికారులు, ఆలయ చైర్మన్ల సమన్వయంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు

**కడప, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 12 : పల్లె వెలుగు** శైవ భక్తులకు అత్యంత భక్తి ప్రాధాన్యమైన మహాశివరాత్రి పర్వదిన మహోత్సవాల ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించి.. ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. మహాశివరాత్రి సందరరేగా ఫిబ్రవరి 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు.. జిల్లాలోని అన్ని ప్రముఖ శైవక్షేత్రాల్లో మహాశివరాత్రి ఉత్సవ నిర్వహణ ఏర్పాట్లపై.. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఏఎస్పీ ప్రకాష్ బాబు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ మల్లికార్జున ప్రసాద్ లతో కలిసి.. దేవాదాయ శాఖ, రెవెన్యూ, పోలీసు అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ప్రధానంగా పెండ్లిమర్రి మండలంలోని పొలతల శ్రీ మల్లీశ్వర స్వామి దేవస్థానం, సిద్దవటం మండలం వొంతాటిపల్లిలోని శ్రీ నిత్యపూజ స్వామి దేవస్థానం, బ్రహ్మంగారిమఠం మండలంలోని కందిమల్లయ్య పల్లిలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం శ్రీ ఈశ్వరి దేవి మఠం ప్రొద్దుటూరు మండలం లోని శ్రీ అగస్తేశ్వర స్వామి దేవాలయం, గోపవరం మండలం లోని ఓబులం గ్రామపరిధిలో శ్రీ మల్లెం కొండేశ్వరస్వామి దేవాలయం, చాపాడు మండలం అల్లాడిపల్లిలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం, బద్వేలు మండలం లంకమల్ల గ్రామంలోని శ్రీ లంకమల్లేశ్వర స్వామి దేవాలయం లోని శ్రీ గుండాల ఈశ్వర స్వామి దేవాలయం, మైలవరం మండలంలోని అగస్తికోన లోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయం, జమ్మలమడుగు మండలంలోని కన్యతీర్థం నందు గల శ్రీ ఈశ్వర స్వామి దేవాలయం, వివన్ పల్లె మండలంలోని అనిమేల సంఘమేశ్వర స్వామి దేవస్థానం, ఖాజీపేట మండలంలోని పుల్లూరు గ్రామంలోని శ్రీ నాథగేశ్వర స్వామి దేవాలయం... మొదలయిన 13 శైవక్షేత్రాల్లో లక్షలాది సంఖ్యలో భక్తులు హాజరవుతారని, వారందరికీ ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి శైవ క్షేత్రాల్లో ముఖ్యంగా ఆయా ప్రాంతాల్లో శానిటేషన్ పనులు సంబంధిత అధికారులతో సమన్వయమై పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సదరు దేవాలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లు ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎక్కడైతే భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందో ఆ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాలను అధికంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉత్సవాలు జరిగే క్షేత్రాల్లో ఎక్కడా కూడా.. మద్యం అమ్మకాలు, సరఫరా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎక్సయిజ్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే అన్ని ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, 108 అంబులెన్స్ కు, అందుబాటులో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయా శైవక్షేత్రాలకు అధిక సంఖ్యలో భక్తులు రానున్న సందరరేగా ప్రతి చోటా మహిళలకు ఇబ్బంది లేకుండా పారిశుధ్యం, తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతర జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ... మహా శివరాత్రి పండుగ సందరరేగా అన్ని శైవక్షేత్రాలలో పోలీసు బందోబస్తు ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామని, అవసరమైన చోట అధిక పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని ప్రముఖ శైవక్షేత్రాల వద్ద ఎస్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది, రెస్క్యూ టీమ్, ఫైర్ ఇంజన్ వాహనాలను అందుబాటులో ఉంచాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, ఏఎస్పి ప్రకాష్ బాబు, కడప నగర కమీషనర్ మనోజ్ రెడ్డి,కడప, జమ్మలమడుగు ఆర్డీఓలు జాన్ ఇర్విన్,సాయిశ్రీ, ఆయా దేవాలయాల ఈవోలు, చైర్మన్లు, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 12 పల్లె వెలుగు** జాతీయ ఉపాధి హామీ పనులు వేగవంతం చేసి గ్రామాల్లో పెండింగులో ఉన్న పనులు పూర్తి చెయ్యాలి పని అడిగిన ప్రతిఒక్కరికీ పనిదినాలు కల్పించి, వారికి నిరీ?త సమయంలో డబ్బులు జమ చెయ్యాలి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి తెలిపారు బుధవారం జిల్లా కలెక్టరేటు వీడియో కానారేన్స్ హాలు నుండి జిల్లాలోని యంపిడివోలు, పురపాలక సంఘం కమీషనర్లు, వైద్యాధికారులతో వీడియో కానారేన్స్ ద్వారా జాతీయ ఉపాధి హామీ పనులు, చిన్నపిల్లలకు ఆధారు నమోదు, హౌస్ హెూల్డ్ డేటా, ఆర్టికల్చర్ పంటలు వేసుకునే రైతులకు నూరు శాతం సబ్సిడీ, పశువుల షెడ్లు, ఈ శ్రమ పోర్టల్, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలసి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి నిర్వహించారు. ఈ సంధర్బంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో 42 లక్షల పనిదినాలు లక్ష్యం కాగా నేటి వరకు 33,29,174 పనిదినాలు కల్పించి 79.27 శాతం కాగా ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి నూరుశాతం లక్ష్యం సాధించాలన్నారు. ప్రగతిలో అత్యధిక శాతంగా పాలకొల్లు ప్రథమ స్థానంలో నిలవగా గణపవరం, పెనుగొండ, వీరవాసరం, కాళ్ళ, పోడూరు మండలాలు వెనుకబడి ఉన్నాయని అన్నారు. ఆయా మండలాలు అధికారులను కారణాలు అడిగి తెలుసుకుని రేపటి నుండి పనులు మొదలుపెట్టి ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు లక్ష్యాలు సాధించాలన్నారు. అధికారులకు ప్రతి అంశంపై పూర్తి అవగాహన ఉన్నప్పుడే, మన క్రింద సిబ్బందికి అవగాహన ఉంటుందన్నారు. పశువుల షెడ్లు జిల్లాలో పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 779 లక్ష్యం కాగా నేటికీ 377 పనులు పూర్తి చెయ్యగా, పనులు పురోగతి ఉన్న 395 షెడ్లు త్వరగా పూర్తిచేసి రైతులకు వాడుకలోకి తీసుకురావాలని అన్నారు.జిల్లాలో ప్రతి గ్రామ పంచాయతీలో సన్న, చిన్నకారు రైతులకు ఎంతో ఆదాయంను ఇచ్చే ఉద్యానవన పంటలకు నూరుశాతం సబ్సిడీ అవకాశాన్ని అవగాహన కల్పించి,10 ఎకరాలు తగ్గకుండా ఆర్టికల్చర్ ను ప్రోత్సహించాలని అన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించే ఉద్దేశంతో ఈ-శ్రమ్ పోర్టల్ ప్రవేశపెట్టబడిందని,16 - 59 సంవత్సరముల మధ్య వయసుగల వారు అర్హులని, రిజిస్ట్రేషన్ కొరకు ఎటువంటి రుసుం చెల్లించక్కర్లేదని ప్రతి కార్మికుడిని భాగస్వాములను చేయాలన్నారు. చిన్నపిల్లలకు ఆధార్ నమోదు చేయుటలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రతి చిన్నారిని ఆధార్ నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సోమ, గురు వారాలలో స్కూల్స్ శానిటేషన్ ఇన్స్పెక్షన్ చేసి పూర్తి స్థాయి నివేదికలు అందజేయాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి డా.కె.సి.హెచ్.అప్పారావు, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, డియల్డివో యం.ప్రభాకరరావు, ఆర్.బి.యస్.కె పివో డా.సి.హెచ్.భావన, విద్యుత్తు శాఖ ఇఇ యన్.వెంకటేశ్వరరావు, ఏపిడి పి.సుజాత, జిల్లా సచివాలయాల కో-ఆర్డినేటరు యం.ప్రశాంత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ముక్కుమళ్ళ వారి రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 12. పల్లె వెలుగు** నంద్యాల స్థానిక టెక్కే లో గల సాయి ఐశ్వర్య అపార్ట్మెంట్ లో జరిగిన నంది పత్రిక ఎడిటర్ సీనియర్ విలేఖరి మహేష్ బాబు కుమార్తె హారిక మ్యారేజ్ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులైన హారిక , సాయి వెంకట రిషిక్ లను టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఆశీర్వదించారు.



## రాజ్యసభకు కమల్ హాసన్ ! సీఎం స్టాలిన్ నుంచి స్పష్టమైన హామీ వచ్చేసిందట..

**చెన్నై చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 12 పల్లె వెలుగు**

దేశం కోసమే తమ పార్టీ కూటమికి మద్దతు ప్రకటించిందని, తాను ఏ పోస్టు ఆశించలేదని అప్పట్లో కమల్ హాసన్ చెప్పారు. తమిళ సూపర్ స్టార్, నటుడు, రాజకీయ నాయకుడు కమల్ హాసన్ ను రాజ్యసభకు నామినేట్ చేస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. తమిళనాడు రాష్ట్రం నుంచి డీఎంకే పార్టీ కమల్ ను పెద్దల సభకు నామినేట్ చేస్తుందని సమాచారం. జూలైలో రాజ్యసభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రచారం తెరపైకి రావడానికి కారణం లేకపోలేదు. తమిళనాడు మంత్రి పీకే శేఖర్ బాబు బుధవారం కమల్ ఇంటికి వెళ్లారు. కమల్ ను కలిశారు. ఆయనతో మాట్లాడారు. మీకు రాజ్యసభ సీటు కన్ ఫర్మ్ చేసినట్లు చెప్పారట. కమల్ హాసన్ కు చెందిన మక్కల్ నీది మయం పార్టీ గత ఏడాది జరిగిన లోక్ సభ ఎన్నికల్లో డీఎంకే కూటమికి మద్దతుగా ప్రచారం చేసింది. పొత్తులో భాగంగా మక్కల్ నీది మయ్యమ్ పార్టీకి 2025 ఏడాదికి ఒక రాజ్యసభ సీటు ఇస్తామని అప్పట్లో వాగ్దానం ఇచ్చారట. ఈ డీల్ లో భాగంగా, లోక్ సభ ఎన్నికల్లో మద్దతు ఇచ్చినందుకు, మిత్ర ధర్మం పాటిస్తూ..



ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్.. కమల్ హాసన్ కు రాజ్యసభ సీటు ఇస్తామని హామీ ఇచ్చారట.

కాగా, దేశం కోసమే తమ పార్టీ కూటమికి మద్దతు ప్రకటించిందని, తాను ఏ పోస్టు ఆశించలేదని అప్పట్లో కమల్ హాసన్ చెప్పారు. జూన్ లో 6 రాజ్యసభ సీట్లు ఖాళీ కానున్నాయి. ఈ క్రమంలో ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రామిస్ ను కమల్ హాసన్ కు చేరవేశారు మంత్రి శేఖర్ బాబు. మిమ్మల్ని పెద్దల సభకు పంపిస్తామని కమల్ హాసన్ తో ఆయన చెప్పినట్లు సమాచారం.

## రుణం తో ఆదాయాన్ని పెంచుకొని పేదరికాన్ని అధికమించాలి.

## డి ఆర్ డి ఎ, పి డి శ్రీధర్ రెడ్డి



**ఆళ్లగడ్డ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 12,పల్లె వెలుగు** ప్రతి మహిళ తాము తీసుకున్న ఎలీలీణం తో జీవనోపాధి ఏర్పాటు చేసుకొని తద్వారా కుటుంబ ఆదాయాన్ని పెంచుకొని పూర్తిగా పేదరికం నుండి బయటకు రావాలని డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై బి శ్రీధర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆళ్లగడ్డ మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో డి ఆర్ డి ఎ, జిల్లా నైపుణ్యాభివ ృద్ధి సంస్థ సహకారంతో ఎ పి ఎం విజయ గోపాల్ అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి నంద్యాల జిల్లా డిఆర్డిఏ పథక సంచాలకులు వై.బి. శ్రీధర్ రెడ్డి, ఎల్ డి ఎం రవీంద్ర బాబు, స్కిల్ డెవలప్మెంట్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, ఐ పి ఒ ప్రసాద్ లు హాజరై శిక్షణ పూర్తి చేసు కున్న 40 మంది మహిళా సంఘ సభ్యులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందరరేగా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళా తాము తీసుకున్న రుణాల తో పేదరికన్ని అధికమించి, ఎలీలీణం ను వంద శాతం చెల్లింపు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో డి పి ఎం బాబు రావు, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనర్స్, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రయిస్తున్న ఇద్దరు మహిళలు అరెస్ట్

**ఏలూరు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 12పల్లె వెలుగు** ఏలూరు జిల్లా చింతలపూడి మండలంలో పంతంగుల గూడెం గ్రామంలో బెల్టు షాపులపై పోలీసులు దాడులు చేపట్టారు. ఈ దాడిలో పంతంగుల గూడెం గ్రామానికి చెందిన ధారావత్తు శిరీష నుంచి 10 క్వార్టర్ మద్యం సీసాలు యాంత్రపాటి సునీత నుంచి 6 క్వార్టర్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు చింతలపూడి ఎక్సైజ్ సీఐ అశోక్ తెలిపారు.



## తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయంగా ప్రకృతి వ్యవసాయం

**కొత్తపల్లి: పల్లె వెలుగు** తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని ప్రక ృతి వ్యవసాయం ద్వారా పొందవచ్చునని ఎంపీడీఓ మేర్, ఐఎఫ్సీ క్లస్టర్ డీపీఎం సురేష్లు అన్నారు. స్థానిక వెలుగు సమావేశ భవనం నందు వెలుగు ఏపీఎం పుల్లయ్య ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్ కన్వర్జెన్సీ కార్యక్రమం రైతులకు నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రక ృతి వ్యవసాయంలో తక్కువ పెట్టుబడులు పెట్టి ఎక్కువ ఆదాయం పొందేవిధంగా రైతులకు అవగాహనకల్పించాలన్నారు. ఐఎఫ్సీ క్లస్టర్ విధులు, బాధ్యతలు గురించి వెల్లడించారు. అదేవిధంగా సమీక ృత వ్యవసాయం. అంతర్ పంటలు, రసాయనిక ఎరువుల వాడకం గురించి వివరించారు. పశువులకు అవసరమైన ఎలాంటి టీకాలు కావాలన్న సంబంధిత పశువైద్యశాలను సంప్రదించాలని చెప్పారు. ఉద్యాన పంటల ద్వారా రైతులకు కలిగే ఆర్థిక





ఆదాయంపై రైతులకు వివరించారు. హార్టికల్చర్ ద్వారా వేసుకున్న పంటలకు 100 శాతం సబ్సీడీ ఉంటుందని సూచించారు. ఐఎఫ్సీ క్లస్టర్లో ఒక జీవనోపాధి నుంచి పది రకాల జీవనోపాదులను ప్రతికుటుంబం పొందవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో ఏఓ మహేష్, పశువైద్యాధికారి భువనేశ్వరి, హార్టికల్చర్ అధికారి చందన, ఎఫ్పీఓ బీఓడీ సభ్యులు నాగార్జున, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## లీగర్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో బాల స్వస్థ కార్యక్రమంపై ఇంటింటి అవగాహన

**పాములపాడు ఫిబ్రవరి 12 పల్లె వెలుగు:**-ఏపీ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ నిర?యం మేరకు ఆత్మకూరు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కం సీనియర్ సివిల్ జడ్జి వి. వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ఆత్మకూరు ప్యానల్ న్యాయవాది గద్దల.బతుకులయ్య మరియు పారాలిగల్ వాలంటరీ గడ్డం శివకుమార్ ఇంటింటికి ప్రచారం నిర్వహించి పాములపాడు మండలంలోని, గ్రామంలో గత రెండు రోజుల నుంచి బాలలు మరియు విభిన్న సామర్థ్యం గల పిల్లల యొక్క సంరక్షణ అర్థం వారికి గల బాల్య దశలోనే ఆరోగ్య లోపాలను గుర్తించడం వారికి వాటి నివారణ చర్యల గురించి వివరించడం,విభిన్న సామర్థ్యం గల పిల్లల శాతాన్ని తగ్గించడానికి అలాగే బాల్య వివాహాలు జరగడం వల్ల కుటుంబంలో మరియు సమాజంలో గల దుష్ప్రభావాలను వివరించడం,బాల్య వివాహాలను ప్రోత్సహించే వారికి చట్ట ప్రకారం తీసుకుని చర్యలను వివరించడం అలాగే సదరన్ సర్టిఫికెట్ లేని వారికి తీసుకునేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. మరియు విభిన్న సామర్థ్యం గల వారికి ప్రభుత్వం తరఫున సంరక్షణ శాలలు అయిన రాష్ట్రీయ బాల స్వస్తి కార్యక్రమం (ఆర్.బి.ఎస్.కె) రాష్ట్రీయ కిశోర స్వస్తి కార్యక్రమం(ఆర్కే ఎస్ కె) మరియు డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ (డి ఈ ఐ సి)లకు వారి పేర్లను నమోదు చేయుట గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాములపాడు గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ, భాస్కర్, మోహన్, గ్రామ యువత, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.



## సిమెంటు రోడ్డు నిర్మాణల్లో నాణ్యతకు ప్రాధాన్యత

**బనగానపల్లె ఫిబ్రవరి 12 పల్లె వెలుగు** బనగానపల్లె మండల పరిధిలోని గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మాణ దశలో ఉన్న సిమెంట్ రోడ్ల పనులు వేగంగా కొనసాగుతున్నట్లు పంచాయతీరాజ్ డి ఈ నాగ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం ఆయన బనగానపల్లె, రామక ృషా?పురం, పలుకూరు గ్రామాలలో నిర్మాణ దశలో ఉన్న రోడ్లను పరిశీలించారు. సందరరేగా రోడ్ల నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్లకు పలు సూచనలు సలహాలు చేశారు. అనుకున్న సమయానికి రోడ్డు నిర్మాణాలు పూర్తి కావాలని,రోడ్డు నిర్మాణంలో ఉపయోగించే ఇసుక సిమెంటు కంకరలో ఎటువంటి తేడాలు రాకూడదని వారిని హెచ్చరించారు.ఆయన వెంట ఏ ఈ వెంకటరమణ ఉన్నారు.

## మంత్రి సంధ్యారాణి ని కలిసిన పాచిపెంట ప్రధానోపాధ్యాయులు


**పాచిపెంట ప్రతినిధి ఫిబ్రవరి 12 పల్లె వెలుగు** కళాశాలలో హాస్టల్ సదుపాయం కల్పించాలని కోరుతూ మంత్రి సంధ్యారాణి కి వినతి పత్రం సమర్పించిన కళాశాల అధ్యాపక బ ృందం2025-26 సం,, కళాశాల ప్రవేశాలకు ప్రచారం చేసే క్రమంలో చుట్టు ప్రక్కల ఉన్న గిరిజన గ్రామాల్లో ప్రభుత్వ మరియు ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సుముఖత వ్యక్తం చేస్తున్నారని మంత్రి కి తెలిపారు గిరిజన విద్యార్థుల తల్లితండ్రుల ఆర్థిక పరిస్థితి ద ృష్ట్యా హాస్టల్ సదుపాయం ఉంటేనే కళాశాలలో చేర్పిస్తామని చెపుతున్నారని మంత్రి గారి ద ృష్టికి తీసుకు వచ్చిన కళాశాల అధ్యాపకులు సమస్యను విని సానుకూలంగా స్పందించి, హాస్టల్ సదుపాయం కల్పించుటకు క ృషి చేస్తాననిమంత్రి సంధ్యారాణి వారికి హామీ ఇచ్చారు



# నంద్యాల సబ్ డివిజన్ కు సంబంధించి నేర సమీక్షా సమావేశం







## -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 12. పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నంద్యాల జిల్లాలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో నంద్యాల సబ్ డివిజన్ కు సంబందించి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేర నియంత్రణ కొరకు తీసుకోవలసిన చర్యలపై ప్రాధాన్యత క్రమంలో వివరించడం జరిగింది.ఈ సమావేశం నందు పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి వివరాలు మరియు పురోగతిపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్ ను క్షుణ?ంగా పరిశీలించారు.గ్రేవ్ కేసులు వీగిపోకుండా ముద్దాయిలకు తప్పనిసరిగా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలి. బాధితులకు న్యాయం జరగాలంటే, నేరం జరిగాక ఘటనా స్థల పరిశీలన, సాక్ష్యాధారాలు సేకరణ, కేసు నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు, ఛార్జిషీటు దాఖలు, కోర్టు ట్రయిల్స్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో అధికారులకు దిశానిర్దేశం చేశారు.అధికారులు ఎప్పటికప్పుడు మారుతున్న చట్టాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించుకుని ప్రతి పోలీసు అధికారి బాధ్యతగా వ్యవహరించాలి పూర్తిస్థాయిలో విచారణ దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి బాధితులకు సరైన న్యాయం యూఐ కేసుల దర్యాప్తు వేగవంతం చేసి నిరీ?త సమయం లోపల చార్జిషీట్ డాఖలు చేసి కేసులు తగ్గించాలి.మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలని, తప్పిపోయిన బాలురు/బాలికలు యొక్క విషయాలలో త్వరితగతిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వారి యొక్క ఆచూకీ తెలుసుకొని వారి యొక్క తల్లిదండ్రులకు అప్పగించాలి. స్కూల్ ,కళాశాలలు,హాస్టల్ లలో విధ్యార్థులకు ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలపై అవగాహన కల్పించాలి.పాక్స్ కేసులలో నిందితుయాలపై నిఘా ఉంచాలి. అవసరమైతే రౌడీ షీట్ ఓపెన్ చేసేలా చర్యలు తీసుకోవాలి.రహదారి ప్రమాదాల నివారణ కొరకు తీసుకోవలసిన చర్యలు అనగా హెచ్చరిక బోర్డ్ లు,క్యాట్ ఐస్,రోడ్డు బోర్డర్ లైన్స్ మొదలగు వాటిని ఏర్పాటు చేస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వీటికి అధికారులు ఆదిక ప్రాధాన్యత ఇవ్వాలని దిశ నిర్దేశం చేశారు. ప్రాపర్టీ నేరాల నియంత్రణపై ద ృష్టి సారించాలి. విజిబుల్ పోలీసింగ్ పెంచాలి. బీట్స్ రీ ఆర్గనైజ్ చేసి పట్టణ మారుమూల ప్రాంతాలకు బీట్స్ తిరిగేలా చర్యలు తీసుకోవాలి.రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా పెంచండి. రౌడీ షీటర్ లు సత్ప్రవర్తనతో మెలగాలని అవగహన కార్యక్రమము నిర్వహించాలి.పిటీషన్ లపై ప్రత్యక ద ృషి' ఉంచి నిర్ధేశిత గడువులోగా చర్యలు తీసుకోవాలి.చర్యలు తీసుకున్నవి జిల్లా కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు.ఎనోర్స్మెంట్ పై ప్రత్యక ద ృష్టి ఉంచాలని, ప్రతిరోజు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి,మద్యం పీడీఎస్ రైస్ అక్రమ రవాణా జరగకుండా నిరోధించాలని, నాటు సారాయిని పూర్తిగా నివారించాలలి మరియు భాహిరంగ మధ్యపానం,డ్రంక్ అండ్ డ్రైవ్ ,మైనర్ డ్రైవింగ్ పై చర్యలు తీసుకోవాలి.నంబర్ ప్లేట్ లేని వాహనాలపై నిఘా ఉంచి తగిన చర్యలు తీసుకోవాలి.నంద్యాల సబ్ డివిజన్ కు సంబంధించి నేరాలు జరిగే ప్రవేశాలను గుర్తించి సదరు ప్రదేశాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తద్వారా నేర నియంతరణ జరుగుతుందని, నేర నియంత్రణలో సిసి కెమెరాల ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు.ఈ కార్యాక్రమం నందు జిల్లా ఎస్పీ గారితో పాటు నంద్యాల ఎస్పీడీపి మంద.జావళి ఆల్ఫోన్స్ ,అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు పాల్గొన్నారు.

## తక్కువ పెట్టుబడిఅధిక దిగుబడులపై రైతన్నలకు అవగాహన

### సేంద్రియ ఎరువులు- రైతుకు నేస్తాలు



సిరివెళ్ల పల్లె వెలుగు న్యూస్ సేంద్రియ ఎరువులు రైతన్నలకు నేస్తాలని తద్వారా అధిక పంటల దిగుబడి పెంచడానికి రైతన్నలు సేంద్రియ ఎరువులను ఉపయోగిస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని వినూత్న ఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బిల్లా రాజేష్ యాదవ్, ఏ ఎన్. వినీత్ లు అన్నారు. బుధవారం నంద్యాల జిల్లా మహానంది మండలం నంది పల్లె గ్రామంలో వినూత్న ఆగ్రోటెక్ఎల్.ఎల్.పిఆధ్వర్యంలో సేంద్రియ ఎరువులపై క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించారు. పంటల సాగు విషయంలో రైతులు అనేక సమస్యలను కంపెనీ ప్రతినిధులతో సంప్రదించారు. పంటల తెగుళ్లు తట్టుకుని అధిక దిగుబడి సాధించింది వినూత్న అగ్రి టెక్ ఎల్.ఎల్. పి వారి ఉత్పత్తులైన సేంద్రియ ఎరువులనురైతు సోదరులు వాడటం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు.రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు, పారి శుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి



## -తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి సంపద సృష్టిపై అవగాహన కల్పించండి

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 12. పల్లె వెలుగు :జిల్లాలో తాగునీరు, పారి శుధ్యంపై ప్రత్యేక ద ృష్టి సారించి స్వఛతే పాటించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కానారేన్స్ హాల్లో తాగునీరు, పారి శుధ్యం, స్వరా?ంధ్ర - స్వఛ్ ఆంధ్ర, స్వఛ్ గ్రీన్ లీఫ్ రేటింగ్ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో తాగునీరు, పారి శుధ్యంపై ప్రత్యేక ద ృష్టి సారించడంతో పాటు తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి సంపద స ృష్టించే అంశాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించా ల న్నారు. ఇంటింటి నుండి సేకరించిన తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడంతో పాటు తడి చెత్తతో వర్మీ కంపోస్టు, పొడి చెత్తతో పేపర్ ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేసే సంపద తయారీ కేంద్రాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సమగ్ర రక్షిత మంచినీటి పథకాలలో నిర్వహణ లోపం లేకుండా క్లోరినేషన్ చేసిన నీటినే సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పైప్ లైన్లలో మరమ్మత్తులు, ఇతర రిపేర్లు ఏమైనా ఉంటే 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని ఎంపిక చేసి కిచెన్ గార్డ్ ప్రమోట్ చేసేందుకు గుర్తించాలన్నారు. అగ్రికల్చర్, హార్టికల్చర్ ఏపీసిఎన్ఎఫ్ ల భాగస్వామ్యంతో కిచెన్ గార్డ్ ల పెంపకం ముమ్మరంగా చేపట్టాలన్నారు. స్వరా?ంధ్ర స్వచ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 15వ తేదీ మూడవ శనివారం ప్రతి కార్యాలయం, ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ స్థలాల్లో స్వఛతే కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.



స్వఛగ్రీన్ లీఫ్ రేటింగ్ కు సంబంధించి పర్యాటక ప్రదేశాలు, హోటల్స్ అసోసియేషన్ లతో సమావేశాలు నిర్వహించి డాక్యుమెంట్ తయారు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సమాధి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## ప్రజలు వదంతులు నమ్మి ఆందోళన చందవలసిన అవసరం లేదు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



తణుకు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 12 పల్లె వెలుగు చనిపోయిన కోళ్లను శాస్త్రీయ పద్ధతిలో ఖననం చేస్తున్నామని, ప్రజలు వదంతులను నమ్మి ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు తణుకు మండలం వేల్పూరు గ్రామం నందు కోళ్ళు మరణిస్తున్నాయి అని తెలిసిన వెంటనే జిల్లా పశుసంవర్ధక శాఖ ద్వారా చనిపోయిన కోళ్ళ నుంచి సేకరించిన నమూనాలను భోపాల్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ హై సెక్యురిటీ యానిమల్ డిసీజేస్ ల్యాబ్ నందు పరీక్షలను చేయించడం జరిగిందని, వారు పరిశీలించి ఏవియన్ ఇన్ఫ్లూవేంజా వ్యాధి సోకినట్లు నిర్ధారించడం జరిగిందన్నారు. చనిపోయిన కోళ్లను శాస్త్రీయ పద్ధతిలో ఖననం చేయడానికి పశు వైద్యులు, సహాయక సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామాలకు ఒక కిలో మీటర్ ప్రాంతం మొత్తాన్ని ఎలర్ట్ జోన్ గా ప్రకటించి అప్రమత్తం చేయడం జరిగిందని, నిర్దేశించిన ప్రామాణికాలను అనుసరించి తగు తక్షణ చర్యలు తీసుకోవడం జరిగినదని తెలిపారు. ఈ విషయమై సోమవారం అత్యవసర సమావేశము ఏర్పాటు చేసి పోలీసు, రెవెన్యు, అటవీ, పశు సంవర్ధక తదితర శాఖలతో 20 రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ ని ఏర్పాటు చేయడం జరిగినదన్నారు. ఈ రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ తక్షణమే వ్యాధి నివారణ చర్యలు తీసుకోవడం జరిగినదన్నారు. ఈ గ్రామాలకు చుట్టుప్రక్కల 10 కిలో మీటర్ల ప్రాంతాన్ని సర్వెలన్స్ ప్రాంతంగా ప్రకటించి, కోళ్ళు మరియు కోళ్ళ ఉత్పత్తుల రాకపోకలను కట్టడి చేయడం జరిగినదని తెలిపారు. ప్రజలు ఈ విషయమై ఏ విధమైన ఆందోళన చదవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ విషయమై రాష్ట్ర మొత్తం కూడా తక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందని, రాష్ట్ర మొత్తం మీద ఈ వ్యాధి పర్యవేక్షణకు 721 రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ ని రాష్ట్ర సరిహద్దులలో కోళ్ళ, కోళ్ళ ఉత్పత్తుల రవాణా పర్యవేక్షణకు ఏర్పాటు చేసి, వ్యాధిపై పూర్తి నియంత్రణకు అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా జిల్లాలోని చెరువులు, కొల్లేరు పరివాహ ప్రాంతంలో వలస పక్షులు వచ్చు ప్రాంతాలలో ఈ వ్యాధి ప్రబలకుండా రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ ని ఏర్పాటు చేసి వ్యాధి పర్యవేక్షణ చేయడం జరుగుతోందని తెలిపారు. ఎలెర్ట్ జోన్ ప్రాంతంలో మినహా, మిగిలిన ప్రాంతాలలో ఉడకబెట్టిన గ్రుడ్లు, మాంసాన్ని నిరభ్యంగా నిస్సంకోచంగా వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. బయో-సెక్యూరిటీని పాటించడానికి కోళ్ల వాహనాల కదలికను పరిమితం చేయడానికి రెడ్ జోన్లో 2 చెక్పోస్టులు, ఆరెంజ్ జోన్లో 4 చెక్పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కోళ్లు, కోళ్ల గుడ్లు, కోళ్ల దాణా వ్యాధి సోకిన ప్రదేశానికి మరియు బయటకు రాకుండా నిరోధించడానికి చెక్ పోస్టుల వద్ద నిఘా ఉంచడం జరిగిందన్నారు. కోళ్ల కార్మికులు, ప్రభావిత ప్రాంతాల నివాసితులను క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసేందుకు జిల్లా వైద్యాధికారికి ఆదేశాలను ఇవ్వడం జరిగిందన్నారు. అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని ఫిబ్రవరి 13 నాటికి వ్యాధి సోకిన వాటిని తొలగించి ఖననం చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## విలువిద్యలో ద్వితీయ స్థానం సాధించిన సర్లే పల్లె లావణ్య రెడ్డి



శిరివెళ్ల : మండల కేంద్రంలోని ప్రజాశక్తి దినపత్రిక సీనియర్ విలేఖరి సల్లేపల్లిమల్లికార్జున రెడ్డి పెద్ద కుమార్తె సర్వేపల్లి లావణ్య రెడ్డి విలువ విద్యలో తిరుగులేని విజేతగా జైత్రయాత్ర కొనసాగిస్తున్నారు విలువిద్య పోటీలలో మండల డివిజన్ జిల్లా స్థాయిలో ఎక్కడ పోటీలు జరిగినా అక్కడ విజేతగా నిలుస్తూ ప్రాచీన విలువిద్యకు జీవం పోస్తూ అబ్బుర పరుస్తున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మాన్యం జిల్లా పార్వతీపురంలో జరిగిన విలువిద్య పోటీలలో వందలాదిగా హాజరైన క్రీడాకారులలో మేటిగా నిలిచింది. గురి తప్పని తన బాణంతో చిచ్చర పిడుగులా ద్వితీయ స్థానం కైవసం చేసుకుని శిరివెళ్ల కస్తూరిబా పాఠశాలకు మరియు కర్నూలు నంద్యాల ఉమ్మడి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చింది. విలువిద్యలో బాణం ఎక్కుపెడితే గురి తప్పడం లేదని భవిష్యత్తులో విలువిద్యకు మరింత పదును పెట్టి ప్రాచీన యుద్ధ కళకు జీవం నింపాలని పలువురు ప్రముఖులు ఉపాధ్యాయులు అభినందించారు అండర్ 14 విలువిద్య పోటీలలో ద్వితీయ స్థానం కైవసం చేసుకోవడంతో ప్రోత్సహక బహుమతులు ప్రశంస పత్రాలను సల్లెపల్లి లావణ్య రెడ్డికి అందజేసి అభినందించారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

### ఏఎన్ యు విసి గంగాధర్ రావు



గుంటూరు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 12 పల్లె వెలుగు ఏపీ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను బుధవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ గంగాధర్ రావు ఆవిష్కరించారు. ఈ సందరరేగా విచ్చేసిన జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ రత్న శిలామణి, రిజిస్ట్రార్ సింహాచలం, దూరవిద్య డైరెక్టర్ వెంకటేశ్వరరావు,టి ఎన్ టి యు సి నాయకులు రమణ, వికాస్ ప్రెసిడెంట్ ప్రసాద్, సెక్రెటరీ జె.శ్రీను, ట్రెజరర్ నూతక్కి వెంకటేశ్వర్లు, ఏపీ.ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్, మీడియా ఓనర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎస్.వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు నంబూరు రాంబాబు, బుల్లా. మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును కలిసిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ దంపతులు



ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 12 పల్లె వెలుగు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ను బుధవారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ భార్గవ్ రామ్ దంపతులు మర్యాదపూర్వం కలిశారు ఈ సందరరేగా వారు ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ను అభివ ృద్ధి చేయాలని నిరుద్యోగ సమస్య నిర్మూలనకు ఆళ్లగడ్డలో ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ను ఎమ్మెల్యే కోరారు వారి వినతి పట్ల కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.




## మొక్కలను సంరక్షించుకునే బాధ్యత మనందరిది..

వెలుగోడు ఫిబ్రవరి 12 పల్లె వెలుగు వెలుగోడు పట్టణంలోని ఐదవ సచివాలయం నందు పల్లెవనం కార్యక్రమంలో భాగంగా శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి మండల అధ్యక్షులు అన్నారపు శేషి రెడ్డి ఆధ్వర్యంలో. వెలుగోడులో ఐదవ సచివాలయం పక్కన పార్కులో మొక్కలు నాటడం జరిగింది. డాక్టర్ జాకీర్ హుస్సేన్ వారు మాట్లాడుతూ ప్రక ృతిలో చెట్లు ఒక భాగం వాటిని సంరక్షించుకునే బాధ్యత మనందరిదీ అని అన్నారు. ఇందులోఎంపీడీవో మధుసూదన్ రెడ్డి. జనసేన నాయకులు షాలు భాష అభిమన్యుడు టిడిపి మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం గారు హంజా టిడిపి నాయకులు ఫారెస్ట్ అధికారులు. కార్యకరలు పాల్గొనడం జరిగింది





## కౌలు రైతులకు సంక్షేమ, సమగ్ర చట్టం తీసుకురావాలి.



దేవనకొండ పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 12:- కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తూ, బ్యాంకు రుణాలు ఇవ్వాలని, కౌలు రైతులకు సంక్షేమం కోసం సమగ్ర చట్టం తీసుకు రావాలని సిపిఐ మండల కార్యదర్శి ఎమ్. నరసారావు, కౌలు రైతు సంఘం నాయకులు కోదండ, మహమ్మద్ లు డిమాండ్ చేశారు. ఈసందరరేగా సిపిఐ,ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ ఏ.ఎమ్.ప్రసాద్ రాజు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... కౌలు రైతుల రక్షణ, సంక్షేమం కోసం నూతన సమగ్రమైన చట్టాన్ని వెంటనే తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో చోటు చేసుకున్న మార్పుల నేపథ్యంలో కౌలు రైతులకు గణనీయమైన సంఖ్యలో పంటలు పండిస్తున్నారని గుర్తు చేశారు. కౌలు గుర్తింపు కార్డు పొందలేని కౌలు రైతులకు కౌలు మిత్ర గ్రూపు ఏర్పాటు చేసి వడ్డీలేని పంట రుణాలు అందించాలన్నారు. భూమిలేని కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం కింద తక్షణమే 20 వేలు పెట్టుబడి సాయం అందించాలన్నారు. ఇటీవల కాలంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతులు,కౌలు రైతులకు తక్షణమే ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, రైతు సంఘం నాయకులు బాబు,బాషా, రమేషు, లక్ష్మయ్య, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# దేశ,రాష్ట్ర అభివృద్ధి ప్రధాని మోది తోనే సాధ్యం





**...ప్రపంచదేశాలు చూసేలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారు**
**...రాష్ట్ర అభివృద్ధికి వరదలా నిధులు ఇస్తున్నారు**
**...కృషా?పురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతా**
**...వైసిపి నుంచి బిజెపి లోకి భారీగా చేరికలు**
**-నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు.**

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 12. పల్లె వెలుగు ):దేశ,రాష్ట్రం అభివ ృద్ధి చెందాలంటే ప్రధాని నరేంద్ర మోడి తోనే సాధ్యమని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు పేర్కొన్నారు. గోస్పాడు మండలం ఎం.క ృషా? పురం గ్రామంలో వైసిపి కి చెందిన కార్యకర్తలు భారీగా జిల్లా అధ్యక్షులు అభిరుచి మదు సమక్షంలో పార్టీలో చేరారు.గ్రామానికి చెందిన శివరామి రెడ్డి,ఇంద్రసేనా రెడ్డి,వడ్ల పెద్ద ఆచారి,వడ్ల చెన్న కేశవ ఆచారి,శంకర్ రెడ్డి,మల్లు శంకర్ రెడ్డి,సింగం రామచంద్రా రెడ్డి,గుండం నరసింహారెడ్డి,శ్రీనివాస రెడ్డి,దండే చంద్ర శేఖర్ రెడ్డి,ఎస్ కన్నయ్య, సి ఈశ్వరయ్య,గుండం లక్ష్మి కాంతరెడ్డి,హుస్సేన్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,అమరేశ్వర రెడ్డి,రామక ృషా? రెడ్డి,గోపాల ఆచారి,సుబ్రమణ్య ఆచారి బిజెపి లో చేరారు.అంతకుముందు జిల్లా అధ్యక్షులు అభిరుచి మదు గ్రామానికి చేరుకోవడంతో ఘన స్వాగతం పలికారు.గ్రామంలో రోడ్డు వెంట పూలవర్షం కురిపిస్తూ భారీ పూలమాలలు వేసి,పుష్పగుచ్ఛాలు అందించారు.గ్రామంలో మహిళలు ఆయన వద్దకు వెళ్లి ఎన్నో సమస్యలు ఎదురుకుంతున్నామని ఆయన ద ృష్టికి తీసుకొచ్చారు.గ్రామంలో సమస్యలు అన్నా నేతలు పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆరోపించారు.రోడ్లు,కాల్వలు లేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన సభలో ఆయన పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్రం అభివ ృద్ధి చెందాలంటే ప్రధాని నరేంద్ర మోడీతో సాధ్యం అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రం నుంచి నిధులు వరదలా వస్తున్నాయని అన్నారు.ప్రపంచదేశాలు చూసే విధంగా రాష్ట్ర అభివ ృద్ధికి నిధులు ఇస్తున్నారని అన్నారు.గ్రామీణ ప్రాంతాలు అభివ ృద్ధి చెందాలని బిజెపి లక్షం అన్నారు.పెదలకోసం బిజెపి ప్రభుత్వం ఎన్నో పథకాలు అందిస్తుందని అన్నారు.ప్రధాని మోది చరిస్మాతో డిల్లీ పీఠం దక్కించుకొని ,ఆర్యవైశ్య మహిళకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వడం గర్వకారణం మన్నారు.బిజెపి పార్టీని నమ్ముకున్నవారికి కుటుంబంలో వ్యక్తులుగా భావిస్తారని అన్నారు.పార్టీని నమ్ముకున్నవారికి పనితీరును బట్టి పదవులు వస్తాయని అన్నారు.నంద్యాలలో బిజెపి పార్టీ బలోపేతానికి క ృషి చేయడానికి అప్పటి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి ఆదేశాల మేరకు కార్య కర్త స్థాయినుంచి జిల్లా అధ్యక్ష పదవి లభించిందని అన్నారు.బిజెపి పెద్దలతో మాట్లాడి క ృషా? పురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు.గ్రామ అభివ ృద్ధితో పాటు బిజెపి పథకాలు ప్రతి పేద వారికి అందేవిధంగా ఒక ప్రణాళిక ప్రకారం అందించేవిధంగా చూస్తానని అన్నారు.పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తానని అన్నారు.నంద్యాల నియోజక వర్గంలో భారీ చేరికలు ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల అధ్యక్షులు మదు గోపాల్,చల్లా మదు, కశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## చిన్నపత్రికలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మరింత ప్రచారం కల్పించాలి

## యూనియన్ అన్నీ ఏకతాటిపైకి రావాలి

**- సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి**
**ఏపీఎస్ఎస్ డైరీని ఆవిష్కరించిన మంత్రి కొలుసు పార్థసారథి**
**త్వరలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని పాత్రికేయులకు మంత్రి హామీ...!**



అమరావతి, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 12 పల్లె వెలుగు: రాష్ట్రంలోని చిన్నపత్రికలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మరింత ప్రచారం కల్పించడంతో పాటు లబ్ధిదారులకు వాటి సమాచారాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు, గ ృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. బుధవారం సాయంత్రం వెలగపూడిలోని సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం 2025 డైరీని మంత్రి పార్థసారథి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం పనితీరుపై ఎప్పుడూ విమర్శలే కాకుండా.... సంక్షేమ పథకాలపై పూర్తిస్థాయిలో ప్రత్యేక కథనాలు రాయడం వల్ల లబ్ధిదారుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుందని మంత్రి పార్థసారథి అభిప్రాయపడ్డారు. చిన్నపత్రికలు ప్రధానంగా మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాలలో ప్రాచుర్యంలో ఉన్నందున ఆయా జిల్లా ప్రజలకు మరింత చేరువ కావడానికి క ృషి చేయాలన్నారు. నిజాలను వెలుగులోకి తీసుకురావడంలో పత్రికలు పోషిస్తున్న పాత్ర ఎంతో అభినందనీయమని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో కొంతమంది స్వప్రయోజనాలకోసం ప్రాకుల్లాడుతూ.. తమకు ఇష్టంవచ్చినట్లు వార్తా కథనాలు ప్రచురిస్తూ.. ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాల్లో ముందున్నారని, అలాంటి వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని చురకలు అంటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా రాష్ట్రంలోని ప్రతికల అభివ ృద్ధికి ప్రత్యేక కార్యాచరణను అమలు చేయాలన్నా క ృత నిశ్చయంతో ఉన్నారని.. అందుకు సంబంధించిన శు భవార్త మీరంతా త్వరలో వింటారని మంత్రి అన్నారు. గడచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో వార్తాపత్రికలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్న విషయాన్ని మంత్రి కొలుసు పార్థసారథి ఈ సందరరేగా గుర్తు చేశారు. పత్రికలంటే సీఎం చంద్రబాబుకు ఎంతో గౌరవమని, పాత్రికేయులకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ఆయన ఉన్నారని అన్నారు. ప్రభుత్వంపై ఏదైనా వ్యతిరేకమైన కథనం ప్రచురించినట్లయితే.. దానిపై పూర్తిస్థాయిలో విచారణ చేయించే తత్వం ముఖ్యమంత్రిదని.. గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వంపై విమర్శలు చేస్తే.. వారిని జైలుకు పంపిన దాఖలాలు ఉన్నాయని మంత్రి కొలుసు పార్థసారథి వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో రకరకాల పేర్లతో లెక్కకు మించి ఎన్నో జర్నలిస్టుల యూనియన్లు ఉన్నాయని.. యూనియన్‌లు అంతా కలిసికట్టుగా ఏకతాటిపైకి వస్తే.. ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడానికి ఎంతో సులువుగా ఉంటుందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఇబ్బడి ముబ్బడిగా యూనియన్‌లు ఉంటంతో... పరిష్కారానికి ఆస్కారం ఉండటం లేదని... తద్వారా రాష్ట్రంలోని జర్నలిస్టు మిత్రుల సమస్యలు ఎక్కడవి అక్కడే నిలిచిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే సమస్యపై వివిధ సంఘాల పేరుతో ప్రభుత్వానికి వినతి ప్రతాలు ఇవ్వడం మూలంగా సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని మంత్రి అన్నారు. ఈ నేపథ్యంలో మీడియా స్నేహితులంతా... ఏకతాటిపైకి రావడం ఎంతో అవసరమని, అలా చేయడం వల్ల సుదీర్ఘకాలంగా అపరిష్క ృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం మరింత వేగవంతం అవతుందని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం డైరీ - 2025 ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్‌యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు కూర్మా ప్రసాద్ బాబు, ముఖ్య సలహాదారుడు వి.వి.వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రామ్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ ఉత్పాదకత దినోత్సవం





నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 12. పల్లె వెలుగు ):నంద్యాల రామక ృష? డిగ్రీ కళాశాల నందు బుధవారం నాడు జాతీయ ఉత్పాదకత దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామక ృషా?రెడ్డి, కళాశాల అధ్యాపకులు ఇంతియాజ్ అహ్మద్ , వెంకట్రావు మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామక ృషా?రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉత్పాదకత సంస్కృతిని ప్రోత్సహించడానికి భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 12న జాతీయ ఉత్పాదకత దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఫిబ్రవరి 12 నుండి 18 వరకు జరుపుకునే జాతీయ ఉత్పాదకత వారం 2025 యొక్క థీమ్ “ఆలోచనల నుండి ప్రభావం వరకు: పోటీ స్టార్టప్ల కోసం మేధో సంపత్తిని రక్షించడం”. ఈ థీమ్ ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో ఉత్పాదకతను పెంచడంలో క ృత్రిమ మేధస్సు పోషించే ముఖ్యమైన పాత్రను హైలైట్ చేస్తుంది.ఇటీవలి సంవత్సరాలలో ఆధారిత వ్యవస్థలు మరియు సాధనాల వాడకం బాగా ప్రాచుర్యం పొందింది మరియు వ్యాపారాలు నిర్వహించే మరియు వాటి ప్రక్రియలను నిర్వహించే విధానంలో ఇది విప్లవాత్మక మార్పులు తెచ్చింది. రొటీన్ పనులను ఆటోమేట్ చేయడానికి, సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి మరియు మానవ తప్పిదాలను తగ్గించడానికి సాంకేతికత అత్యంత ప్రభావవంతమైన సాధనంగా నిరూపించబడింది. ఇది ఉత్పాదకతలో గణనీయమైన మెరుగుదలలకు దారితీసింది, ఇది చివరికి ఆర్థిక వ ృద్ధి మరియు అభివ ృద్ధికి దారితీస్తుంది అని తెలిపారు.కళాశాల అధ్యాపకులు ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ 1958 మనము జాతీయ ఉత్పాదక దినోత్సవం కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 12వ తేదీన జరుపుకుంటున్నాము, మనము ఎటువంటి ఉత్పత్తిలో అయినా నాణ్యత అనేది ముఖ్యం, నా మీద సరిగా లేకపోతే ఆ ఉత్పత్తి విఫలమవుతుంది.జాతీయ ఉత్పాదకత దినోత్సవం ఉత్పాదకత, ఆవిష్కరణ మరియు సామర్థ్యం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. వనరుల వినియోగాన్ని పెంచుకుంటూ ఉత్పత్తిని పెంచడానికి ఉత్పాదకతపై అవగాహన పెంచడం చాలా ముఖ్యం. భారతదేశం ప్రపంచ నాయకుడిగా ఎదగడానికి భారత ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలలో నాణ్యత, సామర్థ్యం మరియు పోటీతత్వాన్ని మెరుగుపరచడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం జాతీయ ఉత్పాదకత దినోత్సవం మరియు జాతీయ ఉత్పాదకత వారం యొక్క లక్ష్యం అని తెలియజేశారు.కళాశాల అధ్యాపకులు వెంకటరావుగారు మాట్లాడుతూ జాతీయ ఉత్పాదక దినోత్సవం వాన్ని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 12వ తేదీన జరుపుకుంటాము.ఫిబ్రవరి 12, 1958న, భారత జాతీయ ఉత్పాదకత మండలి సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం , 1860 కింద నమోదు చేయబడింది. కౌన్సిల్ స్థాపనకు గుర్తుగా, దాని సభ్యులు ప్రతి సంవత్సరం అదే రోజున జాతీయ ఉత్పాదకత దినోత్సవాన్ని పాటించాలని నిర?యించుకున్నారు. కాబట్టి, ప్రజలు తమ పనిలో మరింత ఉత్పాదకత కలిగి ఉండేలా ప్రోత్సహించడమే కాకుండా, జాతీయ ఉత్పాదకత దినోత్సవం జాతీయ ఉత్పాదకత మండలి స్థాపన వార్షికోత్సవాన్ని కూడా జరుపుకుంటుంది.భారతదేశ ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలలో నాణ్యత, సామర్థ్యం, పోటీతత్వాన్ని మెరుగుపరచడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం జాతీయ ఉత్పాదకత దినోత్సవం మరియు జాతీయ ఉత్పాదకత వారోత్సవాల ముఖ్య లక్ష్యం అని తెలిపారు.చివరకు ఈ కార్యక్రమం జాతీయ గేయ ఆలాపనతో ముగిసింది.



## విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం



దొర్నిపాడు ఫిబ్రవరి 12 పల్లె వెలుగు మండల కేంద్రమైన దొర్నిపాడు అంకాలమ్మ గుడి సమీపంలో గల ఆర్ఎంపి వైద్యుడు నాగేంద్ర ఆధ్వర్యంలో నంద్యాల శాంతిరాం వైద్యశాలకు చెందిన గుండె వైద్య నిపుణులు జి షేక్షావలివారి సిబ్బంది గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనట్లు డాక్టర్ తెలిపారు ,ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గుండెకు సంబంధించి సుమారు 250 మందికి పరీక్ష నిర్వహించి ఆపరేషన్ అవసరమైన వారిని 14 మందిని రిఫర్ చేయడం జరిగిందన్నారు అదేవిధంగా 50 మంది కికంటి పరీక్షలు ఆపరేషన్ కు సంబంధించి పదిమందిని రిపేర్ చేశామన్నారు ఈసీజీ 2%ూ% ఎ కో పరీక్షలు150 మందికి చేసాము అన్నారు ఈ కార్యక్రమంలో శాంతిరం వైద్యశాల సిబ్బంది ఆర్ఎంపి వైద్య సిబ్బంది దివ్య ,ఈశ్వరమ్మ ప్రజలు పాల్గొన్నారు



## మొదటి ప్రాధాన్యత ఓటు శ్రీ పేరా బత్తుల రాజశేఖర్ వేయండి

బిక్కవోలు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 12పల్లె వెలుగు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కూటమి అభ్యర్థి శ్రీ పేరాబత్తుల రాజశేఖర%శీ% మొదటి (“1”) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవల్సినదిగా పట్టుభద్రుల ఓటర్లను కోరుతూ బలభద్రపురంలో ఇంటింటికి వెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి.బిక్కవోలు మండలం బలభద్రపురంలో ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ



ఎన్నికలు సందర్భంగా ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి శ్రీ పేరాబత్తుల రాజశేఖర%శీ%కి మొదటి (“1”) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవాల్సినదిగా పట్టుభద్రుల ఓటర్లను కోరుతూ ఇంటింటికి వెళ్ళి కర పత్రములను అందచేసిన అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు నల్లమిల్లి రామక ృషా?రెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్ డి ఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కొత్త రేషన్ కార్డుల కోసం అప్లికేషన్లు..

### పడిగాపులు గాస్తున్న దరఖాస్తు దారులు..

**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 పల్లె వెలుగు**


మంగపేట్ న్యూస్ : ప్రజలుకొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రజలు మీ సేవా కేంద్రాల్లో పడిగాపులు పడుతున్నారు. ప్రభుత్వం ఇటీవల జరిగిన గ్రామ సభల్లో 4 పథకాలకు సంబంధించి అర్హుల పేర్లు ప్రకటించడంతో పేర్లు రాని వారు సభల్లో అధికారులను నిలదీశారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఇది నిరంతర ప్రక్రియ అని ప్రకటించింది. దీంతో అర్హులు ఎవరైనా ఉంటే మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించడంతో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు దారులు మీ-సేవ కేంద్రాలకు పరుగులు పెట్టారు. ఆన్లైన్ లో ఇంకా ఆప్షన్ రాలేదని మీ సేవ నిర్వాహకులు చెప్పడంతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. మీ-సేవలో కొత్త దరఖాస్తులు స్వీకరించడానికి ఆప్షన్ లేకపోవడంతో ప్రజలు రెవెన్యూ, ఎంపీడీవో కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గందరగోళంలో దరఖాస్తుదారులు.. ఫిబ్రవరి 7 నుండి కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించేందుకు మీ - సేవ వెబ్‌సైట్‌లో ఆప్షన్ అందు బాటులో ఉంచాలని పౌర సరఫరాల శాఖ మీ - సేవ కేంద్రాల అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో అదే రోజు రాత్రి నుంచి వెబ్‌సైట్‌లో ఆప్షన్‌ను ఉంచారు. విషయం తెలుసుకున్న ప్రజలు ఫిబ్రవరి 8 నుండి మీ - సేవ కేంద్రాలకు వెల్లి దరఖాస్తుల కోసం పడిగాపులు పడుతున్నారు.



కొత్త రేషన్ కార్డుల కోసం కులగణన, ప్రజాపాలన, ప్రజా వాణిలలో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని అధికారులంటున్నారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్నామని వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు.

## ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి : తుల రవి

**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 పల్లె వెలుగు**



ములుగు జిల్లాలో గల ఏటునాగారం మరియు వాజేడు మండల కేంద్రంలో నడుస్తున్న ఐటిఐ లో ప్రతిసంవత్సరము ఉత్తీర్ణులవుతున్న విద్యార్థులు ఉత్తిర?త సర్టిఫికెట్లు వచ్చిన వెంటనే ములుగు జిల్లాలోని ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీ టి. తుల రవి ఒక ప్రకటన తెలిపినారు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ విద్యార్థి ఎక్కడ ఉన్న ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని "%షుషు.వఎజూశ్రీశీఎవత్. వశ్రీఖఅస్త్రఋ.స్త్రశీజ.ఱఅ%" అనే %షవఎ జూశీత్మీఋశ్రీ% లో చేసుకోవాలని ఆయన కోరినారు. ములుగు జిల్లాలోని విద్యార్థులు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా ఎంతో లాభం జరుగుతుందని, ఏ ఉద్యోగం పొందడానికైనా రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని, ప్రైవేట్ సంస్థలో అయినా ప్రభుత్వ ఉద్యోగం పొందడంలో కూడా ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో నమోదు చేసుకోవడంతో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని ఎంప్లాయిమెంట్ అధికారి టి. తుల రవి నిరుద్యోగ యువతీ యువకులకు తెలిపినారు

## పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

### -జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ములుగుజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ రోజు జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో




**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 పల్లె వెలుగు** త్వరలో ములుగు జిల్లాలో నిర్వహించబోయే గ్రామపంచాయతీ ఎన్నికల కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమాలకు లోబడి, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా ఎన్నికల కార్యక్రమాన్ని రిటర్నింగ్ అధికారులు నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి ఒంటేరు దేవరాజ్ తెలిపారు. మంగళవారం ములుగు కలెక్టర్ కానారేన్స్ హాల్ లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల సంబంధించి మొదటి దశ లో నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం , పోటీలో ఉండే అభ్యర్థుల జాబితాను తయారు చేయడం మరియు రెండవ దశలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ అనంతరం ఉపసర్పంచ్ రాష్ట్ర ఎన్నికల కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమాలకు లోబడి నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాస్థాయి ట్రైనర్స్ తెలియజేసిన అంశాలను సంపూర? అవగాహన చేసుకుని నామినేషన్ల స్వీకరణ సందరరేలో మరియు నామినేషన్ల పరిశీలన సందరరేలో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తులు కేటాయించిన సందరరేలో పోలింగ్ ప్రక్రియ నిర్వహించడం, కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించడం, ఎన్నికల ఫలితాల అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక తదితర విషయాలను ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా నిర్వహించారని గ్రామపంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ మరియు సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎంపీడీఓ రామకృష?, మల్లంపల్లి ఎంపీడీఓ రహీముద్దీన్,, జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్లు శిరుప సతీష్ కుమార్, ఎండి హమీద్, డి సూర్యనారాయణ ,ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎం శ్రీకాంత్, ఎల్ రమేష్, ఎం మధు, టి రాజేష్, ఏ రవీందర్, పాల్గొన్నారు



## "జె ఇ ఇ ఫలితాలలో న్యూక్లియస్ కళాశాల అద్వితీయ విజయం విద్యార్థులకు అభినందనలు"




**నంద్యాల పల్లె వెలుగు అగ్రికల్చర్ రిపోర్టర్ ఫిబ్రవరి 12:**-జె ఇ ఇ ఫలితాల సందరరేగా ఉత్తమ జేఈఈ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఎస్ మురళీధర్ రెడ్డి అభినందించారు. వారు మాట్లాడుతూ.. ఉత్తమ విద్య కోసం ఇక నుండి విద్యార్థుల తల్లిదండ్రులు వ్యయప్రయాసల కోర్చి దూర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం లేదని నంద్యాల న్యూక్లియస్ అకాడమీ ద్వారా సీనియర్ %చీజుజు% / జె ఇ ఇ ఫ్యాకల్టీ ని ఏర్పాటు చేసి ఉత్తమ శిక్షణను అందజేస్తున్నారు కనుక విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కళాశాల డైరెక్టర్ %చీ ఎ% వాసుదేవ రెడ్డిగారు మాట్లాడతూ ప్రతి సంవత్సరం అత్యుత్తమ జాతీయ స్థాయి ర్యాంకులను సాధించడం న్యూక్లియస్ కు సంప్రదాయం గా మారిందని, భవిష్యత్తు లో న్యూక్లియస్ మరింత ఎక్కువ మంది ఐఐటియన్లను నంద్యాల నుండి తయారు చేస్తుందని తెలిపారు. కళాశాల సలహాదారులు శ్రీనివాసరెడ్డి గారు మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులు దూరప్రాంతాలలో ఉన్న విద్యాసంస్థలలో అధిక ఫీజులు చెల్లించి చేరుతున్నారని, మన ప్రాంతంలో మిగిలిన కొద్దిమంది విద్యార్థులతోనే ఆశ్చర్య పోయే అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నామని , తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో %జీజుజు% అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అద్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు భాష సాహిత్యన్ని కాపాడుకోవాలి




**హైదరాబాద్, ఫిబ్రవరి 12. పల్లె వెలుగు :** కణిక సాహిత్యం సామాజిక సేవ విద్యారంగ వేదిక, వ్యవస్థాపక అధ్యక్షురాలు ప్రముఖ రచయిత్రి రమదేవి కులకరి?, ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహించే కవితలు పోటీలో నిర్వాహకులు, సాయి స్రవంతి జాదవ్, దేవులపల్లి రమేశ్, ఈవారం మగువా..ఓ మగువా! "నేను బడికి వెళ్తాను నాన్న" కవితల పోటీలో ప్రథమ స్థానంలో పి.పద్మావతి, ద్వితీయ స్థానంలో యం.వీర కుమారి,త ృతీయ స్థానంలో డి.లక్ష్మి పద్మజ,డా. బి. సుధాకర్,ఈ వారం విజేతలుగా నిలిచారని రమాదేవి కులకరి? పేర్కొన్నారు. రమాదేవి మాట్లాడుతూ..తెలుగు సాహిత్యం తెలుగు బాషను మన తెలుగు బాషను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.మా సంస్థ నుండి, సాహిత్య పరంగా మరియు విద్యాపరంగా విద్యార్థులకు మోటివేషన్ క్లాసుల ద్వారా సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులు,తదితరులు పాల్గొన్నారు.

## గూబగుండంలో నరసింహ స్వామి పారువేట పల్లకికి భక్తులపూజలు

**ఆళ్లగడ్డ ప్రతి నిధి ఫిబ్రవరి 12 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలం గూబగుండం గ్రామంలో బుధవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పారువేట పల్లకి భక్తులు విశేష పూజలు నిర్వహించారు పట్టణంలోని చింతకుంట నుండి గూబ గుండం గ్రామానికి విచ్చేసిన శ్రీ స్వామివారి పారు వేట పల్లకికి గ్రామ పెద్దలు భక్తులు భాజా భజంత్రీలు మేళతాళాలతో స్వామివారికి ఘన స్వాగతం పలికారు స్థానిక మట్ట వారి వీధిలో సాయంత్రం పారువేట పల్లకికి ఉత్సవ తెలుపుదారులు పూజలు నిర్వహించారు



## పందిపాడు,ఇందిరమ్మ కాలనీ ప్రజలకు నీళ్లు అందించండి మహాప్రభో

### కర్నూలు మున్సిపల్ కమిషనర్ కి విజ్ఞప్తి



**కర్నూలు పల్లె వెలుగు** కర్నూలు నగరం,కల్లూరు మండలంలో నీ శ్రీ గోడల వీరాంజనేయ స్వామి గుడి దగ్గర గత 15సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్నారు.అయితే కాలనీ ఏర్పడి నుంచి కనీస మౌలిక సదుపాయాలు లేక కాలనీవాసులు ఎంతో తీవ్రఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వాలు ఎన్నో మారినకానీ కాలనీ అభివృద్ధికి మాత్రం నోచుకోలేదు.వర్షాకాలం వచ్చిందంటే నడవడానికి ఎంతో ఇబ్బంది పడుతూ బయటకు వెళ్లలేక పనులు చేసుకోలేక చాలా ఇబ్బందిగా ఉంటుంది. కాలనీవాసులు పనిచేస్తే తప్ప ఇంట్లో పూట కూడా గడవదు.గత ప్రభుత్వంలో నీళ్ళకి ఆరు మోటర్లు తవ్వించగా, ప్రస్తుతం మూడు మాత్రమే పనిచేస్తున్నాయని దీంతో ప్రజలలు నీటి సమస్య ప్రధానంగా ఏర్పడిందని కాలనీ అభివ ృద్ధి కమిటీ బ ృందం రాము,అన్వర్ భాష,శేఖర్,నాగరాజు,మౌలాలి,కాలనీవాసులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాబోయేది ఎండాకాలం కనగా ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు.కావున నగర పాలక సంస్థ కమిషనర్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.రిపేరిలో ఉన్న మోటార్లను మరమ్మత్తులు చేయాలనీ,అంతవరకు కనీసం మంచినీళ్ల ట్యాంకర్ లను సరఫరా చేయాలనీ వారు కోరారు.

## యూత్ ప్రోగ్రామ్స్ సద్వినియోగం చేసుకోవాలి




**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 12 . పల్లె వెలుగు :**నెహ్రూ యువ కేంద్ర కర్నూలు ఆద్వర్యం లో ఇంటర్ డిస్ట్రిక్ట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం ఘనంగా రామక ృష? డిగ్రీ కాలేజీ లో నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథిగా శ్రీ రామక ృష? విద్యా సంస్థల చైర్మన్ రామక ృష? రెడ్డి , యుగేందేర్ జీ ప్రంథ్య కర్యకరిని సాధస్యుడు,విష? వర్ధన్ రెడ్డి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ విశ్వ హిందూ పరిషద్,రాహుల్ గిరి రెడ్డి డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్, కర్నూలు,సుద్దాల ఎంకన్న వచ్చారు.మొదటగా ఇంటర్ డిస్ట్రిక్ట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం కోసం శ్రీకాకుళం నుండి వచ్చిన విద్యార్థులు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విధ్యార్థులు మట్లాడుతూ ఇంతటి మంచి అవకాశం కల్పించిన కృతజ్ఞత తెలిపారు.వారికోసం మంచి వసతి కలిపించిన రామక ృష? డిగ్రీ కాలేజీ యాజమాన్యం గురించి మాట్లాడుతూ చాలా చక్కగా చూసుకున్నారు అని వివరించారు.అనంతరం రాహుల్ గిరి రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చాలా ఉంటాయి యువత ముందుకు రావాలి అని పిలుపు ఇచ్చారు.అనంతరం సుద్దాల అంకాన్న మాట్లాడుతూ మనం చేసే మంచి పనులు ఎప్పటికీ గుర్తుంటాయి అందుకే యువత మంచి పనులు చేయడానికి ముందుకి రావాలి అని చెప్పారు.అనంతరం విష? వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి యూత్ ప్రోగ్రామ్స్ వల్ల చాలా ఉపయోగాలు ఉంటాయి వాటిని సద్వినియోగం చేసుకోవాలి అని చెప్పారు,అనంతరం యుగంధర్ జీ సంభాషిస్తూ యువతను చూస్తే చాలా ఆనందంగా ఉందని తప్పకుండా ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆశీర్వదించారు. అనంతరం రామక ృష? విద్యా సంస్థల చైర్మన్ శ్రీ రామక ృష? రెడ్డి మాట్లాడుతూ దేశం యొక్క గొప్పతనం గురించి వివరించారు.చక్కగా పిల్లల్ని ఉత్తజపరచడానికి గొప్ప కథలు చెప్పారు ఎంతో సూర్తిదాయకంగా మాట్లాడారు మన దేశం యొక్క విలువలు మరియు చదువు గురించి చెప్పారు.ఎన్ఈపి యొక్క గొప్పతనం గురించి కూడా చక్కగా చెప్పారు.అది పిల్లలకు మంచి సూచనలు ఇస్తుంది అని తెలిపారు.అనంతరం ఎన్వైకే బ ృందం రామక ృష? రెడ్డి ని ఘణంగా సన్మానించారు.మరియు ముఖ్య అతిథి చేతులమీదుగా యుగందర్ జీ ని విష?వర్ధన్ రెడ్డి ని అలాగే ఇంటర్ డిస్ట్రిక్ట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం లో భాగంగా రామక ృష? డిగ్రీ కాలేజీ అధ్యాపకులను సన్మానించారు..ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి బ ృందం నాగేశ్వర్ ,బ్రహ్మం ,సురేష్ మరియు నవీన్ రాత్రి పగలు క ృషి చేశారు.ఈ కార్యక్రమం విజయవంతంగా సాగడానికి కాలేజీ వాలంటీర్లు క ృషి చేశారు వాళ్ళకి చిన్న జ్ఞాపిక బహుమతి గా ఇచ్చారు.తర్వాత ఓట్ ఆఫ్ థాంక్స్ చెప్పి జాతీయ గీతం తో కార్యక్రమం ముగిసింది.

## స్వదేశీ మరియు విదేశీ కార్పోరేట్ అనుకూల బడ్జెట్ను వ్యతిరేకించండి

### వామపక్ష పార్టీల పిలుపు



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 12 . పల్లె వెలుగు** ఇటీవల కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులోప్రవేశపెట్టిన బడ్జెట్, బడా కార్పోరేట్ వ్యక్తులకు అనుకూలమైన బడ్జెట్ అని వామపక్ష పార్టీల నాయకులు విమర్శించారు.బుధవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో లక్ష్మణ్ అధ్యక్షతన సమావేశం జరిగింది .ఈ సందరరేగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మధ్యతరగతి వర్గాలకు వారికి ఆదాయపన్నులో మినాయింపు కేవలం ఢిల్లీ ఎన్నికలను ద ృష్టిలో పెట్టుకొని చేశారే తప్ప మిగిలిన రైతు కార్మిక శ్రామిక వర్గాలకు ఈ బడ్జెట్లో ఒరిగిందేమీ లేదని పై నాయకులు విమర్శించారు ఒకవైపు పెరుగుతున్న నిరుద్యోగ సమస్య పరిష్కారానికి మార్గాలు చూపించలేదని మరొకవైపు నిత్యం పెరుగుతున్న ధరలను నియంత్రించడానికి ఎలాంటి చర్యలు చూపించలేదని మరియు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో తగినంత నిధులు కేటాయించకపోవడం అలాగే ఏపీ విభజన చట్టంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని పై నాయకులు విమర్శించారు.పీ డీ ఎస్ యూ జిల్లా కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ పోలవరం రాజధాని అమరావతి అలాగే విశాఖ రైల్వే జోన్ కడప స్టీల్ ప్లాంట్ కు మరియు కేంద్ర విద్యాసంస్థలైన ట్రిబుల్ ఐటీ ఐఐఎం ఎయిమ్స్ సెంట్రల్ యూనివర్సిటీ గిరిజన యూనివర్సిటీ తదితర రంగాలకు బడ్జెట్లో కేటాయింపులు చేయకపోవడం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం మరియు ఏపీకి నూతన ప్రాజెక్టులు గాని రైల్వే లైను గాని కేటాయించకపోవడం బాధాకరమని పై నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.మొత్తంగా ఈ బడ్జెట్ బడా కార్పొరేటు సంపన్న వర్గాలకు మేలు చేసే బడ్జెట్ లాగా ఉందని పై నాయకులు విమర్శించారు రాష్ట్రవ్యాప్తంగా 10 వామపక్ష పార్టీలు బడ్జెట్ లో ఏపీకి జరిగిన అన్యాయాన్ని గతంలో ఇచ్చిన విభజన చట్టంలోని హామీలను నెరవేర్చాలని రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు కు పిలుపునివ్వడం జరిగింది ఈ సందరరేగా ఈనెల 16వ తేదీ అనగా ఆదివారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని ఈ సమావేశంలో నిర?యించడం జరిగింది.ఈ కార్యక్రమం లో సిపిఎం సీనియర్ నాయకులు మద్దులు,గౌస్,నరసింహ,బాల వెంకట్,వెంకట లింగం,రఫీ, రవిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇంటి స్థలం.. పక్కా ఇళ్లు ఇవ్వాలి




### అక్రిడిటేషన్లు తక్షణం మంజూరు చేయాలి
### హెల్త్ కార్డు.. ఇన్సూరెన్స్ కల్పించాలి
### – ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు

**కర్నూలు, ఫిబ్రవరి 12 . పల్లె వెలుగు** రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలం, పక్కా ఇళ్లు ఇవ్వాలని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు డిమాండ్ చేశారు. బుధవారం కర్నూలు నగరంలోని ఎస్టీయూ భవన్లో ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షుడు ఈఎన్ రాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన సుబ్బారావు మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన తరువాత నాటి టీడీపీ ప్రభుత్వం జర్నలిస్టుల పక్కా ఇళ్లు, సంక్షేమం కోసం రూ.100 కోట్లతో ప్రత్యేక నిధి కేటాయించిందని అన్నారు. అమరావతిలో రాష్ట్ర బ్యూరో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిర?యం తీసుకుందన్నారు. ఆ తరువాత వచ్చిన జగన్ ప్రభుత్వం ఐదేళ్లు ఐదేళ్లు పట్టించుకోలేదు... చివర్లో జర్నలిస్టుల ఇళ్ల పథక కింద 60:40 శాతం ఇళ్ల స్థలాలు కొనుగోలు నిధులు ఇస్తామన్నారు.. ఒక్క ఎకరా కొనుగోలు చేయలేదు అన్నారు. మళ్లీ టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఇటీవల సీఎం చంద్రబాబును కలవడం జరిగింది. దీనిపై ఓ కమిటీ వేస్తామని అన్నారు. జర్నలిస్టులకు పింఛన్ స్కీం అమలు చేయాలి, సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలి,ఇంటి స్థలాలు.. పక్కా ఇళ్లు, హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహాసభల నాటికి ప్రభుత్వం మంజూరు చేయకపోతే ఆందోళన కార్యచరణ తయారు చేస్తామని హెచ్చరించారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఉచిత విద్యా అందించాలని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ద ృష్టికి తీసుకెళ్లామని, సానుకూలంగా స్పందించారని అన్నారు. సంక్షేమ నిధి ఏర్పాటుపై జిల్లా కమిటీ ద ృష్టి సారించాలన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా యాజమాన్యం కూడా జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రభుత్వం ఇచ్చే ప్రకటనల్లో కొంత మొత్తం జర్నలిస్టుల సంక్షేమానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. దీనిపై పోరాటాలకు సిద్ద పడాలని అన్నారు. జర్నలిస్టులు కూడా కుటుంబం, భార్య పిల్లల సంక్షేమం, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా గౌరవ సలహాదారులు సుబ్బయ్య, ఐజేయూ అధ్యక్ష, కార్యదర్శులు ఈఎన్ రాజు, శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న, సీనియర్ జర్నలిస్టు హరికిషన్ తదితరులు మాట్లాడారు. అనంతరం రాష్ట్ర ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడిగా రెండవ పర్యాయం ఏకగ్రీవంగా ఎన్నికైన ఐవీ సుబ్బారావును ఘనంగా సత్కరించారు. అలాగే.. రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నికైన దేవేంద్ర, భీమన్న, మధులను సన్మానించారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి అంజి, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు శివ, స్వరూప్, నూర్, గిరి, ఎమ్మిగనూరు, మంత్రాలయం, పత్తికొండ అధ్యక్షులు



శ్రీనివాసులు, పరమేశ్ జయరాజ్, సాలురంగడు తదితరులు పాల్గొన్నారు.

**ఎలక్ట్రానిక్ మీడియా హడహక్ కమిటి కన్వీనర్ గా హరికిషన్** ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ కర్నూలు జిల్లా అడహాక్ కమిటీ కన్వీనర్ గా సీనియర్ జర్నలిస్టు హరికిషన్ ను రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు ప్రకటించారు. సభ్యులుగా సీనియర్ జర్నలిస్టులు మధు, సుంకన్న, శివలను ఎన్నుకున్నారు. ఈ కమిటీ జిల్లాలో పర్యటించి ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల అసోసియేషన్ కమిటీలు ఏర్పాటు చేయాలని, త్వరలోనే జిల్లా కమిటీ కూడా ఏర్పాటు చేయాలని సూచించారు.

**దివంగత చిన్నకు ఘన నివాళి:** ఇటీవల గుడెపోటుకు గురై హఠాన్మరణం చెందిన ఏబీఎన్ స్టాఫ్ కెమెరామెన్ జె. సురేంద్రబాబు (చిన్న)కు ఘనంగా నివాళులు అర్పించారు. చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అందించారు. చిన్న, ఇటివల గుండెపోటుతో మరణించిన విశాలాంధ్ర రిపోర్టర్ హనుమంతన్నల సేవలు కొనియాడారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు నాగరాజు తదితరులు చిన్న కుటుంబం సభ్యులను పరామర్శించారు.






## చిన్మయ మిషన్ పాఠశాలకు భవనాశి ట్రస్ట్ టీవీ బహూకరణ



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 12 . పల్లె వెలుగు** :నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో,స్థానిక చిన్మయ మిషన్ పాఠశాలకు,భవనాశి వెంకటసుబ్బయ్య శెట్టి,శ్రీమతి వెంకమ్మ ట్రస్ట్ తరపున,లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్,ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు భవనాశి నాగ మహేష్ తమ తండ్రి భవనాశి శ్రీరామమూర్తి జ్ఞాపకార్థం విద్యార్థులకు విద్యా బోధనలో ఉపయోగించడానికి పదివేల రూపాయల టెలివిజన్ బహూకరించారు. ఈ సందఠరేగా భవనాశి నాగ మహేష్ మాట్లాడుతూ తమ తండ్రి దివంగత భవనాశి శ్రీరామ్మూర్తి లయన్స్ క్లబ్ ద్వారా విశేష సేవలు అందించారని, వారి సూర్తితోనే తాము కూడా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్,జిల్లా చైర్మన్ భవనాశి నాగ మహేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజు,చిన్మయ మిషన్ స్కూల్ అధ్యక్షులు ఆంజనేయులు గుప్తా, కార్యదర్శి కశెట్టి కృష?మూర్తి, సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు బవిరిశెట్టి శ్రీకాంత్ ఉపాధ్యక్షులు కూరా ప్రసాద్, సంయుక్త కార్యదర్శి సందీప్,సభ్యులు మేడా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం




**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 12 . పల్లె వెలుగు** :సిరివెళ్ల (మండలం )ఎర్రగుంట్ల "ప్రాథమిక ఆరోగ్య కేంద్రం" నందు "ప్రధానమంత్రి మాత ృత్వసురక్ష యోజన "కార్యక్రమం క్రింద గఠిణీ స్త్రీలకు, స్థానిక డాక్టర్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక గైనకాలజస్ట్, ప్రత్యేక చికిత్సలు నిర్వహించారు, ఈ చికిత్స లకు హాజరయ్యే, గఠిణీ స్త్రీలకు, వారివెంట వచ్చు సహాయకులకు,"స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్"ఆధ్వర్యంలో భోజన వసతిని ఏర్పాటు చేశారు. ఈ భోజన వసతి సదుపాయాన్ని నంద్యాల వాస్తవ్యులు ముక్కమల్ల మహేష్ బాబు ధర్మపత్నిలక్ష్మి కుమారి వారి కుమారుడు జితేంద్ర కుమార్తె అల్లుడుగారు హారిక రిషిక్ ముక్కమల్ల గొల్ల శేఖర్ బాబు వారి ధర్మపత్ని విజయలక్ష్మి వారి కుమారులు కుమార్తె జగదీష్ మరియు శ్రీవిద్య సహకరించారు.ముక్కమల్ల గొల్ల శేఖర్ బాబు ను సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమానికి మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 12 . పల్లె వెలుగు** :టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఏర్పాటుచేసి 24 సంవత్సరాలు పూర్తయినందున అలాగే నంద్యాల పద్మావతి నగర్ లో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ నూతన నూతన కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ కే మహేష్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ బాలరాజు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ శిబిరంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల ముఖ్య అతిథులుగా హాజరై రక్తదానం చేసిన టాటా లైఫ్ ఇన్సూరెన్స్ ఉద్యోగులకు సర్టిఫికెట్లు పంపిణీ చేసి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన మేనేజర్ ను వారి సిబ్బందిని అభినందించారు.ఈ రక్తదాన శిబిరంలో సుమారు 20 మందికి పైగా టాటా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఉద్యోగులు రక్తదానం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ట్రెజరర్ నాగేశ్వరావు కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ భాష తదితరులు పాల్గొన్నారు.ఈ సందఠరేగా బ్రాంచ్ మేనేజర్ మహేష్ మాట్లాడుతూ టాటా గ్రూప్ అంటేనే బిజినెస్ తో పాటు సేవలకు ప్రతిరూపమని రతన్ టాటా భావజాలంతో ఆలోచన విధానంతో సేవా ద ృక్పథంతో వార్షికోత్సవం సందఠరేగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని భవిష్యత్తులో సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు .




## సాయిబాబా మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి కోట్ల దంపతులు రాక

**పల్లె వెలుగు ఫిబ్రవరి 12** డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మరియు మాజీశాసనసభ్యులు కోట్ల సుజాతమ్మ గురువారం ఉదయం 11 గంటలకు పట్టణంలోని శ్రీ శ్రీ షిరిడి సాయిబాబా మందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయుచున్నారు, కావున టిడిపి, జనసేన, బిజెపి నాయకులు,కార్యకర్తలు ఉదయం 11 గంటలకు డోన్ పట్టణంలోని టి డి పి కార్యాలయం దగ్గరికి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

## మహానందీశ్వర స్వామివారికి టెండర్ల ద్వారా రూ.1 కోటి 32 లక్షలు ఆదాయం





**మహానంది ఫిబ్రవరి 12 పల్లె వెలుగు** మహానంది క్షేత్రంలో బుధవారం నిర్వహించిన బహిరంగ వేలాల ద్వారా మహానందీశ్వర స్వామివారికి రూ. 1,32,76,100 ఆదాయం వచ్చినట్లు ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ మహానంది లోని పోచా విశ్రాంతి భవనంలో వివిధ విభాగాలకు బహిరంగ టెండర్లు,సీల్డ్ టెండర్ల నిర్వహించమన్నారు.మహానంది దేవస్థానంలో అభిషేక సామాగ్రి విక్రయించే లైసెన్స్ హక్కుకు సీల్డ్ టెండర్ ద్వారా మహానందికి చెందిన పాశం మురళీక ృష? రూ.60,00,100 దక్కించుకున్నారన్నారు.తలనీలాలు పోగు చేసుకునే లైసెన్సులకు బహిరంగ వేలం ద్వారా హిందూపురం కు చెందిన రాజా 7,80,000, సెల్ పాయింట్ మరియు క్లాక్ రూమ్ నిర్వహణ లైసెన్స్ హక్కు నంద్యాలకు చెందిన నాగేంద్ర రూ.21,96,000, నవగ్రహముల వద్ద దీపరాధనా సామాగ్రి విక్రయించే హక్కు రూ.43,00,000 దక్కించుకున్నారన్నారు.ఉభయ టోల్గేట్ నిర్వహణ,భక్తుల పాదరక్షలు భద్రపరచుకునే హక్కు,పచ్చి కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు, మరుగుదొడ్ల నిర్వహణ లైసెన్సు హక్కు, సాంప్రదాయ దుస్తులు విగ్రహించుకునే లైసెన్స్ హక్కు టెండర్లు కొన్ని అనివార్య కారణాల వలన వాయిదా వేయడం జరిగిందని ఈవో తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి బందోబస్తు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు ,ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి,దేవస్థానం అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాయని పార్వతిని సన్మానించిన మన్నె సు బ్బారెడ్డి దంపతులు



**పల్లె వెలుగు ఫిబ్రవరి 12** డోన్ పట్టణంలో శ్రీశ్రీశ్రీ షిరిడి సాయిబాబా మందిరం ఉత్సవాలు లో భాగంగా మందిరం నందు సాయంత్రం గాయని పార్వతీ గారిచే సాంస్క ృతిక ,సాయిబాబా పాటలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి వారి దంపతులు మరియు సాయిబాబా మందిరం కమిటీ సభ్యులు గాయని పార్వతి ని మరియు సహయ గాయకుడుని శాలువా తో సత్కరించింది బహుమతిని అందజేశారు.

## అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన



**డోన్ పల్లె వెలుగు ఫిబ్రవరి 12** పట్టణ శివారులో శిరిడి సాయిబాబా దేవాలయం సన్నిధి యందు గురువారం సాయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనే భక్తాదులకు అన్నప్రాసాద వితరణ కోసం ఉపాధ్యాయ బ ృందం 52525 రూపాయలను దేవాలయం కమిటీకి అందజేశారు. పాత పేట హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలోఎన్ ఎస్ బాబు, సురేష్,,సురేష్ బాబు,మాణిక్యం శెట్టి, లక్ష్మీ నాయక్,గోపాల్, సుబ్బరామయ్య, రాజగోపాల్ ,సుబ్బారాయుడు, మధురవాణి,బాల రంగారెడ్డి,శైలజ, ఉమ, సంజీవ రాయుడు,లతీఫ్, రహీం, శంషాబాద్ బేగం, సునంద, ప్రతాప్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, భారతి, వెంకట లక్ష్మీ, రమేష్, మనోజ్ఞ, సంజీవరెడ్డి, సుబ్రమణ్యం, లక్ష్మీ నరసమ్మ, ఉమాదేవి, ప్రతాప్, భారతి బాయి, లక్ష్మయ్య, కేశవరెడ్డి , రామచంద్రారెడ్డి, లక్ష్మీదేవి,సునీత, క్రిష? కుమార్,,తదితరులు విరాళాలు అందజేశారు. వారికందరికీ దేవాలయ కమిటీ తరుపున సాయి ఆశీస్సులు.

## శ్రీశైల గిరిప్రదక్షిణ

**శ్రీశైలం ఫిబ్రవరి 12 పల్లె వెలుగు** పౌర?మి సందఠరేగా దేవస్థానం శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నది. సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్ల మహామంగళహారతుల అనంతరం ఈ గిరిప్రదక్షిణ ప్రారంభవుతుంది. ఆలయ మహాద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగాధరమండపం, అంకాళమ్మ ఆలయం, నందిమండపం, బయలువీరభద్రస్వామి ఆలయం నుండి అలంకారేశ్వర ఆలయం మీదుగా వలయ రహదారిపైకి చేరుకుంటుంది. అక్కడి నుండి సారంగధర మఠం మీదుగా సాగి హేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్దకు చేరుకుంటుంది. హేమారెడ్డి మల్లమ్మ మందిరం నుంచి మహిషాసురమర్ధిని, రుద్రాక్షమఠం, విభూతిమఠాల మీదుగా రుద్రవనంలోకి చేరుకుంటుంది. రుద్రవనం నుంచి నందిమండపం వద్దకు రావడంతో ఈ గిరి ప్రదక్షిణ ముగుస్తుంది. శ్రీశైలక్షేత్రములోని ప్రాచీనమఠాలను, ఆలయాలను భక్తులచేత దర్శింపజేయిస్తూ వారిలో భక్తిభావాలను మరింతగా పెంపొందింపజేయాలని, అదేవిధంగా క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ గిరిప్రదక్షిణను నిర్వహించడం జరుగుతోంది. గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులందరికీ ప్రదక్షిణానంతరం శ్రీస్వామివార్లదర్శనం కల్పించబడుతోంది.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com